సంగీత

సత్త్వామోదచంద్రోదయము.

ఇది

శ్రీ మల్లాది వంశాచ్యుతరామశాస్త్రి

ప్రణీతము.

బెజవాడ దుర్గాముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1909.

 [వెల రు 0-12-0

పుస్తకం 284

[illegible]

[illegible]

TPLA125B171

పీఠిక.

అయ్యా,

నాకుపరమేశ్వరుఁడొసఁగిన జ్ఞానముచే శక్తివంచనలేకుండ నీ నాటకము వ్రాసి యుంటిని ముఖ్యముగా దిద్దదగిన లోపములున్నచో చదువరులు దయనుంచి యుత్తరముద్వారా తెలిపిన వందనములతోగయికొని రెండవ కూర్పునందు సవరింతును. నాకుమిత్రులగు కంచర్ల వెంకటకృష్ణయ్యగారీ నాటకమచ్చొత్తించబూనుటచే శీఘ్రముగా ముద్రాయంత్రారోహణమొనర్చు భాగ్యము కలిగినది: మఱియు నీనాటకమును దీని తోబుట్టువలె బయలువెడలిన రత్నమాలయు వ్రాయుటమాత్రమే కాని ముద్రాయంత్రారోహణ విషయములో నొక్కసారియైన సరిచూచుటకు వీలుచిక్కక యాకాలముననే తిరుమలయాత్రయు మఱియు కొన్నిగృహకృత్యములు నన్నరికట్టుటచే నాసాహవాత్రికి నచ్చానీనువారు పలువురు నిరీక్షింపవలసె నాసమయమున నాప్రియమిత్రులు కాశినాధుని వీరమల్లయ్యపంతులుగారు ఫారములన్నియు సరిచూచుటయేకాక సర్వవిధముల భారము వారువహియించి లోపములసవరించి ముద్రింపించుటచే సదా సంభావనీయు లయిరి నా లోపములన్ని చదువరులు మన్నింతురని నమ్మియున్నాను

నాకీజ్ఞానములభింపఁజేసిన మద్గురువరుండగు
కోరాడ దుర్గానాగేశ్వరశాస్త్రిగారికి
నమస్కరించి విరమించుచున్నాడ,

ఇట్లు,
అష్టావధాని వల్లాది అచ్యుతరామశాస్త్రి

ఈనాటకమునందువచ్చు పాత్రములు.




పు రు ష లు.


సూత్రధారుడు	నాటకమునడుపువాడు
నారదుడు	దేవఋషి
గర్గుడు	ఋషి
కృష్ణుడు	ద్వారకానాథుడు కథానాయకుడు
వసంతుడు	కృష్ణుని వయస్యుడు
ఇంద్రుడు	దేవరాజు
చంద్రుడు	నవగ్రహములలోనొకడు
సత్యామోదచంద్రుడు	వేషధారియైన సత్యభామ
శామామాల	వేషధారియగుదాసి

స్త్రీలు.

నటి	నాటకము నడుపునది
రుక్మిణి	కృష్ణుని పట్టపుమహిషి
సత్యభామ	కథానాయికి
శ్యామ	దాసి



సత్యామోహచంద్రోదయము





నాంది

శా। శ్రీసత్యాన్వితరాజనందనలతా శ్లిష్టప్రకాండంబునై
సీసాంక్షిప్తపదోగ్రశాఖనుకర శ్రేణీకిసాలాంచితం
బామంజుబ్విజరాజపుష్పనివహా పానౌఖ్యకల్పద్రుమం
బామోదంబున నిమ్మహామనుదిన త్యాగీష్టదానంబునన్ ॥

చ॥ మనమునఁ గోరికోర్కె లనిసు మాతకొరంతయు లేకయుండఁ జే
ఘనుఁ దలంపముం దుబ్బొడ గట్టుకొయట్టివసంతమల్లికా
ద్యనుకైజపాడవానుఘాశి శోభితదేహవిలాసపార్వతీ
ఘనకుచపారిజాతకలికా లలితాంచితనఖమొల్లి కెక్కెదన్ ॥

నాంద్యంతంబున సూత్రధారుఁడు ప్రవేశించి (నెరవంకఁ జూచి వినుట నభినయించుచున్నాఁడు

(ఎరికాశనుఁ గా) అయ్యో త్వరపడు త్వరపడుమనిద రేల నిర్గదు స్తాకులయిన సభాస్తాకుల నానందింపఁజేయు భార మాదలనిడుకొన నెవఁ డుపేక్షసేయు భరతాచార్యులవారి యనుమతిని, నాటకప్రదర్శనమునకు నేను సిద్ధముగానుంటిని గాని, ముస్తాబుచెయురాలగు నటియేరానున్నది (నెవ్వంకఁ జూచి) బావా మీచాల్లలేమి చేయుచున్నది

నటి- (లేవంగా) నేను బాకిది మీభావగారితో నేమిపని వచ్చినది

సూ- నిన్నుర మ్మనుటకు

నటి- వచ్చుచుంటిని, వచ్చుచుంటిని

సూ- (కొంచెము విచారించి) ఇంకను నేల రాలేదు? నా నీ యభిప్రాయ

సూ॥ ఇదివరకే సభ్యలాంఛనయునంధులకుం [illegible] కాకు పడుచున్నారు.

సతి- ఇదుగో వచ్చుచుంటిని ఇదుగో ఇదుగో

సూ- ఇంకను వచ్చుచునే యుంటివా కాక యెంత మారినను స్త్రీలకిక మానము మానలేదు

క॥ చీరలుంగట్టంగభూషణ
హారములం దొడిగి పెట్టం గలసినవారికో
గోరినపైకినదొరకంగంగ
దీరదుక్రొత్తామురాము స్త్రీలకునెపుడున్॥

సతి- (ప్రవేశించి) ఆర్య ఏమి సెలవు

సూ- అసలీవేళ దప్పి భుజించుటకా పోతసాట్టి నేటికి నాటకమాడుచున్న ట్లు స్త్రీయై యుండుట చూడవలసివచ్చినదే

సతి- ఆర్య [illegible] బహులు [illegible] సకలకార్య [illegible] [illegible]

సూ- కావునని యుదాన్యమెట్టిది

సతి- ప్రకృతమేమి

సూ- నేటి సభాపతులగు [illegible] నాటకంబొకటి ప్రదర్శింపనాజ్ఞాపించిరి

సతి- ఏమి నాటకము

సూ- సత్యమోహనచంద్రోదయము

సతి- ఎవరిచే రచింపబడినది

సూ- ఎవరు రచించిన నేమి [illegible]

సతి- [illegible]

ని మఱియు నాటకప్రదర్శ నారంభమున గ్రంథకర్త పేరు సభావల ఖంబున నుడువవలయు నందుచే వారికిని మనకును ఖ్యాతిగలుగును. దృశ్యప్రబంధములు వ్రాయుటవలన ప్రాప్తించుఫలములలో ఖ్యాతి గూడ ముఖ్యముగాదా మహానాటకప్రదర్శనముచే మనకుఁగీర్తియు నగు స్త్రీల వాక్యముల నంగీకరించిన పౌరుషమునకు భంగముకలుగు నని కాఁబోలును నీతిదాయకములయినను కొందరు పురుషులు స్త్రీ ప్రసంగంబులఁ దిరస్కరింతురు

సూ- స్త్రీలకింతేమానము మానలేదనినందులకు కాఁబోలు నీకినుక ఇది ప్రకృతము మనచేఁ బ్రదర్శింపఁబోవు నాటకముఖంబున సత్యభామ కల హసూచకము చేయుచున్నది ఈ గ్రంథకర్త తన పేరిట్లు చెప్పు కొన్నాఁడు

చ॥ హరితసగోత్రసంభవుఁడ నచ్యుతరాముఁడ మంగమాంబకుఁ
వరుఁడగుశాస్త్రియార్యునకు నందనుఁడస్తురిరామచంద్రస
చ్చరణసరోజభృంగమును చంద్రకళాక్షర మత్కృతాంధ్రభా
ష్యరమఁ బిదానమిత్తుజయ పండితవాసుదేవ [illegible]వా॥

నటి- ఇంకను నాటకమునుగూర్చి విచారించవలయునని కోరికయున్న ను హృద్యముగానున్నఁజాలదాయని తాము మొదటనే సెలవిచ్చి యుండుటచేతను కాలాతిక్రమణము ఐనదని సభ్యుల మానసము వి చ్చునని యును వినఁబోవుచు రుచి[illegible] ప్రదర్శింపఁ బోవు మంటిమి గాన విరమి[illegible]

సూ- [illegible]

సత్యామోదచంద్రోదయము.

వసంతవృత్తము॥ వసంతకాలసౌఖ్యమెంతొ వర్ణనీయమూ
ఘనందుగాలతాంతసంక్తి బారుతేంట్లచే
వసించుసాలశాఖమీదఁ బాడకోయిలల్
గ్రసించిదోరకాయజిల్క రామిరమ్మరక॥

మఱియు

తే॥ గీ॥ కొల్లలొకమూల తెల్లని మల్లెపూలు
పండునొకదండమామిడి పండ్లచెండ్లు
కమ్మతెమ్మెరలొకదిక్కు గ్రమ్మునమ్మ
త్వరగఁబరుగిడురాయంచ పంక్తులహా॥

(తెరలో) బరుగిడివచ్చిన నేమిప్రయోజనము ఎండమావులనీరు

నాశించుమృగములఁ బోలనయితి


సూ- నారదుఁడు ప్రవేశించుచున్నవాఁడు మనమావలకేగి పాత్రలయ

థోచితముగాఁ బ్రవేశింపఁజేతము రమ్మ

(అని నిష్క్రమింతురు)


ప్రస్తావన.

—:o:—



శుభమస్తు.

సత్యామోదచంద్రోదయమ్



ప్రథమాంకము.

(నారదమునిప్రవేశము)

నార- (స్వగతము) అబ్బా! ఎంతవేగముగా పరుగిడివచ్చితిని? వచ్చిననే మిప్రయోజనము? ఎండమావులనీరునాసించు మృగంబులబోలెనయితి అబ్బే; స్వర్గము స్వర్గమనిపేరేగాని నావంటివానికి సౌఖ్యమేమియుగానరాదు కలికమునకని గాలించినను కలహమనుమాట కలలోవార్త జరామరణముల కూసరక్షేత్రము సందులుగొందులు గాలించినను పురుగునాకినవా యనునట్లు గానరావు దుఃఖమను మాటయే యీపాటకొరంతగదా? ఎంతసేపుచూచినను

సీ॥ కనకసౌధవిహార-కాంతాజనాశ్లేష-సౌఖ్యమందెడుయజ్వ-సమితిగాదె
దానవారులచేత-మానదాయకులౌచు-దానవారులలీల-దనరువారె
ఆయోధనత్యక్త-కాయసుందరులౌచు-మేచకాంగులతోటిమెలగువారె
సత్యవ్రతానంద-సాంద్రవైభవముచే-దేవనాథునితోడ-దిరుగువారె
తే॥ చిచ్చుజోరంబడిముగనికి మెచ్చుదెచ్చు
మచ్చుగంటులగుంపులు హెచ్చుగాదె
ఎచటగన్గొన్న తిరిగిన నెచటజనిన
స్వర్గమన్నను వేరొక్క-సౌఖ్యమునుకదె!

దాహము గలవానికి నప్పుడప్పుడె వెన్నగాచినసేయి వన్నెగలదైనను యుపయోగార్హముగానిపోలిక, నితరుల కలహముచూచి సంతసించు నాకుస్వర్గము, పైత్యప్రాబల్యముగలవానికి నన్నము చేదైనట్లు వికటముగానున్నది. ఎప్పటికైనను బంగారుగని, భూలోకము చల్లగానుండవలయును, పోట్లాటలుపుట్టవలె, తలపట్లుపట్టుకొనవలె, కొట్టుకొనవలె, చావవలె నాకడుపునిండవలెగాని, ఎన్నిలోకము లెన్నిసారులు చూచినను, భూలోకముయొక్క కాలిగోటికి సాటిరావు. కాని! యిప్పుడు జగత్కర్తయగు పరమేశుండు కృష్ణనామధేయుండై మానుషవేషముతోబుట్టి భూమిని మిగుల చక్కగాబోషించుచున్నాడుగాన నచ్చట సంఘులు తక్కువగానేయున్నవి భారతయుద్ధముతో సర్వముసమాప్తమైనది కలహమునకు కరవువచ్చినదే? (నిట్టూర్పువిడచి) ఇప్పటికి నాయాసము తీరలేదు పదిమందిగుంపుగూడియుండిన కలహప్రచారము కలుగక పోవునాయని నేను పరుగిడివచ్చునరకు పిరికిదేవతలు చేలలోనిపిట్టలవలె చెల్లాచెదురుగా పారిపోయినారే. ఎప్పటికైనను కలియుగము రావలె, నాకడుపునిండవలెగాని, ఎన్నియుగములు తిరిగిపోయితేయేమి? పేరుప్రసిద్ధులుగలవా? ఏమియీపువాసన! (తిరిగిచూచి) ఓహో? గర్గమహాఋషులా తమరు సమయమునకే విచ్చేసినారే!

గర్గ- నారదా! ఏమి కలియుగస్మరణగావించుచుంటివి

నార- నాకు తరుణోపాయమదియేకదా

గ- ఏమి? నీకా యుగమువలనిలాభము

నార- పొట్టనిండుటయేలాభము అంతకన్న ప్రయోజనముకలదా

గ- ఇప్పుడుపవాసముచేయుచున్నావా? త్రిలోకసంచారివి మునిముఖ్యులచేత వందనీయుడవు, నీకేమితక్కువైనది

నా- ఎంతటి [illegible] [illegible] ఎన్ని [illegible] [illegible] ప్రహ్లాదునివంటి [illegible] [illegible] లోకములు [illegible] [illegible]

గ- ప్రహ్లాదు అంతటివాడా?

నార- కాదే? [illegible] నాకు తెలియదా

తే॥ గీ॥ [illegible]

[illegible]

[illegible] ప్రహ్లాదు [illegible]

[illegible]

గ- ఆహా! ఏమి [illegible]! ప్రహ్లాదుడు! అయితే కలియుగమెందుకు రావలెను

నార- కలియుగమా? కలియుగమువంటి వస్తువున్నదా? భూలోకము [illegible] [illegible], [illegible] కలియుగము, [illegible] సాధ్యము, వి[illegible], [illegible]

చ॥ [illegible] ధర్మముల్

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] ధర్మ [illegible] [illegible]

[illegible]

గ- [illegible] రాజులు [illegible] ప్రవర్తకుల [illegible]

[illegible]

నార- అదెప్పుడో నాశములవి యెక్కుడుమాసికొని సమాధిలోనుండు వారి కిలోకవృత్తమేమి తెలియును! అప్పటివారికి బ్రాహ్మణ లేవన్య శాస్త్రులగును

గ- పాణిని సూత్రముల కొత్తకూర్చి నూతనసములకు ...ంచి ప్రయోగించి నీశబ్దములుకర్ణమూరయు నాపరిభాషనభ్యసింపవలసినట్లున్నదే

నార- కాదు కాదు అప్పటికి దీక్ష వహించి విఘ్నాటులకు సంపదముతో ప్రవర్తిల్లి బహుతేలికగా తెలియునను శబ్దజాలము లమితముగా నుండెను

గ- నారదా! నీవు చదివిన పద్యములో ప్రయోగింపబడిన శబ్దజాలము భాషాసంకరముగా గాన్పించుచున్నదే

నార- ఇదియేమి యాశ్చర్యము! ముందున్నది ముసళ్ళపండగ యున్నట్లు కలియుగము నాపలెగాని జాతులే సంకరములగును ఆకాలమందువాడుకొను పూర్ణశబ్దములే నీకు వినుపించినాను ఇంకను కలియుగమందుగల చిత్రములు సావకాశముగా వింతువుగాక

తే॥ గీ॥ భర్తపలుకులు భార్యకు పనికిరావు
తండ్రిమాటలు సుతులకుఁ దగవుగావు
అన్నమాటలు తమ్ముల కెన్నరావు
కలియుగంబున తక్కువే కలహమునఁ॥

మఱియు పెక్కువిరోధము లొక్కుమొగి పిక్కట్లు

సీ॥ వేదార్థ నర్థముల్ పిడవాడి బ్రాహ్మణుల్
చదువులేవలి నుండెనౌను
పలిసేవపదాతి సమిత్రాల్ గడిపైర
... బ్రాహ్మణాంప ... ననేను .

ధనదాతకడఁగొన్న ఋణముతన్నగనివ్వ
కాగవేసి ధనవంతు లెగరనాను
సర్వసర్వంసహా చక్రంబువిస్తార
సస్యాళిగనుటచే సన్నమగును॥

తే॥ గీ॥ మగఁడుపోయిన మగువకు మారుపెండ్లి
అంతురాంధ్రకు భక్తి వైరాగ్య బుద్ధి
లావుమనుజుల కనృతంబులాడు తెగువఁ
గలుగు కలికాలమెప్పుడు గలుగు నప్పుడు॥

అంతియేకాక వృక్షనాశనమునకు వేరుభాగ మాధారమైనట్లు ఇంతకుపూర్వమె సంప్రాప్తమైన పరశురామశాపవ్యాధి కలికాలము ప్రవణమై బ్రాహ్మణఘటములకు వ్యాధిపుట్టించుటచే,

చ॥ మఱియునువాటవిన్న నొక మంటజనించును బ్రాహ్మణాళికిన్
చెడిపెలగాడి మాంసము నిషేవనఁజేయుచుఁ గానిశాస్త్రముల్
విడయు నుపన్యసించి మఱి తప్పనువారితకుఁ జోరవృత్తికిన్
జడియ రసత్యమాడుటకు జంకరు గొంకరు హత్యకెప్పుడున్॥

తే॥ గీ॥ బొంకులాడుట నుగ్గుతోఁ బోయనాను
హత్యసేయుట చిన్నప్పు డలవుపడును
గర్వమెప్పుడు గన్నుల గట్టియుండు
కలియుగంబునఁ బోట్లాట్ల కలుగకున్నె॥

మఱియు నీ కలిధర్మంబు లయిదువేల సమంబులకు సమానములయి రాజమార్గ తప్పవలయున సర్వజనంబు లెక్కువ తక్కువ పదలియుండ ధర్మబీజంబు లంకురరహితమగుటచే ససత్యపాదపమాశాక్రాంతశాఖాశిఖామార్గమై తచ్ఛాయచే సర్వజనానందమొసంగఁగలదు.

గ- తీవెకదపిన డొంకకదలినట్లు పనిపాటలులేక ముల్లోకములు మునిశ్రే
ష్ఠ మెట్టివచ్చితో ప్రసంగమారంభించి నాజపతపంబులు సున్న జేసి
కొంటిని.

నా- జపతపంబులు చేసితివిగాని పోట్లాట గలచోటు నారయకుంటివి
గదా

గ- అందుకే నేను ప్రవీణుడనుగాను అట్టిపనినాకు దుర్లభము. ఈసు
మంబులు తాముధరింప వలయునని నాప్రార్థన

నార- ఈకుసుమావళి చేత నేనిన్నుంగాంచ గల్గినది. కలియుగ వర్ణనా
నందము చేంబొరబడియుంటిని ఈలతాంతముల చేంగావలసినంతకలహ
ము సంపాదించెద

గ- అదియెట్లు! నీవు ప్రపంచమంతయు కలహస్వరూపముగాం గాన్పించు
న్నదే పుష్పములచే నెట్లుపోట్లాటగల్పించెదవు.

నార- ఆరోగ్య కలహోత్పాదనకు కానిపదార్థ మొకటిగలదా

గీ॥ ధనముయువతియు కలహంబుం గొనంగ జేగెడు।
వస్తుజాతములందునం బ్రథమమెన్న।
సత్స్వరూపముగావున సంయమీంద్ర।
కలహబీజముసుమమేల కాదొ చెపుమ॥

ఆహా ఏమినాయదృష్టము

తే॥ గీ॥ పారిజాతసుమంబునా పాలికిప్డు।
దెచ్చిభగవంతుడిచ్చెను మెచ్చుగుమర।
దీనిచేతను కృష్ణుని మానసంబు।
కలతబెట్టెద నాకోర్కె ఫలముగనద॥

మరియు కలహము మోహమే ప్రధానము కృష్ణుడు సర్వేశ్వరుండయిన ను నరవేషము దాల్చుటచే ప్రకృతి జనునివలె నటించుట ముఖ్యముగావున నామాయలకు లోనుగాగలండు.

గ- నీమనోరథము ఫలించుట చూచుకొను చుంటివిగాని భగవంతునికే కలహము బెట్టబూనితినని విచారింపకుంటివి.

నా- అట్టికలహమే కలహము చూడముచ్చట దానిచే లోకమునకు కొంతనీతి తేటపడును నాకోర్కె ఫలించును స్వపరకార్య నిర్వాహకము కంటె శ్లాఘనీయమెద్ది.

గ- ఇట్టికలహోత్పాదనచే నీకుగాని లోకమునకుగాని ప్రాప్తించు లాభముగలదా

నార- ఓయి పిచ్చివాడా లాభములేని పనిచేయువారుగలరా కారణము లేనికార్యముగలుగదు నాచే నాటబడబోవుకలహబీజమునకు దేవేంద్రగర్వ నిర్వాపణ మహాఫలముఫలించును.

గ- చెరకు నమలినకొలది తీపికనుపించునట్లునీవాక్యములు వినినకొలది వింతగానున్న నీకలహాంకుర మేవిధముగావిస్తరించును-

నార- అదంతయు సవిస్తరముగా నిప్పుడే చెప్పగూడదు కానికొంచెము చెప్పెదను వినియునారవ చెవిబడకుండ గాపాడుము.

మ॥ కలహాంకూరము పారిజాతసుమమోగ్గానసఖా కృష్ణుడా
మొలకన్నాటగనాలవాల మగునాభూజంబు వర్ధిల్లగా
జలసేకంబగు రుక్మిణీ తరుణియా సాత్రాజి తీకోపమై
వెలయుక్ బుష్పముశక్రగర్వ హరణంబే పెద్దదౌపండగుక్

కాన నోమహానుభావా నాకీపరమఫలప్రాప్తి చేకూర్చినందులకు వందనార్హుండవు పోయిరమ్ము.

గ- అట్లయిన నీచమత్కారము సావకాశముగాఁ గాంచవలసినదేకాని యీకలహాసన్యము నాటుటకేవేళ నెచట ముహూర్తముని శ్చయించి నారు

నార- నన్నువిూరు విడిచిపెట్టుటయే ముహూర్తముఅందుకుఁదగిన కేదారమూ ద్వారకయే.

ఉ॥ దేవకిపుత్రుఁడీయెడల దేవులతోచతురంగ మూడి సం
భావనపూర్వవార్తతిని మన్ననచేయఁగ భార్యలిద్దరీ
ర్ష్యావశచిత్తులయ్యు కలహాంకుర పూర్వప్రసంగ పద్ధతిఁ
బోవుచునుండిరీ యెడను బోయినఁగొండొక తోషమబ్బెడుఁ॥

కానవాకార్యములోనేను త్వరపడవలయును సెలవోసంగుము

గ- అనుష్ఠానము గావించుకొని నేనును ద్వారకాపుర ప్రాంతమున నిన్నుఁగానవచ్చెద సెలవోసంగుము (అనివెళ్లబోవుచుసురల) మరిచితె కృష్ణునకు దేవేంద్రునకు పరస్పరము పోట్లాట నేరీతిఁగల్పింతువో వినఁగోరెద దయుంచి చెపుమా

నార-ఓహెూ నీకును పోట్లాటరుచికలిగి నటులున్నదేనాకుఁబోటీ ప్రారంభించెదవా యేమిటి అయినఁ దొందరలేదు నాప్రయత్నమువినుము

ఉ॥ పట్టఁపుఁ దేవిభోజసుత భావభవాగమ వేదినత్యయీ।
పట్టునవీరలిద్దఱకు వైరముపుట్టఁగ మాయబన్నినఁ।
రట్టగు కృష్ణమూర్తికను రాగముగల్గిన సత్యభామకుఁ।
బుట్టుమనోవ్యథల్ తుదకు పూర్ణ మనోరథ సిద్ధినొందెదఁ।

గ- నారదా నీవంటివారు లోకములోఁగలరా కలిగినను తెలివి గలవారగుదురా విూమాటలచేతి నేమోసపోయికృష్ణుఁడును సత్యభామయుఁ గఁల్లోలపడుదురా!

నార- లోకవృత్తము తెలియని వాఁడవని నేనిదివరకే చెప్పలేదా పిచ్చి
వాఁడా

తే॥ గీ॥ కారణము లేని పోట్లాట గలుగఁజేయు।
వానినారదుండని జనుల్ వాకుచుండ।
కలహమశనంబు గాననేను కడఁగి తంపి।
పెట్టనెంచిన నదియేల పెద్దగాదు॥

గ- యింతటితో చాలుగాని నీవు తగ్గుము నేను భూలోకమునకుఁ బోవు
చున్నాఁడ

(అంతకృష్ణుఁడు, సత్యభామ, రుక్మిణీ, చదరంగమాడుట)

కృష్ణు ఉ॥ గంధగజేంద్రయానకుతుకంబున నీచతురంగమాడుచో। 1
సింధురయుగ్మ మేవదలి చిక్కబలంగము చేతరాజ నీ।
ర్బంధముగానొనర్తు నెసికాబాసనఁ జూడుము నాప్రతిజ్ఞ నీ।
గంధము సెల్లడీ మెడలఁ గట్టుము పందెము నేత నైనచో॥

సత్య- నానేర్పును తాముసువినవచ్చును.

చ॥ శకటము లేక కాపుఁగల జంతువు జోలికిఁ బోక బంట్ల చే।
రిక నొక మొగ్గరంబు నొనరించి నరాలున మంత్రి పూనికన్।
చకచకగుఱ్ఱముల్ నడిపి పాలను జెప్పుచు రాజు బంట్ల వం।
కకుఁదిగునట్లు చేసివడిఁ గట్టెద నేర్పును గాంచు కృష్ణుఁడా॥

రుక్మి- మానినీ నాతో నీవాడ దలఁచెద వేమి

తే॥ గీ॥ తోసిరాజను మంత్రినిఁ దీసియాడ।
దీసివేయకనుయ్యాల తోసిరాజు।
తురఁగయుగ్మము లేక రామ సరగరెండు।
బంట్ల చేతనె కట్టింతు పంతమునను॥

సత్య- రుక్మిణీతోఁ నెయ్యమునకును వియ్యమునకునుకయ్యమునకును సమ
త వలయునుగావున మనమూడుటయే కమనుర్లనము

కృ- (సత్యభామతో) నీవేమని యెదవు

సత్య- పందెము వేయమనెదను

రుక్మి- తాము శెలవిచ్చినట్లనెదను

కృ- ఎట్లుగాను

సత్య- ఇట్లుగాను

తే॥ గీ॥ గెలువకున్నను దాసిఁగాఁగలుగుదానఁ
గెలిచినట్లైన రుక్మిణి విడిచినన్ను।
సంతతానంద జలధి నిరంతరంబు।
నోలలాడఁగఁ జేయుగోపాలకృష్ణ॥

రుక్మి- అట్లనుటకేమి

తే॥ గీ॥ సమతబూనక నాథుఁడుచనువుమెనఁగ।
వచ్చినిల్చిన గరువంపుఁ బలుకులెల్ల।
మాయలాంద్రకు సంతోషదాయకమగు।
నతులయొద్దను జెల్లునాసత్యభామ॥

సత్య॥ (కృష్ణునితో) వివాహమునకుఁ బూర్వమేమనయిష్టమువచ్చినవారి
కి బ్రతికలువ్రాసి మగనిస్వాధీనము జేసుకొని సోదరుని పరాభవము
చేయించినచరిత్రలు సవిస్తరముగా విచారించిన సతీధర్మము తేటతె
ల్లముగాఁ గలదు.

రుక్మి- నాథున కభిమానముగలమగువతో కలహింపఁగూడదను ధర్మము.
జ్ఞాపకము రాకయున్న తగునుత్తరముచెప్పవచ్చుఁగాన నూరకుంటిని

సత్య- విరక్తికి స్థానభావమని తెలియకున్నచో నీవాజ్ఞాధుర్యంబున కా నదింపవలసినదే.

కృ- స్వ॥ఎంతవైదగ్ధ్యమున్నను చంచలహృదయులకు సమయజ్ఞులకు ర్యమరుదు గానవీరిపువురు క్రమక్రమముగాఁ గలహప్రియులగుచున్న వారు

సత్య- ఉన్నగుండఁగానీబిరుదుకూడ నిప్పించితిరా మీ రపరిమితముగాఁ జనువొసంగి నదిచాలకమీరిరువు రేకమైన నేనుకలహప్రియురాలను గానా

రుక్మి- క్రేమాతిశయ మెంతపెద్దబిరుదునయిన నిప్పించఁగలదుకాన నిప్పు డా కలహప్రియుఁడే వచ్చిన మన తారతమ్యములు తేటతెల్లములం కావా

సత్య- ఇంతకుపూర్వము నాకయుండెనాపిలువనిపేరంటకమునకువచ్చి కజ్జా లకు కాలుదువ్వుటచేతనే తేటపడినది.

రుక్మి- మనోహరుని వాక్యమునకుబదులుచెప్పుట చేతకాదేమి గుంజబీ జము తనకాలిమగుతిఁలంపఁజాలునా

చ॥ పతికనుమైన మార్గమున భార్యచరించుట భర్తృవాక్యముల్।
హితమనిచిత్తమునమునిచి యొప్పువహింపఁగ సేవజేయుటల్।
సతులకు ధర్మమైమహిని సాగునుగాని సపత్నిసంతతిఁ
వితతవచోభిసూతముల బిట్టలయించుట పాటిగాదెటల్॥

మాటకు మాటపలికితినని సంతసించుటయే కార్యముగాని సర సముగునా కాదా పదుగురుమెత్తురా మెచ్చరా యను విచారశూన్యుల తో మాటబల్కకున్కియే పరమధర్మమనందగు-

సత్య- ఏమీ ఆచేతసారకాయలు నఱకుట యీమిట్టవేదాంతములు రా

నివారెవరు పశువుమర్యాదలోకమూలను పెట్టి చూచిచూడనియట్లూ రకున్న కొలంది బెండకాయవలె ముడుచుచుంటివే

మ॥ తనకేమూరంగకంతలేదు మెడకుక్ దార్కొన్నదో చెల్లరా।
ఘనమార్గాచరణైక తత్పరతనిక్ న్గాలించినక్ లేదుగా
ననుదూరందలఁ పెట్టిలోకులువినక్ నవ్వంగ లోనైతిహా।
వినుమాయింకొక సారియిట్లు పలుకక్ వేయింతుగాఁ జెంపలక్॥

మఱియు

తే॥ గీ॥ కంచుగీచినరీతిగా కంగుమనుచు।
వాగుచుండిననాయాస పడెదవేమొ।
విశ్రమించుము నీకునీపెద్దలకును।
దండమిడుదును రుక్మిణీ ధన్యవగుదు॥

రుక్మి- ఉ॥ చీటికిమాటికిక్ గలహాజీవను బోలికలోకనాథునిక్।
మూటగఁగట్టినేరములు మోపఁగసన్యుల సెత్తిమీఁగసీ।
బూటక మాటపాట పలుపోకలుజూచియు జంకియుండఁగా।
బోటిరొ భోజనందనను ద్రుముకిడి గాసి నొంచియుంటివే॥

ఇంతియేకాక

తే॥ గీ॥ చెలియ చెల్లెల సతతము చెప్పులుగోయు।
మేకరీతినివాఁగెద వేకరీతి।
మగఁడు చెంతను గలఁడని మదినొకింత।
భయము లేకుండ సత్యరో పాపమనక॥

సత్య- అబ్బా ఏమియూనిష్ఠలు ఏమినంగనాచినంగముల్లువే అమ్మయ్యా ఏమిభయమే మగనిమెప్పునీమెప్పు నసుగనా

తే॥ గీ॥ గొల్లపిల్లల వంపించి చల్లపెరుగు।
దొంగిలించి మెక్కినదొరయితండు।
గుట్టుచప్పుడు గాకుండ గుడికివచ్చి।
మగనితెగలేని బాలవు మానఁజేసెవు।

మీయిద్దరి వ్యాలు [illegible] మాటలుగట్టుచున్నవి
రుక్మిణి-మా చెప్పులు [illegible] గట్టుచున్నను నీమాటలు ము
ద్దులమూటగట్టుచున్నవి ఎట్లన?

ఉ॥ ఏనిక రాజనందన [illegible] గాలములాక్కొనోపవా
యేనుఁగ వానిడండనకు నీవినతెక్కడెం [illegible]
బూనుట [illegible] ముఖ్యముగాదసేమాడుమి [illegible]
మానము [illegible] మిన్నకుండుమా॥

మన మహా [illegible] మొక్కవలసి కాపాడుటకే [illegible] ఇను
ముకుగా [illegible] నాపైతెలుగు [illegible]
జీవితేశుని పరిపాలింప [illegible] నగాను [illegible] ములో
గడుసుతనముగల [illegible]

చ॥ తనయుని [illegible]
కినుకనుజూప [illegible]
మనసునువా [illegible]
వనితకొ [illegible] ॥

అంతటి [illegible] జాలక [illegible]
కృష్ణు-(స్వ) మాచతురంగము [illegible]
గముతప్పి [illegible]
వై రాజును [illegible]

సత్య—2

కృష్ణు-చ॥ కలతలుమానుడింక కలకాలము మత్సరమే ప్రధానమై
చలమునుబూన నాథునకు సంతసమెప్పుడు రుక్మిణీమణీ
అలిగెదవేలసత్య సదయాకృతి నన్నిటుమేలమాడఁగా
దలఁచిన నాకు సంతసమెదన్ గలనెత్తునె మెత్తునేవడిన్॥

(నారదుఁడు తెరలోపల గానముఁ జేయుచున్నాఁడు)

నార- 3 ఆహా! ఎంతలో భూలోకంబునకువచ్చితిని మధురనుండి వెడలి కృష్ణుఁడు ద్వారకలోనుండియున్నవాఁడుగదా? (కలియజూచి) ఆహా! యిదియేకదా ద్వారక 4 ఇదియే కృష్ణాంతఃపురముగా వచ్చును కలహబీజమునాటుటకు ముహూర్తము, కేదారముకూడ సమీపించినది

ఉ॥ కారణమిప్పుడేకలిగె గన్గొను నాకములోన స్నేహమిం
పారఁగఁ బారిజాత కుసుమావళి నాకిడ వాటినన్నిటిన్
నీరజపత్రజన్ముపద నీరజమర్చనజేసి శేషమిం
పారఁగ వసాళిఁదాల్చితిహాహా యిదె యిచ్చెద కృష్ణమూర్తికిన్

తే॥ గీ॥ దీని రుక్మిణికర్పింపగానె సత్య
కోపమొందును కృష్ణుఁడు తాపమొందు
వారలిరువురుకలహింప తేరిజూచి
మోదమందుచు గంతులు భూమినిడుదు॥

ఇప్పటికీ నెత్తుకోల నడిపెద; పిదపనెట్లగునో. కృష్ణునకు నారాకతెలియునట్లుగా గానముప్రారంభించెదను 5

కృష్ణు-భామామణులారా! యింతటికోపమును మీరిరువురు నైకమత్యమునొందుఁడు అందునకు కారణమాయెను

సీ॥ ఏమహానినఖములుకామించుమహతికాంతంతుసంతతిమీఁటఁ దరచుగాను
ఎవ్వానిజిహ్వాగ్ర మెలమిసంతోషించు వైకుంఠకీర్తనల్ పాడగాను
ఏదివ్యపాదంబు మోదిృ సుముల్లోకములుచూచి వెంటనేనడచిరాను
ఏబుషీంద్రునికాంతి యేతెంచునచ్ఛమై చల్లనై లోకముల్ తెల్లగాను
తే॥ గీ॥ ఎవనిజనయిత్రి శారద ఎవనిగనిన
మూఁడుమూర్తులుకలయాపుత్రోఁడి జోడు
జాడగాంచినకీర్తిగా సౌఖ్యమబ్బ
నట్టి కనకగర్భాత్మజుండడుగా గనుఁడు॥

కావున సీతనితో మాటలాడి యావలకుఁబంపివేయునంతవరకు కలహములు మానియుండుఁడు. ఏలయన, కలహము లేనిదిక్కున కలహముపుట్టించు నీతఁడు కలహించుచున్న మీపోట్లాటవృద్ధిచేయు కావుననే కలహాశనుండని పేరువచ్చినది యీతనిస్వభావము విచారించిన

తే॥ గీ॥ నోటిలోపలవాసము నువ్వుగింజ
కాలు నిలుకూనదొకదిక్కు గడియమైనఁ
బోరులేకున్న నాపూఁట పొట్టనిండ
దట్టినాఁడగు నారదుం డతివలార॥

సమయమువచ్చిన ముమ్మూర్తులను శపింపఁగలవాఁడు

నార-(ప్రవేశించి స్వ) కలహాంకురమునాటనున్న కృష్ణహృదయకేదారము భార్యాలాంగులముచే నష్టలేఖలు గీయబడియున్నట్లున్న దే? (ప్రకాశముగా) కృష్ణా! అంతిపురంబున నేకాంతగోష్ఠిలో నిన్నుజూడనెంచి దౌవారికునితోఁ జెప్పకయేలోనికిఁ బ్రవేశించితిని గాన మనంబున కినుకవలదుసుమా?

కృష్ణు-తాముపరిశీలించిన విషయమేకదా కినుకవిత్తమునాటుటకు? నా

హృదయమూసరక్షేత్రము,

ఉ॥ నారదసంయమీంద్ర కరుణాభరణా దరణాననా నను
స్కారములాచరింతు భవసంహరణా దురితంబులెల్లడఁగ్
జాఁకను నేను నాయునికి స్వచ్ఛతగాంచితి నబ్బురంబహో
మీరరుదేరఁగా నినుము మేటిమిగాదొకో స్వస్వవేదిచేన్॥

మఱియు

సీ॥ ఇపుడెగాతొలిజన్మ మపుడు చేసినపుణ్యకర్మసంతతి కల్లగలుగుఫలము
లిపుడెగా దేవాళినెలమితోఁబూజించి మొక్కఁగాఁగల్గిన మొదటిఫలము
లిపుడెగాసత్పాత్ర మింపుగాఁగని పెట్టిదానమిచ్చుటవల్ల దగినఫలము
లిపుడెగామద్గోత్ర మేపారితరియింప త్వత్పాదసేవచే వరలుఫలము
తే॥ గీ॥ లిపుడెగా మామకాభీష్టమింపు నొంద
నిపుడె తోషించి తిప్పుడె కృపనుగంటి
దేవమునీంద్ర నారదా తావకీన
దర్శనానందజలరాసి దారగంటి॥

నార-ఉ॥ సేమమె నందనందనుఁడ సేమమె రుక్మిణిసత్యభామకున్
సేమమె కృష్ణసీసతులు సేమమెతక్కిన గోపభామినుల్
సేమమె సీరిసాత్యకులు సేమమె నీతలిదండ్రులిద్దఱున్
సేమమె రుక్మిణీసుతుఁడు సేమమెగా మరిరాజవర్గమున్॥

కృష్ణు-దేవా! తావకీయకటాక్షవీక్షణామృత లేశంబుల నాస్వాదించువానికి నిర్వాణసుఖ మఖర్వమునచ్చుచుండ నైహికసుఖంబులఁ గొరంత యుండునా?

నార-(స్వ) ఇంక పోరాటపువిత్తు నాటుదుసుమీ? (ప్రకాశముగా) కృష్ణా! పదియాఱువేల రాచస్త్రీలతో నేకకాలమునఁ గ్రీడించు మహాభోగివి;


సాత్రాజితీ! సౌధాగ్రమున నివర్ధిచే పరివేష్టింపఁబడియుంటివేల?

కృష్ణ-మానిచంద్రమా! తామెఱుంగని రహస్యము మఱియొకటి మీలోకం బునఁగలదా? స్త్రీలోలుఁడనగు నాచే నిట్లు పలికింపఁబూనితిరి గావున వినుండు

చ॥ కలను పదాఱువేల వరకన్యల మాలిక నాత్మజంబునన్
కులసతి భోజపుత్రియగు గూర్చెను హారచిరత్నరత్నమై
మొలచిన జాడ సత్యయగుఁ మేపవగాన నిటవ్వసించితిన్
గలుగు యథార్థమున్ ననువగంటివి నంటివి నిమ్మానసత్కృపన్॥

స-సీ॥ కలవిలేనివి కొన్ని కల్పించి చెప్పఁగాఁ బుట్టినిల్లగు గాదె పురుషుఁడెన్న
మాయమాటలచేత మసిబూసి నేరేడుకాయ జేపురుషుండు కన్నె మిన్న
తడిగుడ్డచే గొంతుఁ దరుగంగ నెంచెడు చారిత్రమున కర్వాఁడు ధీరుఁడెన్న
నమ్మించి కార్యంబునమ్ముత చేసెడువారి నెన్న గాపురుషుండువన్నె మిన్న

ఆ॥ వె॥ నెదుటనుబ్బించి చాటున హీనులనుచు
జెప్ప నొప్పెడినుగవాఁడు చెప్పినట్టి
మాటనమ్మిన వనితకు నీటిమూట
నమ్ముఫలమౌను నారదా నమ్మునమ్ము॥



అనుచుఁ గొనుకులవాక్యములు కాలానుసరణములుగా స్త్రీ

నార-(స్వ) సత్యభామమనంబున నింతదనుక దాగిన కోపమిప్పుడు తలనె త్తినది కొంచెము విసిరి తానుసాగ్ని ప్రజ్వరింపఁజేసెదను

సత్య-తే॥ గీ॥ మానిచంద్రమ తానకనహాళిసీమ
వెలుఁగుచున్న లతాంతమే వీటియందు
గలదో చెప్పుఁడు త్వత్పాదకంజయుగళి
కెలమి మ్రొక్కెద దయయుంచి పలుకుమయ్య॥

ఏమి యాలతాంతసౌరభము శాసముదాయముల నాక్రమించి పి
ఖాళించుచున్నది

నార-(స్వ) ఇదియే మంచిముహూర్తము గావున జగడంపువిత్తనము
నాటదగువేళను విఘ్నేశ్వరపూజ ప్రారంభించెద (ప్రకాశముగా)
నామాళితలమున వెలుగొందు లతాంత మాహాత్మ్యమును వర్ణింప
వేయినోళ్లుగల శేషునకును జేతరాదని నేనుచెప్పగలనా? ఓహో
పెద్దవాడనుమతిభ్రమణకలదు నీవిసుమసోత్పత్తియగు దేశముగదా కో
రితివి; పొరబడి మాహాత్మ్యమును చెప్పబూనితిని యీసుమనసం
బునకు నావాసము సుమనసావాసమే

కృష్ణు-(స్వ) ఏమీ నారదునిచమత్కారము తాను పొరబడినవానివలె
నటించి పుష్పమాహాత్మ్యమునుకూడ చెప్ప నుంకించుచున్నవాడు
యీదేవతాసుమ మీలోకమున జిక్కదు. సుమమహిమను విన్న స
త్య తెమ్మనకమానదు ఇందుకుగా సత్యభామ తన్నొకటి నాకుప్రా
ప్తముకానున్నది నారదుడు ద్వారకపోవువాడుకాడు పోరు పొసగిం
చుచున్నవాడు గదా?

నార-ఓ కృష్ణప్రియ

సత్య-నేనుగాదు, నేనుగాదు, ఆవిడే!

రుక్మి-నేను ప్రియభామనుగాను, పట్టమహిషిని. ఆవిడదా మెకేతగును

సత్య-రత్నహారమునకు పతకమైనదానివనిగదా నీమగడు చెప్పినదిఆగర్వ
మే పట్టమహిషత్వము అడుగనా నీపట్టమహిషత్వము

రుక్మి-నీవంటివారు వేయిమంది యోర్వలేక కసిబూనినను నాపట్టమహిష
త్వమునకు గోరంత కొరంతరాదు

నార-అమ్మా! భోజనందనా! నీవు పట్టమహిషివి కావనువారెవ్వరు?

అన్నను ప్రయోజనమేమి? సత్యపలుకులకు నీవును త్వరపడవలయు
నా? యీపారిజాత వృత్తాంతమును వినుము

సీ॥ అమృతాంధసులకోర్కెలలరంగ నేపీటముత్రోవద్రిమ్మరిమురియుచుండు
నాకౌకసుల కెల్లనాయకుండనఁజెల్లు వృత్రారియేపీట వెలయుచుండు
క్షీరాబ్ధిసంభూత సింధురంబేచక్కి నైరావతంబన నలరియుండు
దానవారులచేత మానదాయకులైన పుణ్యాత్ములేసేవఁబొందలుచుండు
తే॥ గీ॥ సిద్ధగంధర్వసాధ్యులు చెలువుమిగుల
నెచట క్రీడింత్రు నెచ్చోటనింద్రురాణి
మదికి ముదమునుగనుఁగొనుమందిరంబు
లలరు నావీడె యీసుమ నిలయమాను॥

మరియు నీసుమరాజమాహాత్మ్యము మితము

ఉ॥ వాడను యొండదెన్నఁడును వాసనవీడను రేకులూడ దే
హాడను చిక్కఁబోదు సురపాదప మీసుమరాజి నీనునే
చేడియవేణి నీసుమము చేరనో యాంసతి క్షుత్పిపాసల
వీడు మనోహరుండతుల ప్రేముడి కాఁడగు కోర్కెలూరెడిన్॥

సత్య-స్వ॥ ఈనారదుండుగూడ మతిభ్రమకలవానివలె సుమవృత్తాంత
మా భోజపుత్రికి పిలువని పేరంటముగాఁ జెప్పుచున్నవాఁడు

కృష్ణు-స్వ॥ కలహమున కంకురార్పణము గావించినాఁడు యిది చిత్రము
గా దిశలాహరించును

నార-ఏమి కృష్ణా! పరాకుగానున్నావు? యీప్రసవముందుకొనుము

చ॥ అనిమిషులైన నీప్రసవ మానఁగమానసమూని వ్యర్థులై
మనమునఁజింతచేయుదురు మాధవ లోకములోనివారికిన్

గనగను పుర్లభంబగును గగుఱుగు స్వర్గమునందు నాకిడఁ
మనమునఁబొంగి నీకిడఁగ మాళిపహించిగయుతెచ్చితిన్యాదఁగ॥

లోకోపకారార్థముగా కారణమనుజుఁడవైన నీకీ లతాంతమర్పించుట పెద్దగాదు మఱియు నీవంటి విలాసవంతుఁ డెడనే యీపుష్పమునకు గౌరవమగును గానిమాని మాఖులనసియుంప గృహింపఁగలదు (అని పుష్పమీయఁగా)

కృష్ణు-(అందుకొని)

సీ॥ ఇపుడెగానాకోర్కె లీడేరఁగనుమంచి
సమయంబుచేకూరె సంయమీంద్ర
ఇప్పుడెగా నామీద పృథుదయాపగవెల్లి
విరియంగఁజేయు టోవిధిసుతుఁడు
ఇపుడెగానాజన్మ మిలమీఁద సార్థక్య
మమరారె నా దద యమీవరుఁడ
ఇపుడెగా సంతాన వృక్షములపుష్పము నీళి
ధరియింపనా యెగా లావసేంద్ర
తే॥ గీ॥ దేవతాళికందెడు శ్రోవలేని
కల్పసూనము మీదయ గాచియున్న
నాకు దొరకుట పూర్వపుణ్యంబుసుంత నీను
జేయుపుణ్యంబు గావొకో సిద్ధవర్య॥

ధాత్రిపైఁ దమకుఁగల వాత్సల్యవిశేషముగా ప్రసాదించినందునకు వందన మాచరించెద

నా-స్వ॥ పరమేశ్వరుని యనుగ్రహముచే యీబిడ్డ చక్కఁగా మొలకమెత్తి నవనవలాడుచు పెరుగవలెను అందుకొక దోహదమాచరిం

చెదను (ప్రకాశముగా) పురుషులు నూతన సతీప్రియులైనను హి
తాచరణ పట్టదేవులయం దాచరించఁ గలరుగదా?

కృ- స్వ॥ నారదుఁడు నన్నడకత్తిలోఁ పోకవలెనిరికించినాఁడే? ఎట్టులనఁ

ఉ॥ నారదమౌనిమాళిగని నవ్యలతాంతము సత్యభామచేఁ
గోరెనుదాని జన్మరసగొంకకభోజతనూజకీతఁడిం
పారఁగతన్మహాత్మ్యమనివార్యమపారమటంచుబల్కఁచుక్
జారిచెనాకరంబునను జయ్యననీసుమరాజమియ్యెడన్॥

మఱియు

(తెర) గీ॥ పట్టమహిషికిఁబుష్పంబు బెట్టియున్న
సత్యభామకుఁగోపంబు నిత్యమింక
సత్యకిచ్చినరుక్మిణి సంశయించు
కత్తినాగలిసందనా గలిగినిపుడు॥

నా- కృష్ణుఁడేమో విచారింపుచున్నాఁడు

కృ- దేవరవారికిఁ దాపురముగలదా రుక్మిణీ! దేవమునీంద్రులాశీర్వచించి
యిచ్చిన నీలతాంతము నీవేణియందిడుకొనుము (అనిపుష్పమునొసం
గుచున్నాఁడు)

రు- గీ॥ పద్మగర్భాత్మజానీకు వందనంబు
నిడెదనా వేణినీసుమ మిడఁగఁబ్రియుఁడు

సత్య- (విసుకుతోఁలేచిపోవుచు)
పరులమేలునుజూచిన తరుణికెపుడు
కొరతకల్గమునారదా సరసనుదియె॥

అని నిష్క్రమించుచున్నది

నా- అమ్మానీయోగ్యత యితరులకగునానాకానలజసవు కార్యమున్నది పోయివత్తునా


కృ- తమస్వాధీనములోఁ జిక్కియున్న మమ్ములనేజిక్కులు చుట్టుకొనక యుండునట్లొనర్పవలయు

నా- (స్వగతము) పరమేశ్వరుండంత వానికేకలవహప్రచారముండకుండు నా! (ప్రకాశముగా) కృష్ణానీచాతుర్యమే సర్వకార్య నిర్వాహకము గావింపఁ గలదు పోయివత్తునా

కృ- చిత్తము అందరునిష్క్రమించుచున్నారు

గద్య—మల్లాది వంశ్యా మ్యలరామ విరచిత
సత్యామోదచంద్రోదయంబునఁ
బ్రథమాంకము





శుభమస్తు

సత్యా[illegible]దచంద్రోదయము.

ద్వితీయాంకము.

నారదుని ప్రవేశము.

నార-(స్వ) మనుష్యుఁ డెంత ప్రయత్నము చేయుచున్నా మానవనాయుఁడు పొర పాటునొందుట స్వభావమే;

ఉ॥ ఎట్టిటో పోయవిత్తొకటి కృష్ణుకరస్థలి మంచివేసం
బెట్టితి రుక్మిణీతనుని వేసిన నాపై యత్యుగ్రసంపదం
డిట్లలమైనకోపమున నింతకు బంగస నెఱ్ఱిఁ జేయు మక్క
దిట్టతనంబుఁ జూపెడిఁది తీవ్రప్రకటించఁజనె సత్యభామహా॥

ఎంత గాంభీర్యము గలవారైనను తామసపిశాచమావరించఁగనసివా లాడకమానరు, మఱియు

గీ॥ ఇప్పసారాయిఁ గ్రోలుచు నప్పికీన
తాటికల్లును ద్రావుచు నాటసాను
భంగు గంజాయిఁ బీల్చినవానికంటె
కోపముదయించినవానికి కైపు మిగులు॥

ఆయసము తలకెక్కినకొలఁది, కను లెఱ్ఱజేసి ప్రేమమీఁదు తెలియక యన్యత్రాపు పూనినవారివలెవి తందనాలాడుచుఁ బ్రాలింపించి, యు

ల్లైగిరిపోవునట్లు కేకలప్రారంభింతురు. అందున స్త్రీలవిషయమై చెప్పనక్కరలేదు. ఇప్పటికి సత్యభామ బుద్ధిమంతురాలె; గుట్టుచప్పుడుకాకుండ లేచిపోయినది, కాని యింకొక్కనిముసమున్నచో నాకు మేలుగానుండును. పోట్లాటవిత్తు నాటితినేగాని చేరెడునీళ్లు చిలకరించినరీతిగా సత్యభామతో చిన్నపలుకొకటి పలుకనలసియున్నది యీమాట నెట్లుతెలియజేయుదు. లోకములో

గీ॥ తలఁచియున్నట్టికార్యంబు వెలయుదాక
మనము నిలకడనొందదు వసధిలోన
గణకణారుఁడులేనట్టి కలమురీతి
దిరుగుచుండును సుడివడి తెన్ను లేక॥

కలహాంకుర। మేరీతి వృద్ధినొందునో తోఁచకున్నది. (కొంచమాలోచించి) కాలిచప్పుడు వినవచ్చుచున్నది

సీ॥ చిలువ రేపాన్పునఁ జెలఁగుకృష్ణునిముద్ర
గురులచేశిరమునఁ గూర్చియుండు
నాపాదమస్తకం బవయవంబులకాంతి
వెలువారసన్నని వలువగట్టి
ఇరుకుచన్గవమీద కురుచయైనట్టి
నవరైనకుచ్చుల రవికదొడఁగి
సబ్బుచేనునుపారి సౌగంధ్యమింపారు
చెక్కలద్రమవారి చెవులుగలిగి

తే॥ గీ॥ అలరువిల్కాని కెంపు వలువనాగ
చీరకమ్మిని జూచేత చిక్కబట్టి

అగరుమైపూతలావులు సొగసుగులుక
వచ్చుచున్నది దాసియీ పదవిగనఁగ
ఎవరో విప్రలబ్ధవలె పరుపిడువారు కొంచెము నిలచిచూడుఁడు

(శ్యామయనుదాసి ప్రవేశించును)

శ్యామ-ఎవరు నన్ను పిలిచినది. (చూచి) ఓహో! నారదులవారా! దండములండి

నార-మధ్యమధ్యకొరంతగల్గినను, దీర్ఘసువాసినివై వర్ధిల్లుము

శ్యామ-దాసీజన్మతోడనె దీర్ఘసువాసినీత్వము వచ్చినది దేవరవారిదీవనలచే మధ్యమధ్య కొఱతలే కొఱఁత.

నార-ఓసి పిచ్చిదాన! నాదీవన లీజన్మకే కాదు ముందు కలియుగమున నక్కఱకువచ్చును. అప్పుడు న్యాయవాదులు, సత్యావాదులు బయలుదేరి వేదముప్రమాణమని స్త్రీలకు పునర్వివాహము ప్రారంభింతురు మీరా వివాహమాడు స్త్రీలుగా పుట్టగలరు కొద్దికాలము కొరంతగల్గినను, పదుగురుభర్తలగుటచే దీర్ఘసువాసినివి గమ్మని నా యభిప్రాయము.

శ్యామ-ఆహా! మీరుమహానుభావులు. భవిష్యద్యుగ సమాచారములు దేవరవారికి కరతలామలకములుగావా?

నార-సరియేకాని, యెక్కడికి నీపరుగు?

శ్యామ- సత్యభామ కోపమందిరముఁ జేరఁబోవుచున్నదని వర్తమానము తెలిసి చూడఁబోవుచున్నాను

నార-సత్యభామ యలుగుటకుఁ గారణమేమి?

శ్యామ-ఇదివరకు నాకు సందేహముకలదుగాని దేవరవారి దర్శనముచే

సందేహముపోయినది.

నార-ఇట్లనెదవేల?

శ్యామ-అందులకుఁగాకనను కాదనుయున్నా? తాము కృష్ణాంతఃపురము నుండి దయచేయుచున్నవార కారా?

నార- అయితే నేను కృష్ణాంతఃపురములో సత్యభామ సంగమంటినా వేమి?

శ్యామ-తాము ప్రత్యక్షముగాఁ జెప్పవలయునా? స్పర్శవేదిఁ గలిసిన నినుము బంగారమయినట్లు తాముప్రవేశించిన తావునను ప్రారంభింపఁ గలదు.

నార-నామహాత్మ్యమును జక్కఁగాఁ గనిపెట్టితివి.

శ్యామ-జగమెరిగిన బ్రాహ్మణునకు జంద్యమేల? తమపేరే కలహాశనుల నిగదా?

నార-సరియె కాని, నీవు సత్యభామతో నామాటలుగా నిట్లు బలుకుము.

శ్యామ-కొంప పూర్తిగా నంటింపవలదు

నార-దేవతలు ధరింపఁగలుగువస్తువులు మనుజులకసాధ్యములని చెప్పుము

శ్యామ-మాసత్యభామ దేవతగాదా?

నార-ఎవరన్నారు?

శ్యామ-తామె.

నార-ఏమని?

శ్యామ-సత్య దేవతగాదని,

నార-ఎప్పుడు?

శ్యామ-ఇప్పుడె,

నార-నీవు వింటివా?

శ్యామ-విన లేదు గాని, కంటిని.

నార-ఏమి కంటివి?

శ్యామ-అభిప్రాయమును గంటిని.

నార-అది యైన నెట్లుగంటివి?

శ్యామ-పూర్వోత్తరసందర్భముల చేత.

నార-ఏమిసందర్భము?

శ్యామ-సత్యభామ యలుకయు, కృష్ణుఁడు వసంతునితోఁగూడి విహారారామసౌఖ్యమందఁబోవుటయు దేవరవారు చెప్పువర్తమానమీసందర్భములచేతఁ దెలిసికొంటిని.

నార-(స్వ) ఇది నాకుఁజదువు ప్రారంభించినది. కానిదీనితోముచ్చటించిన మనకార్యము పూర్తిఁగాఁగలదు (ప్రకాశముగా) అందులకు సందియముకలదా? ముమ్మాటికి మీసత్య దేవత కాదు.

శ్యామ-దేవత లెవరు?

నార-రుక్మిణి.

శ్యామ-అయిన నాకాజ్ఞ నొసఁగుఁడు.


నార-నామాట మరువక చెప్పుము.

శ్యామ-చిత్తము. (అని నిష్క్రమించును)

నార-ఇంతటితో నాకార్యము గట్టుపట్టినది. సత్యకీమాట చెప్పి బంచుట మందుశిఖి కాజ్యమర్పించినట్లు. ఇప్పటికి నామనమునకు కొంచెముత్సాహకలిగినది. ఎట్లన?

గీ॥ దప్పిగొన్నట్టివారికి దారిలోనఁ
జెరువుగన్పింప ప్రాణముల్పేరినట్లు
కలహావృక్షకమీరీతి కలయ నల్ల
కుక్షినిండఁగ ఫలములు కొరకవచ్చు॥

ఇంకను మూలమూలలందరిగిపోరాట మభివృద్ధిజేసెద. (అని నిష్క్రమించుచున్నాఁడు)



సత్యామందిరము.

సత్య-(లేచికూర్చొని స్వ)

ఉ॥ హాపరమేశ యీపరిభవానలమార్పఁగ నేర్పుగూర్పఁ రూ
మాపతి నీతనూభవుఁడు మన్మథు డున్మద సన్మనోజ్ఞ నూ
చాపముబూని తీక్ష్ణశరసంతతిపర్వె కృతాంతురీతుగా
నాపతి భోజనందనకు నర్మసఖుండన నాకుసౌఖ్యమే॥

ఆహా! నాపాలిటికా నారదుండొక యమదూతగా దాపరించె ఎంత కుచ్ఛితముగలవాఁడు. ఎంతమాయదారి. నాపతికినినాయఁ దగవుదా కొల్పుటకై తటస్థించినట్లున్నది అమ్మా! కృష్ణుఁడనుకూలుఁడనియిం తదనుకను నెంచియుంటిని గాని దక్షిణనాయకుండని యెంచకపో తిని ఆదాక్షిణముమాత్రము యేమిదగ్ధమైనది. పతి నెయ్యుండుగా నిసతికి ప్రాణముతోమాత్రమేమి ప్రయోజనము.

చ॥ పదుగురిలోన నామగఁడు వంచనజేసియు పారుజాతపూ
ముదితకొసంగి వేనలిన ముడ్చుటకన్నులఁజూచి ధైర్యమే

నదపురికొల్పఁజాల విధియేగతి జేసినఁ జేయుఁగాకనా
సదనముమంటబెట్టిపడిఁజచ్చెద నాశిఖిలోనఁగూలియుక్॥

ఎట్టికష్టములకైనను లోఁబడి సేవించవచ్చుగాని, సవతిపొందుట మగఁడు పరాభవమొనరింప లజ్జబోనాడి బ్రతుకరాదు. పగదానికైనని ట్టిపరాభవము లభింపకూడదు.

గీ॥ వేడిపెనమున దేహంబుఁ వేల్చిబుచ్చ
వాడికత్తుల కాయంబు ఁవయ్యజేయఁ
దాళవచ్చును సాపత్నిదండ మగఁడు
పరిభవించిన బ్రతుకగావలను భువిని॥

ఏమి మనోవ్యాధి వివిధవికారములను గలుగఁజేయుచున్నది

చ॥ చిలుకలుగూయు నాశ్రుతులు చిల్లులుబోయెను చల్లగాలిచే
నొడలువడంకసాగె మదియొక్కట నిల్వక కోకిలకేతిగా
వెలలగసాగె మాటికిని వెచ్చనియూర్పులు బారసాగె నా
కలఁత దొలంగు మార్గమెట కానకఁబోతి సదాశివా హరా॥

పైత్యప్రాబల్యముచేఁ గన్నులుపచ్చనై లోకము పచ్చగాఁ గానుపించిన ట్లు నాకీజగంబంతయు పారిజాతము రుక్మిణిసేవితని కృష్ణుఁ డిడుచున్న ట్లు గానుపించుచున్నది కొంచెము కన్నులుమూసికొని పరుండునా? అటుగాదు. చెలికత్తెయగు శ్యామవచ్చుదాక ప్రాణములు నిల్పుకొని యుండెదను. (అని పరుండవలెను)

శ్యామ-(ప్రవేశించి స్వగతము) నారదుఁడు శకునపక్షివలె దాపరించి దోవలో మాట్లాడుచుండుటచే నేనువచ్చువరకే స్వామిని వియోగము ఖేదముఁ జేసినది. ఇప్పుడేలు నేనురావచ్చు. కాని. సమీపించిపలు

కరించెదను. (అని సత్యభామదగ్గరకుఁబోయి) అమ్మా. మహారాణి. ఏల యిట్లు. వియోగమందిరముఁజేరినావు (అని గుండెలుచూచి) అయ్యో! గుండెలెట్లు కొట్టుకొనుచున్నవి అమ్మా! దేహమింత వేడిగానుండుటకుఁ గారణమేమి? అమ్మా పలుకవు మహారాణిగా తల యెత్తుము. మాతల్లిగా కనులు తెరువుము. నన్నుచూడుము, నీకేమి కోపకారణము నేనేమి తప్పుజేసితిని, ఇంత పరితాపమేల చెప్పవుగా, శ్రీకృష్ణప్రియా

సత్య-నేనుగాదు, నేనుగాదు, నాకాయోగ్యతలేదు. నేనంతకు తగను.

శ్యామ-ఏమి యట్లనెదరు? మీకేమికోపము

సత్య-నాకా చావుకోరెంత గౌరటియే;

శ్యామ-లక్ష్మీ అట్లు తిట్టుకొనకుము. ఇంతలో శరీరము యిట్లు పాలిపోవుటకుఁ గతంబేమి. (అని మీద చెయ్యివేయవలెను)

సత్య-(చెయ్యివిదల్చి) నీ నయగారపుచేష్టల కానందించుదానను కాను

చ॥ సిరిసిరిబోడి క్రిందుగబెట్టిన తావకదివ్యహస్తమా
పరమపవిత్రమురాలు పరిపంచనజేసిన లజ్జబోవఁగా
దానియు ప్రాణసంలోని ధారణచేసిన నీచురాలి నే
నెరనెరి నా ప్రియప్రాణము గావున దూరముగాఁజనందగున్॥

శ్యామ-అయ్యో! సత్యభామకు మతిభ్రమణముగాఁగలిగి మాటలోయింకొకమాట కలుపుచున్నది. అమ్మా విలాసవతి

సత్య-అయ్యో! నావిలాసములు నట్టేటఁగలసినవి

శ్యామ-లక్ష్మీ నీకువిషయాలను తిట్టుకొనకుము. రాణి మంచిలేఘ్రము [illegible]

సత్య-విషముకలిపినావా?

శ్యామ-అయ్యో! యెంతలో నెంతపిన్నిదానవైతివి

సత్య-నిన్ను దూరిన ప్రయోజనము లేదు

చ॥ సరసతలేనిపూరుషుని సఖ్యము జేసిన నాడు బుద్ధికిన్
గలిపితి రాజ్యభావమును గ్రన్నన నంతకుసెక్కువాని హా
పెరుగును పాలు మీగడలు వెన్నయు దొంగిలి పొట్టనించుచున్
బెరిగెడువాని స్నేహమును బెద్దరికంబెటు లబ్బనేర్చెడున్॥

శ్యామ-ఈసందర్భము చూచినకొలంది నన్ను కృష్ణమూర్తియని దలంచినది కాంబోలు. సత్యభామా నేను శ్యామను కొంచెము తలయెత్తుము

సత్య-అట్లయిన శ్యామా. నీవుంగా నింతదనుకను ప్రాణములు నిల్పుకొనియుంటిని నామాటగా నాతలిదండ్రులకడకేగి

గీ॥ సత్యభామకు నేటితోఁ జావుగలిగె
నారదుండను కరిత్రాచు నాటికరువ
మదినిసత్యను మీరింక మరువుడనుచుం
బోయిచెప్పుము శ్యామరో ముందుగాను॥

అటుపిమ్మట రుక్మిణీప్రాణప్రియునిపాలికింజని

ఉ॥ నారదమౌనిహస్తనళినంబునబెట్టిన పారిజాతమే
వారిజనేత్రి వేణి నుపమంగను బుద్ధిజనించియుండెనో
యూనికసీమ నేగలిసి పోయిగనుండును సత్యభామచేం
జేమగృతాంతసీమకని చెప్పుముతప్పక కృష్ణమూర్తితోన్॥

అనంతరము రుక్మిణింగని,

గీ॥ పరులచెంతకుఁబోకుండ పతిని పైట
చెంగుననుమూటఁగట్టుక చెలియ, పారి
జాతసూనమహాత్మ్యము చేతఁజెలఁగి
కట్నమంతయు రుక్మిణి గప్పుకొనుమా॥

నీకోరికఫలించి సత్యభామ యమాలయంబునఁ జేరెనని చెప్పుము.
అప్పటికైనను నీమీద మత్సరముమాత్రము మానననుము

గీ॥ ఇంతి చచ్చియైనను సాధింతుననుచు
నెంచియుంటిని దయ్యమై పొంచినిన్ను
పతికిగాకుండజేతు నాప్రతినగనుము
కులుకనిత్తునె నుమముచేఁ బలుకులేల॥

శ్యామ-అమ్మా! ఎన్నిసారులుచెప్పిన అశ్లీలోక్తులు మానవుగద, నీకే మిగ్రహచారమువచ్చినది. నామాట కొంచెమువినుము. రుక్మిణీ దేవతయటగా

సత్య-నిజమే కావచ్చు. కావుననే మగని స్వాధీనముచేసుకొని యితరులను మొత్తుకోపెట్టుచున్నది. అదియేమిమందో దీనిమందుపాడుగాను. లేక దేవతయో, దయ్యమో, పిశాచమోగాని ఆకృష్ణునిపిచ్చివానిగఁజేసి బొమ్మనాడించినట్లాడించినదే? ఏమినక్కజిత్తులే, అమ్మయమ్మా, దానివద్దను. పోనీ ఆదేవతకు రెండు వేటపోతులయినా మొక్కుము.

శ్యామ-వేటగాదు, దిగదుడుపుపెట్టనక్కరలేదుగద, ఆపనిచేయుటలో ప్రజ్ఞావంతురాలను

సత్య-ఆమాటేనిజము. దేవతకానిచో పదియారువేల నూరగింప నిలింప

సతులు, మొనమంద్రుగురు పట్టపుదేవులు నిండియుండగా నేనే పట్ట మహిషినని విఱ్ఱవీగడము, మాటిమాటికి భోగము సొగసులు చేయ డము, గంటకొకచీర, గడియకొకరవికె, క్షణమునకొకనగ, అప్లైశ్వ ర్యమును చూచుకొని ఆ మగనిచూచుకొని కామముచేత క్రింద మీదు తెలియక మిడిసిపడుచున్నది

శ్యామ-ఈ తప్పెవరిది. అందరు నిచ్చకములాడువారె మాటిచాటున ముక్కచాటున నీయంతదానవులేవని స్తోత్రపాఠములు చేయుచుం డుటచే గర్వమెక్కదు? నారదునకేమితెక్కవయినది రుక్మిణీ,దేవ తెట, దేవతలుపొందతగినవి మనుజులకు స్వాధీనములు కావట. యీమాటకామె యుబ్బితబ్బిబ్బులాడినదిఆమాటలువినిరోసముతో (జబ్బదనని మీాకు మొదలుపెట్టితిరిఇవియంతయు రుక్మిణీకలసుగాదు

సత్య-నారదునంభాషణ నీవెట్లు వింటివి?

శ్యామ-అందుననే నాకింత అలస్యమయినది నారదుఁడు నన్ను మార్గ మున కలుసుకొనెను

సత్య-ఏమీా నారదుఁడు నీకగుపడినాఁడా? ఏమనినాఁడు నామాటయేమ యినా చెప్పినాఁడా?

శ్యామ-చెప్పినదేమీామాట, బ్రాహ్మణులకేమి భయమా. ఎక్కడికి పోయినను ముష్టికి నష్టిలేదని, వారినిపూజింతురని, గర్వము. ఆగ ర్వమింక యెన్నాళ్ళులే. కలియుగమురాగానే యీాబ్రాహ్మణులవం క చూచేవారులేరు అప్పుడు ముష్టిచెంబుచూలఁబడి కూలిచేసుకొ ని చీవాట్లుతినుచు జీవించుచుందురు దేవతలకు సాధ్యమయినవస్తు వులు మనుజులకు సాధ్యములుకావట, ఈసంగతి మీాతో చెప్పమని

నియోగించినారు

సత్య-ఇంకేమి నాకీసంగతి తెలియక నిష్కారణము రుక్మిణినిందిట్టినాను ఆ యనగారు పెట్టిన తంపియేనా?

గీ॥ ఇంతటక్కరి సేత యీఋషికినేమి
త్రిప్పితల కెత్తెనక్కట తెగ్గవశేమి
నెత్తకున్నదియేమి యీయెత్తికోలు
తనకులాభముకలుగునా తమ్మిమీన్న॥

మఱియు శ్యామా నారదుండేమనినాండు

శా॥ ఏమేమీ కలహాశనో క్తిపరి షే యీతండునాతోలికే
మోమాటంబునులేక రాకతగునా మోదించెనాకృష్ణుండు
నామీదజలమేల నారమునకు నాసాఖ్యగిరీమానికి
రామా కష్టముతోచెనా హరహరా రాకేలచేనావ్రా॥

అయ్యా నారదా నేను రుక్మిణికన్న హీనురాలనని చెప్పిన నీనోటిదు రదతీరినదా? ప్రేమతో నిన్నడిగిన పారిజాతమాంతరుణీమణికి వేసిని బెట్టంగాంజూచిన నీకన్నులు చల్లనాయెనా మాకుంగలిగిన పరస్పరక లహముచేం బొట్టనిండెనా, ఎవరియొక్కవ వారికింగలదు పరుల నాక్షేపించిన ప్రయోజనమేమి? సతీపతులకుం గావుదాకొల్పి నవ తులనడుమ నాకుదానిని బరాభవించిన గలుగు తలవంపులు నీకెట్లు తెలియును ఎంతవారికైనను గులకునపుం దోసబుద్ధులు రాకపోవ వు. నీవంగడమునం బరుల కపకారము చేసి నందనబడనివారి నొక్క రినింజెప్పుము

సీ॥ అన్నతంబులాడి నీజనకుండు హరుచేతం

దలఁగొట్టఁగానలేవ ధరణిమీఁద
లోకమునాశమూఁడేముఁ దలఁపడ్డొప్పుఁడును నీ
పితండ్రిదేహంబు పేల్చెద
పదుగురినోళ్ళలోఁ బడియున్న నీతల్లి
పతినోటఁ గట్టుడుఁ బడఁగలేద
మిన్నముట్టి నీమేనత్తయిలు వాసి
వేయిచీలికలాచు వెలయలేద
తే॥ గీ॥ ఎవరు నీవారునారదా యిలను మంచి
శీలమువడి మెలఁగిన చెప్పు వేలు
మడచి చూచెద మీకేల మంచిచెడత
తండ్రిగీసినబోయి బోలెయే తరతరంబు॥

కుచిచికహాప్పని ఏం ఖాలిల తిట్టాలు కల్పన జేయుఁ జూచెద ప్రయాహ ఏమి కాలము హాను సమలబోలిరి రారి నోటానాటుక తేసినాని వలె మాటకు బదులు చెప్పక యుండినను మర్యాదలేమగాని కలవి లేనివి కల్పించి కలహములు పెట్టి బరులకొంపలు తీయువారికిఁ జేరు ప్రతిష్ఠలెక్కువ మఱియు భేషజములు సెంతు.

గీ॥ విష్ణునామము పేనుల వింతగాను
బాడినంత నెభక్తులె వారు చెప్పుము
మనసు నిర్మలమైయున్న మనులుగాని
మేడిపండంచపై మెచ్చు వేడుకొని॥ 6

శ్యాము-అహహా మొనమిచ్చిదానను పక్షపాతముకలవారికిఁ బ్రార్థించిన లాభమేమి? ఉయును నాకుండెంగు టకలఁడు నీమొదవినుహాహాహు?

మానియేమిచేయగలఁడు నీపతినీకు నెయ్యుఁడుగదా ఆక్షణమాఋషి మనో వ్యాపార మనుసరించిన నిపుడునీమనోభీష్టము నెరవేర్పలేడా?
సత్య- మనబంగారముమంచిదైన కంసాలియేమిసేయగలఁడు అదటుండనీ యీమాని కీపట్టుదలయెందుకు.

చ॥ విరిగొనివచ్చికృష్ణునకు వేడుకసేయఁగ నిచ్చుగాకయా
పరసుఁడురుక్మిణీమణికి జయ్యనవేణిని బెట్టుగాక యా
సరససుమప్రభావమును సన్నుతిఁజేసినఁ జేయుగాక యా
కలణిని నన్నుదూరగను గల్గినలాభమదేమిమానికిన్॥

సఖి ఆసుమసాయకునిగన్నతండ్రియని మనసు నిలుపలేకవేనవేలుభార్యలున్ననీతనిసరసనేగోరి విలాసముగా నుండనెంచిన నాకీపరాభవముతటస్థించిన నెట్లుజీవించగలను.

శా॥ శ్యామానారదమౌనిమాళివిరినే సంప్రార్థనల్ సేయఁగా
నామానీశ్వరుఁడా ప్రసూనమిటదా నర్పించెకృష్ణయ్యకున్
ప్రేమన్బ్భజత నూజవేణినిడఁగా వేఁజూచినాప్రాణముల్
గామింతున్ విడువంగ లేకఘటముల్ కన్గొంటెనాశమౌనముల్॥

అయ్యయ్యో మరచినను మరుపురాకున్నది ఏమి యీపారిజాతసుమము నిజముగా అదిదేవతాసాధ్యమేగావచ్చు ఆరుక్మిణీపూర్వమందేమి నోమునోచినదో గానియాపుష్పము ధరించిన దానిదేజన్మము.

గీ॥ దానిపరిమళమాలీకు దానిసొగసు
వేయునగలకునచ్చునా వేల్పువెలఁది
గాకయుండినరుక్మిణి లోకమాత
సుమముధరియింపనాకెకు సొగసుమిగిలె।

అదిచూడఁ: జాలకనేలేచివచ్చితి లోకములో నేవ్యాధికి ననుమందు గలదుగానిమనోవ్యాధికి మందులేదు.

గీ॥ లంఘనంబులు చేసిన లావుచెడదు
తేజమూకలిదప్పులు తెల్వి నిద్ర
నున్న జేయును వైద్యులకన్నుగప్పు
నట్టి చింతాజ్వరంబు నన్నలముకొనియె॥

ఈజ్వరబాధ నేవిధముగా సహనయింపఁగలను

శ్యామ-నేనొక మందుజెప్పెదను వినుము, ఈమనోవ్యాధిని పేరుచెప్పి పోగొట్టఁగల మందొకటీకద్దు దానిపేరు ధైర్యము ఆమందు గుండెల నాటుకొన్న నేబాధను రానియ్యదు

సత్య-అది నిజమేకాని సమయమున కాయౌషధమక్కఱకురాదు ఎన్ని విధముల మరుపుదెచ్చుకొందమన్నను, పారిజాతపుష్పమె నాయెదుట నిలువఁబడుచున్నది నాకును వేఁకికలదు ఆదేవకుసుమము ధరియింపన హర్షముగాని యీవేఁశియుండిపోయేమి మండిపోయేమి?

శ్యామ-అట్లనరాదని యెన్నిసారులు చెప్పను. నల్లగా తుమ్మెదరెక్కల వలె బారులుతీరిన యీతలవెండ్రుకలకన్న యీభోజపుత్రి శిరోపహము లందముకలవియా?

సత్య-అంగమెందుకనకు తగలఁబెట్టనా? రాతిబొమ్మకు చక్కదనమెంత ప్రయోజనమో నాకును వేఁశికిని చక్కదనమున్న నంతేప్రయోజనము

గీ॥ పారిజాతముధరియింప [illegible]
భంగపడినట్టి యీవేఁశి బాగదేల
మగని [illegible] నాకైన [illegible]

త్రెంచివైచెద హారాళి గాంచుమబల॥

(అని హారములు మొదలయినవి త్రెంచిపారవైచి) క్షణమునకొకవింతయగు విలాసమున బెంచి పాలుమీఁగడలచేఁ బోషించిన నీశరీరమా కృష్ణునకుఁ బ్రేమాస్పదమాయెనా? దేవత్వమునిచ్చెనా? అవమానమునుసహించిన నీఘటము పై నాసబూనుటకంటె బుద్ధిహీనతకలదా? శ్యామా! ఈఘటమునశించుట కొక యుపాయ మూహింపవుకదా?

శ్యామ-అమ్మా యెన్నిమారులువలదనిచెప్పిన నీమాటలు మానవుగద ఎదటిమాటఁ జొరనియ్యవు నీకుఁ గోపముఁగలిగినదనియెఱింగి కృష్ణుఁడు వసంతునితోఁగూడి నందనోద్యానవనమునకుఁ బోయియున్నవాఁడు. ఇప్పుడిప్పుడే నీమందిరమునకు రాఁగలఁడు, వచ్చినట్టుగాఁ గార్యము సాధించుకొనవలయు.

సత్య-రానేరాఁడు. ఆమాయదారిమాటలకు మోసపోవువారెవరె?

శ్యామ-మాయమాటలేల? నీప్రియుఁడుతలఁచిన పారిజాతతరువు నీపెరటిలో నాటగలఁడు.

సత్య- గీ॥ నవ్వువారికి నాపని నవ్వునందు
దెప్పువారికినా స్థితి దెప్పనందు
చేసె దైవము నీ వేమి సేయఁగలవు
నవ్వియుండినఫలమదో నాఁడె చేను॥

ఈసమయమున కృష్ణుఁడిచటికి రావలయునుగాని, నీవనినట్లు పారిజాత మీ పెరటిలోన నాటించుకున్న నప్పుడే పిలువవద్దు.

శ్యామ-ఈమందు నీకు దొరకలేదనియే నావిచారము

సత్య-నిజముగా కృష్ణుఁడిచటికరుగుదెంచినచో నీవియోగసదనమే సర్వకార్యములు సాధింపఁగలదు

శ్యామ-నీవీ ధైర్యభేషజమునను క్షణము సేవించుచుండుము. కృష్ణుని వర్తమానము విచారించివచ్చెద (అని నిష్క్రమించుచున్నది)

సత్య-ఓశయనమా! నిన్నాశ్రయించిన నన్ను కార్యసాఫల్యతగానిది పీడకుము అట్లుగానిచో కృష్ణశరీరాలింగన సుఖానుభూతికి మనమిరువురము దూరగములగావలసివచ్చును. మఱవకుము (అనిపక్కమీద పండుకొనుచున్నది)

(కృష్ణుఁడు వసంతునితోఁ బ్రవేసించుచున్నాఁడు)

కృ-వసంతా! ఎవరువ్రాసినారోకాని, ఆనందదాయకముగా వ్రాసినారు

గీ॥ విధియొ విధికాక శాస్త్రమో వెఱ్ఱితనమొ
గాని ఖండితపాదముల్ కడకఁ బట్టి
ప్రేమికుండైనను శాంతగాఁ జక్కఁజేయు
వానిజన్మమె సార్థకంబౌను ధరణి॥

వసం-(భయముతో కృష్ణునిఁ గౌఁగలించుకొని) మీదయ్యము నాకాసించినది. మీమెడలో హారము నామెడలో వేయుఁడు

కృ-అదియేమిభయము ఈరత్నహారమెందుకు?

వసం-దీపమారిపోయిన లాంతరుస్తంభములాగున దూరముగా నెవరో నిలఁబడినవారు చూడఁగనే భయమగుచున్నది మీగొంతుకాయ వ్రేలునది దయ్యాలవదలఁగొట్టు తావళముగాదా

కృ-ఇది రుద్రాక్షతావళముకాదు అలంకారమునిచ్చు కళలేని రత్నములమాలిక.

వసం-అయినను మోయకతప్పదు. ఎట్లనో భరించిమోసెదను తప్పేమున్నది. వేయుఁడు నామెడను. అమ్మయ్యో ఆవైపున నేమేమో మెరయుచున్న దండండండీ!

కృ-నావిరహబాధ సహనయింపఁగలవని నిన్ను తెచ్చినందునకు నీకు నుపచారములు సల్పవలసివచ్చినది నీకగుపడిన స్త్రీ సత్యభామ పుష్పమాలిక.

వసం-అలాగుటండి ఘాతముచేతబిగిసిన మనిషిలాగునిలఁబడినదేమండీ?

కృ-సత్యభామ కోపముచేత నలిగినది. కావునఁ జెలికత్తెయు మనలఁజూచి దూరముగాఁబోయినది ధర్మము రాజానుమతమనిగదా యార్యోక్తి.

వసం-ఆర్యోక్తియో, అర్థోక్తియో నాకుఁ దెలియదుకాని అయితే యీపెకు మొదలుపెట్టవలయునా యేమిటి

కృ-వసంతా! నాకొకయుపకారము సేయవలయు ఆ శ్యామయొద్దకుఁబోయి సత్యభామ చిత్తవృత్తి యెట్లున్నదో కనుఁగొనివచ్చెదవా?

వసం-ఒంటిరిగా నాడస్త్రీదగ్గరకుఁబొమ్మనుచున్నారే. అయిననోపోయివచ్చెదను లెండి. నేనువచ్చుసరికిచ్చటనుండెదరో అమ్మగారుకోపగించి కాలువిదల్చునేమో దూరముగానుండండి (అని నిష్క్రమించును)

కృ-నేనేల వసంతు నావలకంపనెంచితినో యాసంగతి మున్నే వాఁడు కనిపెట్టినాఁడు. ఒంటిరిగానుండునపుడే సత్యభామ పాదప్రహారణమహోత్సవము నందగా వినాయకపూజ ప్రారంభింపవలసినట్లున్నది. కోపసంరక్తదృష్టివియోగమందిరాంతిగఁ తయగు సాత్రాజితి నిట్టూర్పుల వెచ్చదనముచేఁ గాఁబోలు [illegible] యా

తోరణాంతసంలగ్నవృక్షశాఖ పలాశంబుల మ్లానతను వహించుచు న్నవి ఏమి వైపరీత్యము.

సీ॥ ఏగృహంబునఁజిల్క యేవచ్చుటనుగాంచి
సత్యభామకునున్న సజ్ఞసేయు
నేనిశాంతమయూర మేనువచ్చినతోడ
డంబుమీరఁగ నాట్యంబుసేయు
నేయింటచెలికత్తె లేనువచ్చినగాంచి
పరిచారకశతములు వఱలజేయు
నేమందిరంబున కేనువచ్చుటజూచి
ప్రియురాలు మున్నెంతొ వేడ్కసేయు
తే॥ గీ॥ నట్టిచిలుకయు నెమలియుఁ గట్టుకట్టి
పలుకదాడను దాసులేవలను లేదు
సత్యభామకు నామీదఁ జలముగలుగ
మారిపోయినదహహా యీమందిరంబు॥

నూతన గ్రామంబునఁబలుకరించువారులేనట్లు మందిరంబునకువచ్చినా వాయని మాటమాత్రమనువారు గానిపింపరే. క్షణములకొలఁది కాలమెట్లుమారునో వృత్తులుగూడ నట్లేమారిపోవునుకద. (సత్యభామను సమీపించి) ఓవిలాసవతి

చ॥ మును ననుగాంచినప్పు డతిమోదముతోడ నమూల్యవైఖరీ
ఘనతరప్రేమపూనసులఁ గప్పుచు మెప్పొనుపంగఁజేతువ్రా
ఘుషంభవేశి నాయెడల గల్గినఁ దప్పులుదిద్దుకొంచు యీ

పసే॥

ప్రకృతిబద్ధున కెప్పుడును పొరబాటురాదని నమ్మకమా, సుకుమా
రాంగులు కఠినమానసులనిపించుకొనుట పెద్దయా

శా॥ కలికిరో తేనెలుట్టిపడఁగాఁదగు బల్కులుబల్కవేమి యో
నలినదళాక్షి లజ్జవిడనాడని జూపునుచూడవేమి యో
చిలుకలకొల్కి నాయురము జెల్వగుజన్నుల నొత్తవేమియో
యలికులవేణి నన్ను బిగియారఁగఁ గౌఁగలిఁజేర్పవేలకో॥

నిరపరాధులగువారిఁ బ్రేమించు నీరజాక్షుల కాధిక్యతకలదా అపరా
ధులఁ బ్రేమించినఁగా స్త్రీల నబలలనందగుట

మ॥ కలికీ నీవలుగంగ నాయెడలిదే కంపించెఁగన్గవ్వపూమా
పులకల్మేన వెలింగె స్వేదజలముల్ పూఁబోఁడి మున్నీరుగా
వెలసెన్ దావక కోపపావకశిఖా స్ఫీతుణ్ మహాభీతునిన్
జెలి నీదానుని తప్పుదిద్దఁదగదా శిక్షించిచీవాట్లచేన్॥

ఓభావభవాగమవేది, నీమనుంగు దొలఁగంద్రోయుఁము(అనిముసుం
గు దీయుచున్నాఁడు)

సత్య- చేయివిదల్చి)

చ॥ విరివిరిబోఁడి కీల్జడనుబెట్టిన తావక దివ్యహస్తమా
పరమదరిద్రురాలు పతివంచనఁజేసిన లజ్జఁబోవఁగా
దరిమియుఁ బ్రాణసంతతిని ధారణఁజేసిన నీచురాలి నే
కరణినిముట్టసహ్యమగు గావునఁ దూరముగాఁ జనందగున్॥

అయ్యా! మీరు పారిజాతము రుక్మిణికర్పించి నారనుసంగతి నేనుకన్ను
లారఁజూచినానులెండి ఆవాసననాకుఁ బ్రకటింపఁజేయుటకై యిది
యొక మిషఁబన్నుకొని రావలయునా మొండిప్రాణములుగావున శ

దీనును విడువకున్నవి చచ్చిన బురదకొయ్యను కొట్టనుంకించినట్లు గా పరాభవాగ్నిచే దహించుచున్న నన్నీనయగారవుచేష్టలచే మరి మరి దహియింపఁజేయుటకు మీకేమియుపకారముఁ జేసియుంటిని

కృష్ణ-శివశివా! ఎంతమాటాడితివి. కలిగినమాట స్పష్టపరచుటయే కష్టముగునా ప్రకృతిగనియుండియు, మిషమనియు, కుచ్ఛితమనియు, మొండిప్రాణములనియు నెన్నిచమత్కులు చదివినావు మంటిమాటికి ననుకూలుఁడనైన నన్నీదోయొకమిష చేత వంచించి బ్రతిమాలించుకొనుట నీకు సహజధర్మమని నేనెఱుంగనా? ఒక్క పారిజాతపుష్పమా రుక్మిణికర్పించితిననియా యీయలుక,

సీ॥ నరకునియుద్ధంబునందు నిన్నొకప్రక్క
నిలిపి చాతుర్యంబు నేర్పలేద
క్షణకాల మెడఁబాయఁగాలేక నీతోడ
ననుగ్రహసౌఖ్యంబు లందలేద
వెయ్యారువూరులు వేడినరుక్మిణి
మణిఁజూడవలదన్న మాననలేద
కౌస్తుభరత్నంబుకన్న వన్నెలుగులుక్క
హారమునీకిడి చేరలేద

తే॥ గీ॥ స్వల్పపుష్పంబు రుక్మిణి జడను బెట్ట
చిన్నబుచ్చదియేలరా చేడెనీకు
మావి మిడిలోని కినుకను బూనునవచు
నిచ్చియుండిన రుక్మిణి కింపరాల॥

ఓసత్రాజితీ స్వల్పాపరాధమునకై యింతి కఠినత్వనేయుదురా?

సత్య-అరిటిపండు నొలిచిపెట్టినట్లు మాటలుచెప్పాటలు మనకు మొదట నుండి యలవడినదేకదా?

గీ॥ చిలిపిచేతలు మాయలు చిన్ననాడు
వెన్నతో బెట్టినవికావ వెన్నదొంగ
తెలిసియుండియు నీతోడ గలిసియుంటల
గుందవలసెను కుందుకు మందుగలదె॥

మఱియు,

చ॥ నరసతలేని పూరుషుని సఖ్యముఁజేసిన నాదుబుద్ధికిన్
గరపితి రార్యభావమును గ్రన్నన నింతకుసెక్కుఁ హౌని హా
పెరుగునుపాలు మీగడలు వెన్నయు దొంగిలి పొట్టనించుచున్
జెరిగెను వానిస్నేహమునుజెద్దరికంబెటు లబ్బనేని నో॥

మాటిమాటికి వంచించి బ్రతిమాలించుకొను స్వభావముగలిగిన నన్నేల లాలించి శ్రమనొందెదరు అమ్మయ్యా! రుక్మిణీమణి మందిరమని భ్రమంపడి పొరబాటున వచ్చినారుకాఁబోలు శ్యామా: కృష్ణమూర్తిగారు పొరబాటున మార్గముదప్పి మనమందిరముకువచ్చిరి గాని, నీవుకూడఁబోయి భోజనందన మందిరముఁ జూపిరమ్మా అయ్యా నన్ను సుఖముగా పరుండనిందు పోయిగందు.

కృష్ణు-(స్వగతము) పాదప్రహారమహాత్మ్యనమానన్నమైనది యించుకతాఁమసించినహో వసంతుఁడుతిరిగిరాగలఁడు ఇరుప్రక్కల నెవరులేకపూర్వమె పాదతాడనపర్వమందెద (ప్రకాశముగా) ఓపరేంగితజ్ఞానవివేకశాలినీ 7

చ॥ ననుభవదీయదాసునిగ నమ్ముము తామరసాయతాక్షి నీ
మనమున కిన్కఁగూరి నను మన్నన సేయఁగ వేసకొంను తా

చినయది నాకుగొప్పయగు చెల్వము నీపదమంటినేను సం
దనముసలింతు సత్యా యిఁకఁదప్పనుగప్పుము ప్రేమవిస్ఫమా॥
(అని నమస్కరించుచున్నాఁడు)

సత్య-(కాలితో నుమునఁదన్ని)

ఉ॥ చల్లయు వెన్న యొతినఁగఁ జాటుగ రోటిని బోర్లదోయుటో
మెల్లఁగనుట్టిపై పెరుగు మెక్కఁగఁ గుండకుఁజిల్లి సేయుటో
గొల్లఁడరాకుమారికల కూటములన్నను మిన్నకుండుమా
చెల్లవుమాయలీయెడను జెల్లిన రుక్మిణియొద్దచెల్లెడిన్॥

కృ-ప్రాణప్రియా ఇంతటితోఁ గోపమువోవుననుకొంటిని ఏమన నా ప్రార్థన సంగీకరించితివి గావున కాననాకింకొక మనస్తాపము మాత్రము కలిగినది

ఉ॥ ప్రేయసిపాదపల్లవము ప్రేమసమీరణ ఘాతమయ్యెనా
కాయముసోకిసందులకుఁ గాముదిసంతస మయ్యెనైననా
కాయజుబాణమీనుసటి గట్టితనంబునఁ గందిరక్తిమం
బాయెనొకోయటంచుమది నారటమందెద సత్యభామరో॥

మరియు

గీ॥ భామపాదాబ్జమీఘాల సీమఁబెరి
రాజచిహ్నముకల్పించె రాజసౌమ
సత్యలోపకపాదాబ్జ సక్తమైన
శుభదచిహ్నమునుసటను శోభిలంగ॥

మహారాజచిహ్నమే కల్పించుచున్న ప్రేయసిపాదతాడనఁ ఏ దేహము కంటకారి మెల్లగును

గీ॥ దెబ్బ దేవేంద్రలోకంబు తెలియఁజేయు
ననెడునీతియసరసిజా ననరోనిజము
కాకయుండినసీపాద ఘాతమిట్లు
సుఖముగల్పనసేయునా సుందరాంగి॥

మదీయమనోరథమవార్యముగా నెరవేర్చుటచే నూతనమదన కలాభ్యాసపారవశ్యురాల వగుదువని త్రికరణశుద్ధిగా నమ్మితి

సత్య- ఈనక్కజిత్తులు నావద్దసాగవని పలుమారు వచించియుంటిని గదా

చ॥ పసులసుగాచుసీసరస భావము జెల్లముగాకయుండునా
విసమును మెక్కినాతినడి పీనుగఁజేసిన నీప్రతాపమూర్ఖ
పసితనమందెతేటబడెఁ బల్కులువేయుటఁ బల్కనేలనీ
ముసిముసినవ్వులన్మరియు ముక్కిడులెవ్వరు గోపనందనా॥

అందినసిగయు నందకున్నఁగాలు ఈవంగనముల కానఁదమంమవారలీమందిరంబున చేరనిముఁదుగాఁ బొందుపరిచితిగదా మీపట్టపుదేవిని మీరుపూజించునది చాలక యాజోగిచేత భూషింపఁజేసిన న్నుచూపింపఁజేసితిరి మగఁడుముండాయన ముష్టికివచ్చిన వారిలదే పరమాడిరనునట్లు నారదుని మెట్టవెదుటనన్ను చిన్నచూపు చూచియుండుట గలిగెదా తాపసికి ననంతములకనయగుట

ఉ॥ ఇంటిటగర్వము బ్బుఁకి నేలజనించెను బూటిమాటికా
పంటకుబూనినన్మనుజ భామినివంచుఁ దృణీకరించెకా
సంటకురానియాతపసి చల్లఁగనింటికిఁ జేరిమెల్లఁగా
పంటలుసేయమీమదికి వేడుకలాయెగ వల్లవాత్మజా

ఇట్టివారుమీకును మీరుక్మిణికిని బరమాప్తులగుదురు స్వల్పవస్తువుగ దా భోజతనూజకిచ్చినది మొదటినుండి నేనుకోరినపుష్పముగదా నా యందు ప్రేమఁజూప మీకనువయిన నాసుమ తరువరంబు నాపెరట నాటింపుఁడు

కృ- (స్వగతము) గోటితోఁదునుము కార్యమునకు గొడ్డళ్లు కావలయు నట్లు తిరిగియుద్ధము సంప్రాప్తమయినది కాని వేరుమార్గమునఁ ద్రిప్పజూచెద

గీ॥ దేవతావళికగుగాక దేవిమనకు
దులఁ భంబనినావుష్ప ధూసరంబు
వృక్షమేరీతినీతోఁటఁ బెట్టఁగలను
వెన్కముందులనరయవు వెఱ్ఱిదాన॥

సత్య- అటులయిన మీరిటమాటలాడకూడదు


గీ॥ కాకయుండినసత్యయీ ఘటముతోడ
నిలువవింకనుతర్లుఁగు నీరజాక్ష
యహర్ణమైనట్టి రుక్మిణికందజేసి
సౌఖ్యమందఁగనాః మెతోఁ జనుముచనుము

(కృష్ణుని తోయుచున్నది.)

(అందరు నిష్క్రమింతురు)


గద్య—మల్లాది వంశాచ్యుతరామ విరచిత
సత్యామోదచంద్రోదయంబున
ద్వితీయాంకము





శుభమస్తు.

మోదచంద్రోదయము



తృతీయాంకము.

నారదుండు ప్రవేశించుచున్నాడు.

నా- (స్వగతము)

చ|| నాటినవేళమంచిదియ సందగునాజగడంపు బీజమీ
నాటికి మొక్కపెద్దదయి నాలుగుమూలల నావరించి యీ
పూటను పువ్వుపూచి మఱి పూటకు గాయయుఁ గాచి దోరగా
యాటకు ప్రక్రమించె నహహా పరిపక్వము గాకయుండునే

(శిరము వంకించుచు) లోకములో మోహమును వెంట లేనిచో నాకలహాంకురము రూపుమాయవలసినదే ఓ మోహదేవతా చిరకాలము వర్ధిల్లి నాకు సహకారివగుము మఱియు మోహమగ్గలమయినఁ జేయఁగూడనిదియు సహింపఁదగనిదియు కార్యముందునా

చ|| ధనమనగుడ్డిగవ్వ యగు ధర్మము వంగను గడ్డిపోచయా
వనమన నాడువాండ్రె దేషమ పాదమునాఁచియుఁ దన్నిత్రోసినన్
ఘనముగు గానినీచమన గాఁదగ దెప్పుడు కోడెగాండ్రకీ
ఘనతర మోహభూతము ఱకి గట్టిగఁ గావు క్రిందుమీఁదెఱుఁగన్ ||

ఇప్పటికి సత్యభామ కలహాంతరితయయ్యె కృష్ణుఁడు విప్రలంభ శృంగారరసా స్పదుఁడై వసంతోద్యానమున వసంతునితో నిలిచియున్నాఁడు శక్రగర్వనిర్వాపణ మహాఫలమెట్లులపండింపఁజేతును (వినాట నభినయించి) ఎవరోవియన్మార్గమున నారాయణస్మరణ గావించుచున్నవారెబె హా గగనమహాఋషులారా దయచేయుఁడు దయచేయుఁడు తామొసంగిన స్వర్యాజలతాంతాంకురము మొలకలెత్తి పెరిగి పెద్దదయి దిశలావరించి పూవుపూచి కాయుకాచి పండుటకు సిద్ధముగానున్నది తాముసమయమునకు దయచేసినారెపండఁబోవుపండు జూచుటకుఁగాఁబోలు కనులారనాఫలమును గాంచి పోవచ్చు దయచేయుఁడు

గ- నారదా పూర్వముకంటె నీముఖవికాస మతిశయముగానున్న దేకారణమేమి అపుష్పముచేసత్యభామకు (గృష్ణునకు విరోధముపెట్టగలిగితివా

నా- విరోధము విరోధము గిరోధమునాకుఁదెలియదు (నాలుఁగుమూలల బరికించుచున్నాఁడు) ఎవరులేరుగదఅమ్మగారిపాదప్రహరణమహోత్సవ మయ్యగారికి నిన్ననేసంప్రాప్తమయినది

గ- ఏమిటేమిటి

నా- అదిసావకాశముగా ముచ్చటించెద పశ్చోన్ముఖమగు పదార్థమును జిలుకకొట్టకుండఁ గాపాడునట్లు కొంచెముపనిచేయవలసియున్నది. అదినెరవేర్చి పూర్వోదంతమంతయుఁ జెప్పెద

గ- ఉదంతమంతయటులుండని భార్యాభర్తలను దన్నుటసంభవించునా

నా- అదియలంకార శాస్త్రప్రసిద్ధములేలదిఖండి కలక్షణమనికొందరియ భిప్రాయము దానికేతగినఫలము వెంటనేకాకమానదు

గ- ఏమినారదా నీప్రజ్ఞయుయ్యూత్మశ్లాఘనునుమించినది

నా- నీతోచెప్పరాదు చెప్పిననాత్మస్తుతియని జంకుచుంటినిగాని యిప్పుడుగాదు నాప్రజ్ఞాప్రభావము కలియుగము రావలయును నాప్రజ్ఞ బయిటఁబడవలయు

గీ॥ జుట్టుగొరిగింతు చాకింటిబట్టతోడ
తిండితినుపింతుపారుల ముండపెండ్లి
విహితమనిపింతుబాజారు వేలమందు
వేదశాస్త్రిలుపాటగాఁ బాడఁజేతు

మఱియు నీభరతఖండవాసు లస్వాతంత్రులయి పరాధికారమునజిక్కి వలలోబడుపిట్టలవలె కదలలేక యస్వాతంత్ర్య ప్రయోజకా పరనామకబంధంబునంబడి యుంటచేఁ దినఁగఁ తిన్నఁగనన్నములేక

సీ॥ దివ్యఁబెట్టఁగమానె దెప్పింపుగూడన్న
నితరదేశమువారె గతియుమనకు
దానధర్మముసేయ ధనముకావలెనన్న
నితరదేశమువారె గతియుమనకు
స్నానసంధ్యలుసేయ జలముకావలెనన్న
నితరదేశమువారె గతియుమనకు
దేవతారధముల ద్రిప్పవీధులలోన
నితరదేశమువారె గతియుమనకు

గీ॥ కట్టుబట్టలు భూషలు క్షౌరమునకుఁ
గత్తి చివ్వయు దీపంపు వత్తి విస్త
నీళ్ళ పెట్టె జేడలు తాళ్ళ బల్లకిళ్ళ
నితరదేశమునుండియే గతియు మనకు॥

మనకు పరదేశవస్తువులు కాని పనికిరావని వర్షమునకు చాతకము వలె నెదురుచూచుచుందుము ఇదియు ప్రస్తుతప్రశంసయయినను నామాటలకు సంతోషించువాడవు గావున నీవంటివారు ముందురాబోవు విషయము గురించి యోజించినచో నిట్టి యవివేక ప్రసంగము వలుకొన యే మూలనో డాగియుండెదవని చెప్పితిని (కొంచెము విచారించి) ఓహో నామనోరథము వార్యముగా నెరవేరినట్లు సత్యభామకు స్వర్గమునంగూడ పరాభవము సంప్రాప్తమయినది

గ- నారదా ఏమి పరాకుగానున్నావు

నా- పరాకుగాదు ఇప్పుడీ కలహాంకురార్థము ద్వితీయమును ఫలించుటకు బన్నిన యుపాయములలో నిప్పుడొకటి ఫలించినట్లు నామనోగోచరమయినది. నీవు ... సుఖముగానుండుము యూన్ఫ్రాంత మాపచ్చు తోత్తుచే చెప్పించెద

గ- అలాగునా (ఇనినిష్క్రమింతురు)

(శ్యామయను దాసి ప్రవేశించుచున్నది)

శ్యా- (స్వగతము) అమ్మయ్యా ఎక్కడి స్వర్గమెక్కడి ద్వారక రాత్రియవలేను మాటలేకుండ నడుగవలసివచ్చినది అగుట్రిములు ...లు గల వనుబచేత నెగిరి ప్రాలెను రథముపై గూర్చుండిన నా... కది

లిచినట్లయినది భార్యాభర్తల యలకలుకావుగాని తియగలేక నాకా ళ్లు తుసకలగుచున్నవి సేవకా వృత్తిచేసికొనుట యెంతకష్టము అం దునదాసీ వృత్తిమరియుఁ గష్టము అందున జ్వరకోపము గర్వముగల నారి కడబనిసేయుటకష్టతరము అన్నిటికన్నను సత్యభామకడఁ గ ష్టముసేయుటకష్టతమములలోఁగష్టము కష్టపడిపనిచేసిన దేహముచె డకమానదు కష్టపడనిచో యజమానులు మెచ్చుటకూడదు కానదే హికి సేవకావృత్తికన్న వేరునరకముగలదా నేడుపునిండావేళకున్నభుజిం చుటకును గంటెనిండఁగాలమునకు నిద్రఁబోవుటకును వీలుకాదుకదా సంపాదించినద్రవ్యము తనసౌఖ్యమున కుపయోగింప నర్హముగాని చో చచ్చిన తరువాతబంధువులు తినవలసినదే నేనుమాత్రము పడు చుదానను కాన వీగల ముచ్చటలు చూచిననాబుద్ధి పెర పెరలాడదాసు ఖమనుభవింపఁ జాలనా అందులోనూకర్మము పెండ్లిలేకపోవుటచేత సౌఖ్యమునిచ్చుపురుషులకు లోకములో దేవులాడవలయుతినుటకును గష్టపడిసంపాదించుకొనవలసినదె సంసారుల కేమి మహారాజులు తా మిల్లుకదలనవసరములేకయె మగఁడుసంపాదించి తెచ్చినదే యిష్టమువ చ్చిన ట్లుగడిదిగిడి పారవేయుచు నావేళనుఁ బిండమునంపుటకొకయ మ్మ ధమాకలుచేయుచునంతనును యింకొకయమ్మ తానుముందుతినిగా ని తినకుఁగూడుడుక వేయమనిగాని మగనినె త్తినిపెట్టును యీవేళకు దగ్గిరికువచ్చిన నిష్టముండినసరే లేకున్న మాసత్యభామ చూడలేదా మొదముకాలుఁబాడించును యెన్నివిధములమగవాఁడుజరుపుచున్నను ఆచీరతె ఆసొమ్ముతె అపూర్వతే యని లేనిపోనికజ్జాలుపెట్టుకొని మ గఁడు వల్లాము నెడమొగమును పెడమొగమును పెట్టుకొననాలుగుపో

జాలు మన్యా వారిమంప కెంపు మురు కొంచెముగలవారియి ద్ధకి గోల
లెక్కువ నువ్వులు, నూనెయు, నొక్కటి తెలుకులవాండ్రు మాత్రమే
ఛేదము కోసము వచ్చినప్పుడు మాత్రము పెద్దాముపకేమా యినని మ
గండను మగండు దుర్భాగ్యుండని భార్యయుం జెప్పదు మా సరి యీ
ముట్టుక కనపృహో కేశవ కానలయుం గొంచెము బయటపడిం దో
వాండు రువు వేకము యిచ్చుడు మనసు మాడి పూరెపేడ కారి సిక్కిని గోటిన
దనిన్నట్లు నాకు బుద్ధిలేమ పురుషుల న... నిర్భాగ్యమున
నసత్యభామ పరాభవము కృష్ణునితోం జెప్పరాదనికదా యూపిడ జెప్పి
నదియే యిల యిన నాయనకుం దలిముకేసూనము అప్పుడు మాట మాత్రము
యినం జెప్పక పోలేపగదా యని నిష్ఠురములు నాడుదురు చెప్పినచక్కడ
పోటు చెప్పకున్న నక్కడవాటు నారాయణ నారాయణ నీ చెప్పజాల
మావున రోకాని మధ్య నా చావు దగ్గరకు వచ్చినది ఓ నారదమహాఋషి
ఎప్పుడు వచ్చితివి గదా కాలేపిచివో కాని మాయబ్బామాట్లు కనుంగొ
నుచున్నది దేవేంద్రుని కొంపగూల్చునట్లున్నది బాబునీకు దండ
ముపట్టెద నీతగపు మాపు మాయయ్య యింటికిం బోయిన యు
ల్ప నేలేమ సత్యభామ రమ్మనెనని మీనాథుని చక్రవిదిష్టి సేవ గు,వాం
త్రియామె బ్రతుకునట్లు లేదట ఇప్పుడే యు పోయము. చ్చె ఈరా
చలేను. పన్నటను ద్రోం

నా- (నారదుండు ప్రవేశించుచున్నాడు) ఎవరువ
శ్యా- ఓహోహో నారదభగవానులవారా దండ ష్ణ పిలచినది.
రనే నడుము మంటిరా యిలండి మీరుమాముంద
నా- శివశివ నీయుండరనే నడుచుచున్న
. దుర్భాగ్యుండెవండు?

శ్యా- వెనుకనుంటిరా

నా- అంతగ్రహచారమేమి

శ్యా- ఇప్పుడెక్కడినుండిమీరాక

నా- ఒకప్పుడు మీముందు నొకప్పుడు మీవెనుక మీలాగు మాకురక్షాలాగ ట్రాలా

శ్యా- ఏమకేము ష్టిరధములు తమరుమనోరధులు కారా

నా- స్వతంత్రురాలవై చాలాకాలము బ్రతుకుము

శ్యా- దాసీజన్మస్వతంత్రమేకాని జీవనము పరతంత్రము సేవకావృత్తినాకొంపదీయుచున్నది

నా- నీకుకొద్ది కాలములో సేవకావృత్తి వదలుటయేకాక కలియుగములో సంసారివిగాంబుట్టుము

శ్యా- అప్పుడుసౌఖ్యములభించునా

నా- ఇపుడే ఆడువాండ్రుభర్తలంగాలం దన్నుచుండిరిగదా అప్పుడతుగనాస్త్రీస్వాతంత్ర్యమునకుంగాంబురుషులే కొట్లాడికేశ సంరక్షణార్థమని స్త్రీలకుస్వతంత్రమొసంగి మగవారు తోలంగుదురు అప్పుడు మగవానిని మీయిష్టము వచ్చినట్లు మొత్తుకొన (జెట్టవచ్చు నీవాస్త్రీగాంబుట్టంగలవు

శ్యా- మీకీదివ్యదృష్టి లభించుటయు మాకు నెసరు దెచ్చుటకె

నా- మీసత్యభామ పారిజాతపుష్పము ధరించు మహోత్సవాలంకారములు సల్పుటకానీపరువు

శ్యా- అయ్యో యట్టిశుభవార్త లీజన్మమున మాకు శ్రుతిగోచరముగునా

నా- నిన్నస్వర్గమున శచీదేవి సమర్పించలేదా

శ్యా- (స్వగతము)

అయినది యీతఁడు నాపుట్టిగూడముంచఁ దలఁచినాఁడు దేవలోక వృత్తాంతమీయనకుఁ గరతలామలకమయినను నాచేఁజెప్పింపఁ బూనినాఁడు చెప్పకున్న శపించకమానఁడు చెప్పినపిమ్మట ముప్పుఁదప్పింపవేడు కొనెద నెటులనయిన నీవిషయము బాజారున కెక్కవలసినదే (ప్రకటముగా) తారాసౌఖ్యమాపడఁతి కొనఁగఁ గలఁచినచోఁ దమకీపక్షపాత మేలయుత్పన్నమౌను

నా- రామరామ న్యాయమార్గముల కెప్పుడును నిష్ఠురములు రాకమానవు నేనియ్యకున్న నామెకుఁ గొదువా? స్వర్గమునన పేక్షించువారు లేక యీపుష్పములు పడియుండినవిగదా మీకవ్వుఁడిగఁ దెచ్చి కొంటిరికద

శ్యా- దేవతగాని మానత్య కెటులనవ్వి సంప్రాప్తమవును

నా- దేవతాత్వసంపాదనకుఁ గాదాస్వర్గప్రయాణము

శ్యా- అయ్యగారు పెట్టినపేరునకు ముల్లోకములఁ దిరుగుకలదా

నా- నిజమునకు నెప్పుడును భంగముకలుగదు నేను దేవుఁడనుకాఁగలనా

శ్యా! దేవునికంటె నెక్కువవారుమానత్యనిప్పటికయినమంచిమార్గము చూపించి బ్రతికింపుఁడు (అనిపాదములమీదఁ బడుచున్నది)

నా- (స్వగతము)

నన్నుగూర్చి సత్యపలికిన పలుకులకుఁ బ్రతిక్రియముందు సేసెద నిప్పుడీమె ప్రాణపరిత్యాగమునకుఁ గృతనిశ్చయురాలయ్యె రహస్యము

గా దీనిచేరొక యుపాయముచేయించి సత్యను బ్రతికించినఁ గానిదే
వేంద్రదగర్వ నిర్వాపణకా నేరదు పిమ్మటసత్యభామపనిఁబట్టించెద (ప్రక
టముగా) నీమాటలుఁజూచిననాకుఁ జాల విచారముగానున్నది నేను
చెప్పినట్లు చేయుదువా

శా- నారాణి బ్రతుక వలయుఁగాని యెద్దిసేయుమన్న వెంటనే యటు చే
సెద

నా- మీరాణిగారికి సన్న్యాసవేషము వేయవలయు వేసెదవా?

శ్యా- క్రిందమంటబెట్టి మీఁదఁగుండఁగొట్టి నీరుపోసిన మంటమాపిన
న్నట్లు చెప్పుచుంటిరె

నా- శివశివ నేనట్లుచేయను తుదకుదీని ఫలమనుభవింతువుగాక నామా
టవినుము కృష్ణుఁడిపుడెచ్చటనున్నవాఁడో తెలియునా

శ్యా- తెలియును వసంతోద్యానముననున్నవాఁడు

నా- కృష్ణునకు విరహభారమతిశయించి యున్మాదావస్థసంప్రాప్తమయిన
ది కాన ఋషివేషము వేయించి యుద్యానవనమునకుం గొనిపోయి
యాతనిచేఁ బుష్పవరప్రదానము సేయింపుము పిమ్మటసర్వకార్యము
లు నీకు నెఱుంగఁజేసెద నీవీకార్యము సమగ్రముగా నెరవేరువరకు నేను జే
యించినట్లెక్కడైననుఁ జెప్పితివేని నీతల సహస్రవక్కలగును మధ్యాను
ధ్య నీమార్గమున నాకగుపడుచుండుము ఇంకగొన్ని కార్యములు
నీచేఁజేయించవలసియున్నది ప్రోఁగుబొమ్ము

(అనినిష్క్రమించుచున్నది)

శ్యా- చిత్తము

నా- కార్యానుకూలముగ వేషములునీవుమార్చుచుండుము ఓగగణ
మహాఋషి యిటురమ్ము

గ- (ప్రవేశించి నవ్వుచున్నాఁడు) మహామునీ భామా? నేఁ డీ నాకారమున
కు సూత్రము సన్న మిదివి నన్నెటేకనాకడుపు ప్రయ్యలగుచున్నది నీ
యోచన చదరంగపు యెత్తులవలె నొకటికొకటి చూచువారికాశ్చర్యము
గానున్నది సత్యభామను సన్యాసినిగాఁ జేయుచుంటివిదీనిచేసా ను
కు ఫలప్రాప్తికలదా

నా- అయ్యా చెప్పినఁదఁవినతినా నాలుగుదినములు నాతోనుండుము
సన్నము సిద్దమై కాఁగలదు

గర్గ- సాయంకాలకృత్యములు నెరవేర్చి నీకడకేగుచుంటిని

నా- పోయిరమ్ము నేనాదేవునిఁ బ్రార్థించి పోరాటప్పుఁజెట్టునకుఁ దవాట
ము పెట్టెద

గ- చిత్తము నేనును మీ వెనువెంటనే వచ్చెదను (అని నిష్క్రమిం
చుచున్నాఁడు)

నా- గర్గుఁడు దాటినాఁడు స్వర్గమునకుఁ బోయియింద్రునితో నొకమాటచె
ప్పవలసియున్నది దానినినెరవేర్చి యోగినివేషము వేసుకొనుశ్యామను
యతిరూపమును ధరించిన సత్యనుచూడవచ్చెద (అని నిష్క్రమించు
చున్నాఁడు)

(ప్రదేశము సౌధము)

(సత్యభామ పరిచారముతోఁ బ్రవేశించుచున్నది.)

సత్య- (స్వగతము) ఆహా కాలవైచిత్ర్యము నాబుద్ధిబలమంతయుఁ గొఱం
తయయ్యె సహజముగా నిట్టివి లోకమున వినఁవి కావ?

సీ॥ మున్నుఁజేఁబట్టి బంగారు మన్నజెల్లు
పసలెమిత్రులు సుస్థిరైన బలము గలుగ

స్వర్ణమున్నను మన్నగు పసలునున్నత
దైవబలమిసునెక్కెంత తక్కువైన

దీనిని గుర్తింపఁజాలక పరులు చేసిరని వారిని వారి వారినిఁదిట్టి తుద కాకపుమంటఁదీర్చుకొందురు నిజముగా నాబుద్ధిబుగ్గియయినదనుట కు సందియమూ నారదుఁడా కుసుమము కొంపఁగలేదని విచారించితిని గాని శచీదేవి యిచ్చినదా నాచేఁ దానువదలిన ఫలమైన మనంబున నుంచుకొనలేదుకదా? నిజముగా నాకా సౌభాగ్యత లేదు

గీ॥ ఊరువిడనాడి పొరుగూరు జేరినంతఁ।
బూనుకర్మము లెడఁబాసి పోవునొక్కొ।
గ్రామ మొకవేళ క్రొత్తదైనా మనకుఁగ।
లిగినకర్మలు క్రొత్తవై లేవుగాదె॥

ముల్లుతీసి కొఱ్ఱుగుచ్చినట్లు పారిజాతము నాకు లభించలేదు సరిక దాస్వర్గమునఁ బరాభవముకూడ సంప్రాప్తమయినది బ్రహ్మోత్సాగసంభూతుఁడగు నారదునకును జగత్కర్తయై నాకుభర్తయైన కృష్ణునకును విరోధముగాఁ గార్యము సాధింపనెంచిన నాకు సంతస మొనఁగూడునా ఈ రాత్రి నా ప్రాణములఁ బాపుకొని సౌఖ్యమొందెద ఆ దేవేంద్రుని భార్య పుష్పమియ్యకున్నఁ జింతలేదుగాని కుసుమంబు ధరించు పాటి యధికారము లేదని నాకుఁ జెప్పుటకుఁ గాఁ జెప్పినకథా భాగముఁదలఁచిన నాకడుపు మండుకొనిపోవుచున్నది పారిజాతము లేకున్న విచారము లేదుగాని దీనికి పరాభవమొనరించిన నాదుఃఖము [illegible]ను అయ్యో యట్టి సౌభాగ్యత నీజన్మమునకు సంపాదింపఁగలనా

ఆ॥ వె॥ తలంచినంతనె తలగమగద రిద్రుండ।
పసిబుధువడగండ్ల వానయుసెకు।
నీతి నిజముగ శోచినిసుమము శోకగ।
మొకటికీనిగలిగెను మోసమరయ॥

దేవతాత్వముకొరకై కలువరించి కలువరించిచాపవలసినదె మీనాక్షి:
శ్యామవచ్చినదా

(శ్యామ ప్రవేశించుచున్నది)

శ్యా- (స్వగతము) ఔరా కుటిలకలకె గందిన్నవారికి (దేశువువచ్చినట్లుకా
ర్యగౌరవముకొరకై ముందు వెనుకలరయంజాలని నాకు వారటోపదేశ
ము మనోవికారమునుమాన్పి చేసినది ముఖ్యముగమూడుమాటలు చె
ప్పి సత్యకుసన్యాసివేషమువేసెద (పకాశముగా) అమ్మా పిలిచితిరట
యీవేళనేమిపనివచ్చినది

సత్య- తుదికార్యము నీచేతనేనెర వేర్పగోరుచుంటి నాకీదినమున మనసు
ననేమోపరితాపమగుచున్నది

శ్యా- క్షణమైనం దామునునికినట్టులేదె

సత్య- క్షణమున్న చో క్షణకాలమైన నిద్రింతును పెద్దకునుకుకుని కెడచూ
డంగలవు

శ్యా- వియోగతాపమునం జిక్కిలతాంతవియోగతాపమున సాక్షిశచీప
రాభవకారణమునం బొక్కచున్న నీకు నిద్రవచ్చుటెట్లు

సత్య- నాకునానందకరమగు నుపాయమొకటికద్దు ఇంతప్పటినుంచినీచేతి
మీదుగా పెంచిపెద్దదానినిం జేసితివికదా నాకష్టసుఖములకైతివిగదా

తుదకు స్థితిని గన్నులారఁ గాంచితిని నాపాలిటి సవతి త్యాగము పోలాప్పనముఁ జూచితిని వింటకిదర్లుము ఇఁకనేనే మొగము పెట్టుకొని రుక్మిణిని కృష్ణునిఁ జూడఁగలను పారిజాతము నాపెరటనాటవలెను నేను జీవింపవలయు అదికాదు ఇదిలిల్లవు నాకెంతయనకఁ జింతపోసెకాని

గీ॥ ఎంతపాపిష్టురాలనో యింతినేను।
కృష్ణుఁడు దేవ మ్రొక్కఁక కేలుమొగిచి।
కాలఁదన్నితినా కాలు కాలిపోను।
తెలియనైతిని నాతెల్వి తెల్లవారె॥

శ్యా- అమ్మా నీవు బుద్ధి గుంతు వాలవు కావా వెనుకముందు లరయవలదా మగవారిమనసు మానునంటిది వంగిన గబాలునవంగును లేకున్న మోడునకుగాలి భయము పూరుషుని మనసు కరిగినవనసేరగు కరుగకున్న పాషాణము

సత్య- గీ॥ మోసపోతిని నా బుద్ధి బుగ్గిగాను।
పారిజాతము లేకున్న భంగమేమి।
యద్ధిజనపారిజాతమీ యయ్యెకాక।
కనుమ శ్యామరో నాకర్మ గతిని మాతిని॥

నాకాలము మారిపోయినది గాని నా నవమోహన రూపుఁడు నాయందెట్టినేరములున్నను సహించలేదా నాకోరికఁ దీర్పలేదా మన్నించలేదా నేటికి నావాలితము ట్లయినది

శ్యా- కాలమొక్క తీరుగానుండదు నీవు కోలఁది కాలము లో సుఖమనుభవిం

పంగలవు, పరుగిడ ప్రొద్దుపోవునా ఎప్పటికైన నీప్రియుండింటికి రాక యుండునా

సత్య-ఎక్కడిమాట శ్యామా ఆమార్గమువేరు మున్నెన్నడైన ప్రణయకలహమున క్షణకాలము మాట్లాడకపోయిన నా మనోరథము నెరవేర్చనిది పడకటిల్లు దాటిపోవుగునా? మగనిపట్టుబట్టి కోరిక నెరవేర్చుకొనువారలుండరా వారలీయల్లరిపాలగుచుంటిరా

ఉ॥ కోపముగల్గువారలిలఁ గోటికి నొక్కరు లేకయున్నె వా
రేపనిఁ గోరినంబతియు లదేపనిగా నెరవేర్పకున్నె నా
పాపము బ్రిద్దలయ్యె భగవంతునిపై నలకూని దన్ని చీ
చీ పరితాపమొందగని నీ యనకుందురె చూచువారికన్॥

ఇప్పటికయిన నామాయదారిమంచు తలకెక్కి చాటుచాటుగ నాసవతిచేయుదుర్బోధను లోఁబడి తిరిగిపోయెనుగాని నానుగఁడు నామాట కదుగుదాటునా కాని శ్యామా ఇఁకనా కాసౌఖ్యము కలుగదు తలఁచిన నాగుండెలు వ్రయ్యలగుచున్నవి

ఉ॥ ఎన్నటికైన నా నరనుఁ డింటికివచ్చున వచ్చియుండినన్
గన్నులఁ జూచునా యదియు గల్గిన ముచ్చటలాడనౌన నా
పున్నెముచేతఁ బల్కినను పొందులభించున పిచ్చిమాటలీ
కన్నులు కాలిపోయినవిగా నవమోహనరూపు చూడగన్॥

ఎన్నివిధముల సరిచూచుకొన్న నారాటము మానకున్నది

శ్యా-తల్లీ మగవారుచలచిత్తులు. పట్టుపట్టిన నుడుముపట్టుపట్టుదురు. కొంచెమాకోపముతగ్గిన పూర్వముకన్న నెక్కుడు ప్రేమచూపుదురు

సత్య-ఈజన్మకా మహామహుని ముఖారవిందదర్శనములభించునా? భక్తాభీ

ష్టవరప్రదాన కల్పకకల్పమగు నా దేవదేవుని కరమున్స్పృశింప సమ కూడున,

శ్యా-అమ్మా, ఎంతపాపిష్టివేళయోకాని నందనందనున కింత కార్పణ్యమా. పరులకష్టసుఖముల విచారింపవలదా నిన్నీవిషయమున సాధింపఁ జలపట్టినాఁడే. ఇంతకఠినుల సహవాసము కత్తిమీద సాము కష్టమె

సత్య-అట్లనకుమట్లనకుము.

మ॥ కరుణాసింధుఁడు నందనందనునకుఁ గార్పణ్యమాకల్ల సు
స్థిరమాతండు కృపాళుఁడీతరిని నాచిత్తంబె దుష్టంబుగా
ధరణారిఁ గని మ్రొక్కనైతిగద నాదౌర్భాగ్యమేమందునో
సరసాగ్రేసరచక్రవర్తి యిదె నన్ సాధింపఁగాఁ గాలమే॥

ఎవరెన్నిమాటలు చెప్పినను

గీ॥ చేతులారంగ నా కొంపఁ జెరుచుకొంటి
నన్ను మన్నింపవచ్చిన వెన్నుఁదన్ని
బుద్ధితక్కువ యీరీతిఁ బురుషు వెనుక
ముంచు నరయక తూలితి మందమతిని॥

శ్యా-స్త్రీలకిదిమరియాద. తమపై మోహముకలదని కొండపైకొత్తినిదె మ్మని బిగిసి బీరగించలగుదురు. మగవారిమనసుకరుగునట్లు మాట లాడు స్త్రీల కిప్పుడె కరవువచ్చినదె, కలియుగములో గలికమునకైన నుందురో యుండరో

సత్య-శ్యామ? నీవుచెప్పినట్లు వినియుంటినిగాని స్వతంత్రముగా నొక్కటినైనఁ గావించితినా, తుదకీస్థితివచ్చినది. తుదిమాటదక్కించుకొనుము. శయనాగారముననుండు భర్తకనుకూలముగా ముచ్చటించు

ప్రసంగము నీ కెక్కడ యనుభవమా?

శ్యా-"న స్త్రీస్వాతంత్ర్యమర్హతి" యను ధర్మమతిక్రమించి స్వతంత్రము గాఁ గార్యము నెరవేర్ప మనకగునా? కాని నేనొక తుదియుపాయము చెప్పెద వినెదరా?

సత్య-వినకున్న నా కార్యము నెరవేరకలదా, జీవితాశవిడిచిన నాకు నే కార్యమయిన నేమి, నామనోహరు నొక్కసారి చూపింపుము

శ్యా-(స్వగతము) నారదభగవానులను గ్రహించినమంత్ర మిప్పుడుపయోగపరచెద. (ప్రకటముగా) తమదాయశోద కిశోరుఁజూడ నెంచినఁ దమరొక వేషము వేయవలయును

సత్య-వేసిన వేషములు చాలవా? యీవేషములకు మోసపోవునా పిచ్చిదాన,

గీ॥ సాధుసజ్జనసంతాప శాంతికొరకు
క్రూర రాక్షసవంశ నిర్మూలమునకు
ధర్మసంస్థాపనార్థ మీధరణి నెన్నొ
వేషములు వేయుఁ గృష్ణుఁడో వెఱ్ఱిదాన॥

ఆ జగన్నాటక సూత్రధారున కెరుకపడని భూమిక మనమెట్లు ధరియింపఁగలము

గీ॥ వేషములకేమి యెన్నియో వేయవచ్చు
తొలుత శ్రీకృష్ణుఁగనుగొను దోవచెప్పుమ
చూచినంత నె లాభమా సొగసుకాని
పలుకువినఁజాలు భాగ్యంబు గలుగవలదె॥

నాగ్రహచార మేమియో కాని

గీ॥ వాడవాడలఁదిరిగెడు వాఁడునేడు
కండ్లఁబడకుండె నిదియేమి కర్మగతియొ
కనులగలిగిన గూబకుఁ గానఁబడునె
సూరుఁడెప్పుడు పుణ్యంబు శూన్యమాట॥

నాచేతులు చెడిపోయినవి. లేకయున్న నామనోహరు పాదంబులొత్తకుందునా? నానోరు నొక్కుకొనిపోకున్న నొక్కపలుకు బంగారమాయని బ్రతిమాలిన మాటలాడకుందునా? నాకాలు కాలిపోయినది. లేకయుండినఁ దన్నుదునా? పుట్టినబుద్ధి పుల్లలతోఁగాని నశింపదనునట్లు నాకోపము నాకొంపఁదీసినది. శ్యామా? నాకేవేషమక్కరపట్టదుగాని చావువేసము వేయుము

శ్యా-అమ్మా! క్షణమునకొకబుద్ధి వలదుసుమా? యిదియంతయు పిచ్చికోపమువలనఁబుట్టినది దీనికి మాయోపాయమువలనఁ గాని సాధింపరాదు. నాయుపాయము వింటివేని, పారిజాతము నీపెరటనాటింతును. అట్లుచేయనైతినేని నాతలనొసంగెద మనమిద్దరమును ప్రాణపరిత్యాగము హుతాశ్నన మేకకాలమం దనుభవింతము

సత్య-అది యెట్లునుతప్పదు. అశుభవర్తమానము చెప్పుము

శ్యా-కృష్ణమూర్తి నీపైఁగలమోహమున వసంతోద్యానమున నున్మాదావస్థనున్నవాఁడు. గాంభీర్యతకలవాఁడు కాన పట్టుదలచే నీకడకు రాకున్న నామదనదేవుఁడు తల్లిపై దయలేక తండ్రినివిడుచునా నాయయ్యకందరు విందులే

అట్లనకుము. మగవారికి మగవారిపై ప్రేమగలుగుట స్వభావము. జాతిధర్మము విడుచునా, కానిమ్ము నీవేమిచేయమనెదవు

సత్య-
స్వా

శ్యా-నాయుపాయము కాదనకచేసెదవా? చేతఁజెప్పుఁడవలయు

సత్య-శచీపరాభవానుకూలముగను, రుక్మిణీ గర్వాపహారకముగ నెద్దిచే

యుచున్నను సిద్ధము.

శ్యామ-అట్లయిన నీపొక సన్యాసివేషము వేయవలయు

సత్య-అది వారికిపరాభవకారణముకాదునాకే అయినదానినిదివరకేధరించి

తి నారదుఁడును నీవు నేకమయినన్నుపిచ్చిదానినిఁజేయుచున్నారుఇఁకను

కనుసన్యాసమనఁగనెద్ది.

చ॥ కలకలలాడునాథుని మొగంబునుజూడఁగ నోడిపాడుక

న్నులువడిమూసుకొంటిని మనోహరుమాటకు మారుబల్కకే

జలమునలేచిపొమ్మని విసంబును(మ్రింగుచు వెత్తలూచుచే

నిలువెడఁద్రోచినప్పుడె ధరించితి భిక్షుకవేషమంగనా॥

గీ॥ నాథునెడఁబాయునాతిసన్యాసిగాదె
వేషమేలను నిజముగా వేయనేల
వలఁతుసొమ్ములు? చీరెలా? పక్కసొగసు
యిదుగొసన్యాసినైయుంటి నింకఁగలదె॥

ఇంకను నలుగురుదలలెత్తి చూడవలయునా?

శ్యా-(స్వగతము)గొప్పయింటిబిడ్డలబుద్ధులువేరు నారదుఁడునేను నేకమ యినట్లూహించినది మనముజంకక నారదునిసంగతిఁ దెలియఁజేయక తప్పించుకొనవలయు లేకున్ననాతలదక్కదు (ప్రకటముగా) సత్యభామా భార్యాభర్తల కలహమనర్థము పైనీవంటిది ధైర్యమునమగవాఁడెక్కుడందురు స్త్రీలుధైర్యసాహసములనెక్కుడందురు మఱియు మనజన్మముమాయలకుఁ బుట్టినిల్లు కలహబీజములకుఁబంటభూ

మిమోసములకు మొదటిమెంప అనృతంబులకాకరము విలాసముల కుఁ బాతర బొంకులకు భోగభూమి.

గీ॥ బొంకులాడిన గోడను బోలివరుల
కలవిగాకుండ భేదింపఁ గలముమనము
పురుషుఁడొకవేళ బొంకిన ముందునిజము
బైటఁబడుగాదె దడిఁగట్టు భాతిజగతి

నీవెంతవిరహతాపమున సొక్కినను స్త్రీస్వభావమగుటచే నాశాబంధంబునఁగట్టువడకమానవు కాఁబట్టి మాటలాడుచుంటివి కృష్ణుఁడీత రినుజ్వరావస్థనతిక్రమించి నున్మాదంబుననున్నవాఁడట ఒకానొకప్పుడు మూర్ఛావస్థనుజెంద నుంకించుచున్నవాఁడని కూడవింటిని కార్యానుకూలముగనెన్ని వేషములువేశినను వేయవచ్చును దానిచేమనకుఁగొరంతరాదు సర్పమితనపడిగను ముడుచుకొనిచచ్చి నట్లుపడియుండి మండూకమును పట్టుకొనునుదానిచే ఫణికిపరాభవమాపాండవులరణ్యవాసముచేసినవిమ్మట గదా రాజ్యపరిపాలనముఁజేయుచుండిరి ఇప్పుడునీకేమితక్కువయైనది ఓర్వలేక పరులునిన్ను దూషింతురనియూ నీవు సంకోచించుచుంటివి· యిపుడు తలయెత్తి చూచువారలందరు పారిజాతము నీపెఱటనాటినపుడు వారితల లొంచుకొనవలసినదె. కావున నేనొకయోగినీవేషము ధరించెద, నీవొక యతివేషముఁదాల్పుము

సత్య-నీమాటకు బదులుచెప్పటకు నోరురాకున్నది కాని అప్పటికి మన కార్యము కాకయున్న మనమే తలనొంచవలయు

సీ॥ దాసి॥ యలవాటులేనియగా వోసనంబు
జేయ మూతిమీసలు కాలిపోయినట్లు
ఎన్న(డెరుగని సన్యాసమిప్పుడయ్యె
వారిఁజేయఁగా(గోతియగా భాతినాతి॥

ఉన్న దిగాక యుడుకుపిడుగనునట్లు తలవంపు ఘటిల్లగుకద. తెలిసి తెలియని వేషమువేయుట తెలివితక్కువకాదా

శ్యా-నన్నంత తెలివితక్కువదానినిగా నెంచితిరా? మీరణుమాత్రము వంశయింపవలదు మనమీచీకటిదాటకమును పె వసంతోద్యానమునకు బోయి వారిచేసత్కారములంది పారిజాతము మనకొనంగునట్లులగోరి పిమ్మట నిజస్వరూపముఁదెలిపి పరిపూర్ణమనోరధుల మగుదము మూడవవానికిఁదెలియకుండ నీరేయి భూమికనుధరింపుము

సత్య-ఇది నెరవేరుకార్యమా, కావలయు ప్రాయశ్చిత్తములన్నియునైన పిమ్మటకాని యీఘటము నశింపదుకాఁబోలు

శ్యామ-తప్పక నెరవేరును నామాటకడ్డుచెప్పకుము నీవొకటియు. నేనొకటియునా? నీకులోపముకలిగిన నాకుగాదా ధైర్యమవలంబింపుఁడు నేనిపుడేవచ్చెద (అని నిష్క్రమించుచున్నది)

సత్య-(స్వగతము) "స్త్రీబుద్ధిః ప్రళయాంతకః" యనునట్లు గోటదును ముకార్యమునకు గొడ్డండ్రనుపయోగపరిచినట్లు కొంచెముప్రతిమాలినఁ బరిపూర్ణమగు కార్యమునకు ముప్పతిప్పలుపడవలసివచ్చె ఆ శ్రితవరప్రదాతయగు నాప్రభువుని యతివేషమునఁ గార్యము యాచించఁజూడవలసి వచ్చెగదా? అప్పటికిని నెరవేరకున్నఁ బాదముల పైఁబడి ప్రాణపరిత్యాగము చేసెదనని ప్రార్ధించెద

గీ॥ బండులోడలు నోడలు బండ్లుగాను
కాకమానునః కాలంబుగడచుచుండ
చక్రమిలమీదఁ దిరుగఁగా జరుగకున్నె
క్రిందుమీదుగ మీదును క్రిందుగాను॥

వెన్నెలకాలమరిగినచో చీకటిరాకమానదు చీకటిబడినఁ దెల్లవారక మానదు

శ్యామ-(శాటీలు కమండలము విభూతితోఁ బ్రవేశించుచున్నది) అమ్మా తారతిత్వరితంబున నీవస్త్రములుధరించవలయు తెల్లవారవచ్చినది

సత్య-నాథునినిరసించు పాపిష్ఠురాలి కింతకన్న నెక్కువయోగ్యత కలుగునా? బుద్ధులు భూములేలవలెనన్న వ్రాతలు వాకిళ్ళనూడ్చునన్నట్లు నాకర్మమిట్లుకాలిపోయినది పువ్వులమ్మినచోటఁ గట్టెలనమ్మినట్లుశృంగార భూమికనణుగుపడఁగఁజేసి భిక్షుకవేషమునుధరించిగదా కృష్ణుఁ జూడవలయుదైవమా పరులమేలునకోర్వనివారి కెంతలోఁదిరుగుమరుగుకల్పించితివి కోరికలన్నియుగుల్లయ్యె

శ్యా-సత్యభామా ఆవికిభూష కాలవనరమయిన నూరదిపోటువలన ముందుకలుగుబాధకు వెనుకముందువిచారింతురా చేయినిటుదెమ్ము భూతినిఁబూయనిమ్ము

సత్య-ఆహా దైవమా

సీ॥ మలయజచర్చికా మహితమూనామేన
భూతిఁజేతులఁదీసి పూయవలసె
వజ్రాలకమ్మల భాసిల్లుచెవులకు
రుద్రాక్షపడిగెలు గ్రుచ్చవలసె

జల్తాకుబూటాల శాటిఁగప్పెడు మేనఁ
గాషాయిశాటీల గప్పవలసె
క్రొమ్ముడిమెడమీద గూర్చియుండుటమాని
చుట్టగాశిఖనెత్తి జుట్టవలసె
గీ॥ ఘల్లుకీవెలుగూర్చెడు చేతితోడ
బ్రహ్మదండకమండలా ల్బట్టవలసె
తుదకుసన్యాసివేషంబు దొరికెఁ బ్రియుని
గాలఁదన్నిన సిర్భాగ్య రాలికింతె

శ్యాసూతానొకటి తలఁప దైవమొకటి తలఁచునన్నట్లు నాకుచ్చటలన్నియు నట్టేటఁగలసినవి.

గీ॥ కుచ్చితంబును:లవాడు కూలకుండదె
తాముతీసినగర్తంబు తమకుగాదె
ఎవఁడుసూర్యుని మీఁదగా నిసుగఁబోయు
వానినెత్తిసపడుఁగాని పడునతో లగ॥

నా వాంఛలన్నియు వల్లకాడంటినవిగదా

సీ॥ సవతినెట్లుగనైన సాధింతుననువాంఛ
జడగట్టితలవంపు బడఁగఁజేసె
పతిచేతఁబాదంబుఁ బట్టింతుననువాంఛ
పాదుకలీచేతఁ బట్టఁజేసె
యభినవభూషణం బార్జింతుననువాంఛ
యున్నభూషణములే సున్నచేసె

దారరీతిఁగార్యంబు నెరవేతుఁననువాంఛ
దొంగవేసము వేయఁ దొడగఁజేసె

గీ॥ సునునిమసిబూసినే రేడు కాయఁజేయు
వాంఛనామేనఁబూయించె భసితమార
తలఁపులన్నియుఁబ్రతికూల తనువహింప
భగ్నకృష్ణులైనవారెగా భాగవతులు

శ్యామా యింతకన్న పరాభవము కావలయునా? సమస్తాభరణభూషితురాలనయియున్నదారాకఁ గోరునాధునకభిముఖురాలనగు నేనీ పాడువేసముతో స్వయముగాఁ బోవలసివచ్చెకదా

శ్యామ- తుపాఖన న్యాయముగనెన్ని సారులీ పరిదేవన మున్నా ప్రభువునీకు నొంటిగానమస్కరించునపుడు విదలించితివి యిపుడాదయాశాలి సభాముఖంబున నమస్కరించిన నీవేమనిదీవించెదవు

సత్య- అయ్యోనా పాడునాలుకకు దీవెనలుకూడునా?

శ్యామ- వెఱ్ఱికోపముగలవారికి వెనుకముందు యోచనలుండునా దీవించినపుడు పలుకుమాటలను పారిజాతమును గోరురీతియు మాంగళ్యమందువచింతు నేనుఁగూడ రూపముమార్చవలసియున్నది కావునఁబోదమురమ్మా


సత్య- సిద్ధముగానున్నాను


గీ॥ పోయివచ్చెద శ్యామ మా పూప్పవనికి
పోవుకార్యము నెరవేరి ముదముకలుగ

దిరిగివత్తునుశయనింతుఁ దిన్నగాను
లేకయున్నను తుదిచూపునీకునిదియె॥

(అనియిరువురు నిష్క్రమించుచున్నారు)

గద్య—-ఇది మల్లాది వంశాచ్యుతరామ విరచిత
సత్యామోదచంద్రోదయంబునఁ
దృతీయాంకము





సత్వామోదచంద్రోదయము



చతుర్థాంకము

ప్రవేశము ఉద్యానవనాంతర్భాగము.

(వసంతునితో విరహబాధనభినయించుచు కృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు)

కృ- చెలికాఁడా యిపుడునిశీథిదాటియుండునా

వసం- రామ రామ మీకునిద్రవచ్చిపోయినదే ఒక్కకునుకు, కునుకుదురు అమయ్యా నాకనులు భగ్గునమండుచున్నవి నిదురతోసుకొనివచ్చుచున్నది,

కృ- (స్వగతము) నాకీతఁడు పరమహితుఁడేకాని సకలవిద్యలయందారితేరినటులీవిషయమునఁ గుశాగ్రబుద్ధి కలవాఁడు కానట్లగుపడుచున్నవాఁడు (ప్రకటముగా) మిత్రమా యెందుకీపాడునిద్రను గోరుచుంటివి.

గీ॥ బ్రతుకుకాలముసగముగాఁ బాడుసేయు
జదువుసంధ్యలవేళలఁ జక్కవచ్చు
సుఖముఁజెందఁగఁబైపైని సోకుచుండు
పాడునిద్రనుదలఁచగా వలదుసఖుఁడ॥

వసం- అయ్యయ్యో అయినవారికి నాకులు కానివారికిఁ గంచములన్నట్లు నిద్రలేకున్న బ్రతుకెక్కడిది ఆబ్రహ్మదేవుఁడు దినమునకు నిరువది మూడుగంటలన్నర పదినిముసముల యేబదియారు త్రుటులకుపయి

గా నిద్రనిచ్చి నన్నన్నమువేళకు లేపిన నాకుసుఖముగానుండును యన్యాయముగా నిద్రను నిందించుచున్నారె నిద్రసుఖము నిచ్చునది కాదా?

కృష్ణు- అవునవును యీలోకములో సుషుప్తికన్నఁ దృప్తికరమగు వస్తువుగలదా

గీ॥ నిద్రలేకున్న దేహంబు నిలుచుటరుదు
దుఃఖమెంతైనగలిగిన దుడిచివైచు
గష్టమెంతైన దేహికి క్షణములోన
సుఖముఁగలిగించునిద్రకు సూటికలదె॥

ఆహాసుఖకరమయిననిద్రకు నోచుకొనకపోతినిగదా

వసం- శివ శివ యీపాడునిద్ర మహారాజులకేల నిద్రమొగము దరిద్రులది నిస్వుల కాకలియెక్కువ లేమిడికలవారలకు పిల్లలతిశయము కొంగుతాకినఁ జాలు డజనులకొద్ది వద్దనగా ముద్దువచ్చు ముద్దులవంటివారు బయలుదేరుదురు ప్రభువులకు సంతానముకలుగుటరుదు గలిగిన దిగ్విజయాది కారులగుదురు.

కృ- వసంతా యిప్పుడెన్నిఘడియలు దాటును

వ- భల్లునతెల్లవారినట్లున్నది దిక్కులునల్లగానున్నవె ఎంతోప్రొద్దునెత్తిమీదకివచ్చినట్లున్నది చూచితిరవలయు నాపెద్దచుక్కను నేనుజీవించునట్లులేదండి నక్షత్రములు మినుకుమినుకుమని చల్లచుక్కలవలెనగుపడుచున్నవి

కృ- నాగాలినీకునుసోకియుండును నిజముగాఁదెల్లవారి యుండవచ్చు నా మానసముస్వస్థతవహింపకున్నది యెట్లువహించును

సీ॥ పరులపంచనుజేరి బ్రతుకరెక్కలువచ్చి
పిచ్చికూతలుగూయఁ జొచ్చెనొకఁడు
పాండురోగముచేతఁ బడియుండికడుచంద్ర
నిప్పులు వెదజల్లు నీచుఁడొకఁడు
రూపులేకయెమిన్న కాపురంబుగనుండి
పైబడితెగఁగాల్చు పాపియొకఁడు
చెఱసాలఁబడియుండి చేటుపాటును లేక
తలదిమ్ముఘటియించు ఖలుఁడొకండు॥
గీ॥ కసరుకాయలుమెక్కియు కడుపునిండ
రామరామనిదబ్బర లాడునొకడు
కలదెక్షణమైననూపిరి విడువఁగాను
దుష్టలోకమువిడఁబడి కష్టమిడఁగ॥

మఱియు

గీ॥ బర్హిగనుగొన్ననీవేళ బర్హియయ్యె
కోకిలంబయ్యెనీయెడఁ గోకిలమ్ము
యాశుగంబయ్యెనీతఱి నాశుగంబు
భ్రమరమాయెను భ్రమరమై భ్రమయెనిజము॥

వసం- నిజమె నిజముకాకేమి రాత్రితెల్లవారినదనుటకు సందియమా దే
వరవారిదేహము తెల్లవారినది నాకునిద్దురచేత రాత్రివళ్లుదెలియకు
న్నవి తమకెందుచేతనోజగంబంతయుఁ దారుమారుగా గానఁబడు
చున్నది.

కృ- ఎందుచేతనోయని సందియమేల మోహపిశాచమావరించినదాది

దినదిన ప్రవర్ధమానమై తాపమతిశయించుచునేయున్నది.

చ॥ నిలిచినఁగూరుచున్న గమనించినఁ బండినఁజూచుచున్నలో
పలనువసించినన్ బయట బంగరుగద్దియనున్న నెమ్మదిన్
దలఁచినఁబల్కినన్మఱియుఁ బాడినమూఁగను బోలియున్న నా
తలఁపునసల్పి సత్యప్రమదంబునొనర్చును మున్నుమిత్రమా॥

వసం- మున్ననగా నిప్పుడు కాదనియా?

కృ- సంశయమా కడుపునఁబుట్టినపుత్రుడు కష్టంబులనిడుచుండ పరులనే లను దూరవలయు

గీ॥ వంశమర్యాద నట్టేటఁ బాతిపెట్టి
పగనుతండ్రిని సాధించు వాడుకొడుకె
తండ్రిసౌఖ్యంబు మదిలోనఁ దలచువాడు
పుత్రుఁడనజెల్లు లేనిచో శత్రువగును॥

పుత్రులొకవేళ శత్రువులగుదురుసుమా

గీ॥ తల్లిముద్దునఁ బెంచదె పిల్లవానిఁ
బతికిహితముగవర్తింప వలసినపుడు
బిడ్డడేడ్చినఁదల్లికి విసుగువచ్చి
వీడునాపాలశత్రువై విడిసెననదె॥

పసితనంబునమాతకు యౌవనంబునఁ దండ్రిపుత్రులు మిత్త్రిలు గూడకారు

వసం- (స్వగతము) మాటలసందడినిబడి పిచ్చిధోరణిప్రారంభించినవాఁడు (ప్రకటముగా) మీరీపూట ఫలహారమయినఁ జేయకపోతిరి

కృ- జీవితాశవీడకుంటినసియా మీయభిప్రాయము

వసం- మీరుబయటఁబడితిరిగాన నేనడుగవలసివచ్చినది ప్రభువుల కేమిలో
పమయినది

కృ- లోపముకానిదెద్ది లోకములో గష్టంబులఁదూలించి యిష్టంబులఁబూ
రించువస్తువెద్దియో చెప్పుము

వసం- అదిపెద్దసంగతియా? చెప్పెదనువినుండు

సీ॥ కంచుకాసులపేరు కలిగియుండినఁజాలు
పడతులందున పతివ్రతలువారు
పోగులుతమ్మెట్లు మురుగులుండినఁజాలు
న్యాయవేత్తలముందు నడుచువారు
మేడలుమిద్దెపై మాడనుండినఁజాలు
ధర్మవేత్తలలోనఁ దగినవారు
తలబట్టముఁజుట్టి వెలగొనినజాలు
పూజ్యపంక్తికిముందు బోవువారు

గీ॥ బుట్టమీసాలుద్రిప్పగ గిట్టుచెప్ప
డొడగనుండినఁజాలును దొడ్డవాఁడు
సంచులుండినసందరు మంచివారు
కోర్కెలీడేరుధనలక్ష్మి గూడియున్న

ఎన్నికొంపలుగూల్చినను ఆమహాలక్ష్మి ఆచిన్నమ్మయా భాగ్యదేవత
నెత్తికెక్కిన నెక్కడలేనిబుద్ధియు నెక్కడలేనిచాకచక్యత యె
క్కడలేనిచక్కదనము మర్యాద పెద్దరికము చదువు సంధ్య లౌక్యము
వైదికము నిష్ఠ సీల్గు లెన్నిగలవోపుట్టివచ్చును నాకదియెమంచివస్తువు

కృ- అన్నన్నా యెంతపొరబడుచుంటివి

తే॥ గీ॥ ఉండనిల్లునుమంచంబు పండగాను
తినుటకన్నము వస్త్రంబు తిన్నగాను
లేకయుండిన గష్టంబు లెన్నిరాను
మాపిసుఖములనియ్యఁగా నొప్పుభార్య॥

కావున ప్రేయసీవియోగముకన్నఁ గష్టముజాయాసమాగమముక న్న సుఖమును లోకమునలేవుసుమ

వసం- ఆయ్యామలయపర్వతమునందలి కిరాతవనితలు మంచిగంధపుత రువ్వులచేఁ గూడొండుకొనుచుందురట ఆకూడుగుమగుమలాడుచుం డునా

కృ- (స్వగతము) అతిపరిచిత యాదవజ్ఞానంతతగమనాదనాదరో భవ తి, యనునీతినాతఁ డెలియుచేయుచున్నాఁడు (ప్రకటముగా) మిత్ర మా కష్టసుఖములు స్వభావానుసారములుగానుండును లోకము భిన్న రుచికలదికాదా

వసం- ఆఁడువాండ్రకలునునిచ్చిన మనమాటవినరండి

కృ-ఎంతపిచ్చివాఁడవోయిమహాకులప్రసూతులగువారలెప్పుడును భర్త లఁ దిరస్కరించరు అదిసామాన్యుల విషయము

వసం-అటులయిన తమకీ విచారమేల

కృ-ప్రకృతికోమలమగు నాప్రియురాలియెడ నపరాధమొనర్చి యుంటి

వసం-(స్వగతము) గొప్పగొప్పస్థలములలో నన్మగాలఁలయధికారము న కయ్యాగాలుఁ గడగడలాడుచుందురు (ప్రకటముగా) సాధువర్తన గలవారు పరులపై నేరములారోపించుదురా

కృ-ఈతఁడు సత్యభామనాయెడల నొసఁగ్చునకాంక్షనెఱిఁగి యుండియు మ
ర్మములు నాటునట్లు పలుకుచున్నాఁడు (ప్రకాశముగా) న్యాయము
నకు స్త్రీలని పురుషులని భేదముకలదా నేరమునకందఱు శిక్షణీ
యులె

వసం-అదినిజమె ఆపదలుకొంపురనుఁలుసేయునా దేవ్రైముల పీటలుపె
ట్టుకొనునా మనవల్లనేరముండిన నెందునాండ్రపెలగొంచి రావండి
నేనమ్మగారిదడకేగి బ్రతిమాలుకొనియెద

కృ-మిత్రమా

సీ॥ మరుని తెల్లని జేర పరిచి పైకొత్తిన
వెలతేనివజ్రాపు కలశమనఁగ
పాంథాళిహృదయంబు బగులంగ [illegible]
[illegible] చక్రమనఁగ
మోహపారావార మునఁబాంధమత్స్యాళి
[illegible] దీపమనఁగ
విరహులఁదూలింప మరుఁడు [illegible]
[illegible] నిస్వాల [illegible]

తే॥ గీ॥ పుష్పశరుఁడను శమనుఁడు [illegible]
[illegible] వెలుఁగు [illegible]
[illegible] పిండమనఁగ
[illegible]

విసహ [illegible] దనుకొను
చుండ [illegible] మన్నవె

వసం-ఈచంద్రునికో [illegible] దగ్గన ముసంగించిన నయ్యగారి[illegible]
గంటగలదు

కృ-నీవెటులగా [illegible]

వస-ఆనసూ[illegible]ల [illegible]

కృ-[illegible]

వసం-అట్లైనా ప్రా[illegible]

కృ-అట్లుకాదోయి

వసం-నాకు తెలిసినది [illegible] దేవతలచే
నేటిరాత్రికి [illegible] ప్రదర్శి[illegible]నని చల్లగా [illegible]
మునకొక [illegible] వృక్షసందర్శనము
గూడ [illegible] నటుల
జేసెద

కృ- [illegible] కలరా

వసం-చేయునట [illegible] దొంగతనముగానెన్ని వెన్నము
ద్దలు [illegible] అమ్మగారొకవేళ పుష్పమును
కోసునేమో

కృష్ణ-కోరిన [illegible]

వసం-అట్లయిన [illegible] గారిక్కడ ప్రాలు
[illegible]

కృ-[illegible]

వసం-[illegible]

లుసేతులఁ ద్రొక్కి పెట్టి మితిలేనియజ్ఞములఁ కధ్వర మొసరించినాను పైసలుపెట్టగా బెట్టఁగాఁ గొంచమయిన గాంభీర్యత రాకయుండునా పోయివచ్చెద (అనినిష్క్రమించుచున్నాడు)

కృ- వసంతుని పంపుటకన్న నేనుపోవుటయుక్తమేమొ లోకానందకరుండయిన జంద్రుఁడు నాతోవిరోధముసాధించుచున్నవాఁడు వసంతాగమనము నామనోవనికి వసంతాగమనమయినచో సరియె లేనిచో నేనేపోయెద కన్నులుతిరుగుచున్నవి నిముషమాత్రము శయనించెద (శయనించుచున్నాఁడు)

(వనప్రాంతమున యోగినీవేషములతో సత్యభామయు శ్యామయు ప్రవేశించుచున్నారు)

శ్యామ-అమ్మా ధైర్యమవలంబింపవలయు. ముఖ్యముగ మూడుమాటలతో గార్యముసాధింపవలయు. సర్వము నేను వచింపఁగలదానను నేనుచెప్పిన మాటలన్నియు జ్ఞాపకముకలవా

సత్య-జ్ఞాపకములేకపోవుటెట్లు

గీ॥ తలఁచినంతనె గుండెలు తల్లడిల్లు
చుండు గనుగొన్న రూపంబు క్షోభమొదవు
చుండుఁ గృష్ణునిముందర సుండు టెట్లు
చేతగాదిది శ్యామరో రోతకాని॥

మఱియు

గీ॥ మబ్బుఁగనుగొని మనమున నుబ్బిచెదవు
కట్టఁ డెగఁగొట్టుజాల్మని కటా:శి రాము

రామ యీరీతి సన్న్యాసి వ్రాతయెచట
ప్రాప్తమాయెను కలుగుబోఫలముముందు॥

నాకా పారుజాతరుక్కరపట్టదు జీవితాసయుఁజెల్లిపోయినది లేనిపో
ని మనోవ్యధ నాదేహమంతయు తగలపెట్టుచున్నది శ్యామా న
న్నువిడిచిపెట్టుము

గీ॥ సకలసౌఖ్యంబులా పారుజాతమెపుడు
ప్రియుఁడు రుక్మిణికొర్పించెఁ ప్రేమతోడ
నవుడెతీరెను బ్రతుకఁగా నౌసెనాకు
మొండిఘటమిది పోవకయుండెగాని॥

నే నేమొగముపెట్టుకొని మనోహరుచెంతకరుదెంతును

శ్యామ-ఓహో తిరిగి మొదలుపెట్టితిరె. యిదియంతయు గతించినవి
షయమె. గంటనుండి నానోరు నొప్పిపెట్టునట్లు మార్గమధ్యము
నందు జెప్పినదంతయు నాకప్పగించితిరె కార్యము సాధించుటగౌరవ
ముకాని కాదని, కూడదని, సిగ్గని, తలవంపులని, యిట్లని, యట్లని
చాలుమూలలేని పిరికిమందు సేవించఁగూడదు

సత్య-శ్యామా! నానాథుఁడు నన్నుజూడగనే గుర్తింపజాలకుండునా
యింతప్పటినుండి యెత్తుపొత్తునఁ బెరిగినట్లుంటిమికదా ధ్వనినైన గు
ర్తింపకుండునా? ఇదికూడ నాకొకపరాభవము పరీవాదము

శ్యామ-అతఁడెరుగనివాఁడుకాడు ప్రస్తుతమాతుమహానుభావుఁ డున్నాడా
వస్థలోనుండుటచేఁ దప్పకపొరబడును

సత్య-అట్లయిన మహాత్ముడావస్థలో నాకొసంగిన పుష్పహరప్రదాన మెట్లు
నిశ్చయము

శ్యామ-సత్యవంతులు పరిహాసమునకైనఁ గలనైన నసత్యమాడరు పర
ప్రదానమొనంగినట్లొక కుంకుమచిహ్నము హస్తంబునందుంచినట్లొన
రింపుము కార్యము నెరవేరును

సత్య-అట్లయిన నేనొనరించఁదగిన కార్యమేద్ది

శ్యామ-నందనందనుండు మీనామాక్షరంబులఁ గోరిన నేమి వచింపవ
లయునో జ్ఞాపకముకలదా

సత్య-(యోజించి) నామానసము స్వస్థతనొందదికదా

సీ॥ వర్లు పెనుగుచుకలిపిన బాలినాదు
చిత్తమంతయుఁ గలఁతను జెందియుండె
మరచిపోయితి నాపేరుపొందుతిని
నోరుమెదలింపసిగ్గగు నాతినాదు॥

శ్యామ-కార్యమునెరవేరసంభవదటు నీచాతుర్యము జూపవలయు దేవర
వారి నామము సత్యామోహచంద్రుఁడని వచింపవలదు

సత్య-నేను సందర్భముగా వచింపఁదగువాక్యములన్నియు నీవే ముందుప
లుకుచుండవలయు

శ్యామ-అట్లయినఁ బోవుదము లెండు యువతిరో పవంత్రో వ్యానము గో
స్తనీలతాపుంజమున నీప్రియుఁడు పాదంతికాగమనంబుఁ గోరు రసా
లమువలె నిలిచియున్నవాఁడు నీకార్యము తప్పకయుండఁగలదు

సత్య-సత్యమే కావచ్చు

సీ॥ అడుగుముందిడఁ దడఁబడుచున్నది నాకు
[illegible]

[illegible] వదనమ్ముండ

[illegible] దేహంబు ఝల్లనంగ॥

మోహాంధకారా[illegible] [illegible] లజ్జాపాశమ [illegible]కట్టుటచే [illegible] కావున నితికర్తవ్యతా మూఢ[illegible]రాలనయితి సుమా

శ్యామ-తార [illegible] (అని నిష్క్రమించి కృష్ణుని సమీపించుచున్నాను) హహా [illegible] బవళిం చిన గోపాలకృష్ణుని చూచితివా

సత్య- గీ॥ [illegible] నాజవి [illegible]

శ్యా[illegible] [illegible] శ్రీ వాచకము లుగా [illegible]

[illegible] శ్రీ [illegible]

గీ॥ [illegible]

[illegible]

[illegible]

[illegible]

కృష్ణు-([illegible])మింప పారిజా [illegible]

శ్యామ-[illegible] దేవరవారిక్కడ నెరవేర్చ [illegible] (శ[illegible]) [illegible] ధ్యానమ[illegible]యిం [illegible]

సత్య-నీమనోభీష్టము నెరవేరకుండునా (అని యుద్యానవనమున గూర్చుండును)

శ్యామ-ధైర్యమును విడిచిపెట్టకుండు (అని చాటున నిలబడుచున్నది)

కృష్ణు-వసంతా సత్యభామ యేమిచేయుచున్నది

శ్యామ-మారువేసముతో భగవంతుని సేవించుచున్నది

కృష్ణు-వేసము మారిపోయినదా నాపాపకనులా మనోహరాకృతిని జూడవు కాంబోలును

శ్యామ-(రహస్యముగా) మీయందుకల ప్రేమ తేటతెల్లమాయెనా (ప్ర) మీరుచూడఁదలఁచిన వేసములుమారకుండునా

కృష్ణు-ఏప్రదేశములాపాదము లలంకరించుచున్నవో కనుగొంటివా

శ్యామ-ఏప్రదేశమననేల నీప్రదేశమె దేవర కనులువిప్పిచూడుడు

కృష్ణు-ఏమినాభాగ్యరేఖ (అనిలేచి కన్నులువిప్పి యోగివేషముధరించిన సత్యభామను చూచుచున్నాఁడు స్వ) నేను మేలుకొంటినా? నిద్రించితినా? యిదిస్వప్నమా, జాగ్రదవస్థయా, ఐంద్రజాలికమా నామిత్రుఁడేడి. ఈమహానుభావుడెవరు పీరి శృంగారవనికి నేలరావలసివచ్చె ఏమేమియో కలవరించినట్లుంటి, మతిభ్రమణ నేమనుకొంటినో, వినియుండిరా, వినియున్న శపించకమానుదురా అన్నిటికి నమస్కరించుట యావశ్యకముకదా (అని నమస్కరించి మహాత్మా మిమ్ముల నెదుర్కొని వందనమాచరించని సేవకుని తప్పును కప్పిపెట్టవలయు

చ॥ మునికులరోహిణీరమణ భూరితపోధన లోకవంద్య స
జ్జనసుతకీర్తిపాత్ర భవసాగరతారణ యానపాత్రమా

జనిమరణాదిరోగ హర శర్వపద స్థితచిత్త భృంగవం
దన మొసరింతు నాయభిమతంబొనగూడ ననుగ్రహింపుమా॥

మత్కృతానేక జన్మపుణ్యపరిపాకవశంబున దేవరవారిదర్శనంబు లభించె మద్వాంఛిత మవార్యముగా నెరవేరకుండునా

పత్య-(కనులువిప్పి స్మరణనభినయించుచున్నది)

చ॥ తెలిసి భవన్మనోరథము దివ్యశుభంచితదృష్టిచేత స
త్కులజనితోత్తమాంగియొక కోరికఁగోరఁగఁ జేయుచుంటన్యా
కులతఁ దిరస్కరింప నది కోపముకల్గి పరిత్యజించి యీ
బలితఁ(ఫ) కానువేదనకుఁ బాల్పడియుంట తటస్థమాయెగా॥

తెలిసితెలియక కష్టసుఖంబులవిచారింపక వస్తువపైగల్గుప్రేమచే ప్రియురాండ్రు కొండపైకోతిని దెమ్మనుచుందురు సమర్థులగు మీవంటివారాకోర్కె నెరవేర్పకున్న దరిద్రులకోరికలు మనంబున జీర్ణంబుకావలసినదేకదా. వదాన్యశేఖరులయి లోకసంరక్షణార్థమవతరించిన మిమ్ములనాశ్రయించిన మాకోర్కె లీర్కెలెత్తకున్న మమ్ములఁ దరిఁజేర్చువారెవరు

కృష్ణ-ఓహో దేవరవారికి భూతభవిష్యద్వర్తమానంబులు కరతలామలకంబులుకదా అకారణభూతదయాంతరంగులై తాము దయచేయుటచే విచారసాగరమునుండి తొలఁగింపఁబడితి తొలుత నా సందియముల దీర్పవేఁడెద

సీ॥ ఏవంశమునజన్మ మింపారెనో గాని
ఏ స్థలమందను భవ్యగుణులై

ఏతల్లితండ్రుల కీరుజన్మించిరో
పుణ్యాత్ములనవారె పూజ్యతములు
ఏదేశమిలమీద నిచ్చె వాసముమీకుఁ
బుడమినెన్నఁగనద్ది పుణ్యతమము
ఏవర్ణములచేత నేపారెనామమా
వర్ణసమితియె సువర్ణతమము

గీ॥ పుడమినెప్వఁడు తమమైత్రి పొలుపుమీర
సలుపుచుండెనో వాఁడెగా సఫలతముఁడు
గాన నానిని దెలియఁగ మానసంబు
తొట్రుపడుచుండె దేవరా తొలుతచెపుము॥

సత్య-సర్వభూతాంతరాత్ములగు మీకేను క్రొత్తగాను నానోటఁదాము వినఁగోరితిరిగాన జెప్పెదనాలకింపుడు

గీ॥ నాకు మీతోడ మైత్రియే నందతనయ
యిదియెదేశంబు వంశంబు నిదియె గృహము
నిన్నుమరిగినఁ దలిదండ్రు లెన్ననానె
వేరుపేరేల సత్యమేపేరు జగతి॥

ఈవంశము, యీపేరు, యీగోత్రము, ఈతలిదండ్రులు యీశరీరము కల్పితములుకాని యథార్థములా. అసత్యమునకీవిచారమేల సత్యారామవిహారముసలుపవలయు "సత్యంజ్ఞానమనంతంబ్రహ్మే" త్యాది శృత్యర్థంబులవిచారించి నీచే నీప్సితార్థంబు నడయనే నెంచితి నాకోరిక పరిపూర్ణముగా నెరవేర్చ ప్రేమాతిశయంబుస్వీకరింపవలయు

శ్యామ-(స్వ) మధ్యేమార్గమునందు నోటమాటరానియట్లు నటించిన దికాని తెగబడిమాట్లాడుటకుఁ బ్రారంభించినది కార్యము నెరవేర్ప గలదు ధైర్యమువహింపనిదియె తరియని చేసన్న సేసెద (అని చేస న్నచేయుచున్నది)

కృ-ఛాత్రునికాజ్ఞనొసంగవలయు కాని విన్నవింపవలయునా సాధుసంద ర్శనమునకై వేచియున్న నాకు మహాత్ములనిదేశము నెరవేర్చుటక న్న ముఖ్యమెద్ది

సత్య-అట్లయిన గోపాలా! నీవీవసంతోద్యానమున నబలావిప్రయుక్తుండ వై కృశించినట్లగుపడుచుండెవవేల

కృ-నావిషయముచూడగనే మహాత్ములకు స్పష్టమయినవి కాలానుగుణ్యా మై బుద్ధిప్రసరించునుగదా

సత్య-సాత్రాజితీవిషయ వివాదమేముఖ్యకారణమా

కృ-మహాత్ముల కింతస్పష్టముగాఁ దెలియఁదగిన కారణమెద్దియో వినంద గునేని ఛాత్రుఁడు వివరింపగోరుచున్నాఁడు

సత్య-(స్వ) నాకోర్కె నెరవేరినది నావాఙ్మాధుర్యమై పుణ్యముల నగుహరి చి స్వర్గమునందు నాకు శచీదేవి చేలభించిన పరాభవమునకుఁ బ్రతి క్రియఁగావించెద (పై) నీకుఁగా మనోవాక్కాయ కర్మముల సన్న ణఁజేయువారికి ముల్లోకములు మునివేళ్లమెట్టి రావచ్చునుగదా

కృ-కావున

సత్య-కావున మొన్న స్వర్గమునకేగియుంటి నచ్చట నీవృత్తాంతము తే టపడియె

కృ-అదియెట్లు

సత్య-సత్యభామ పారిజాతంబుపైగల మోహంబున నీచే తిరస్కరింపబడి ప్రాణత్యాగమునకుత్సహించి చెలికత్తెయగు శ్యామచే ప్రేరింపబడి శచీదేవిచే తత్కార్యంబు నెరవేర్పదలంచి స్వర్గమునకరుదెంచి విఫలమనోరథయయ్యె. నేనా ప్రసంగము చెవులారవినియుంటి

కృ-చ॥ వెలదిమనోభవాగ్ని పరివేదనసాక్షి శచీగృహంబుకై
వెలువడి పారిజాతమట వేడగ యాచనభంగమాయెనా
పెలుచనగల్పవృక్షకము వేరులద్రెంచి ప్రియాగృహంబునన్
నిలిపెద రెప్పపాటున జనించగదీనత యింద్రురాణికిన్॥

వెయ్యారుమారులు తనమగనికి రాజ్యమొసంగిన విశ్వాసమున్నైన మనంబున దలచుకొనలేదుకాబోలు

శ్యామ-(స్వ) మోహసాగరమగ్నులయినవారికి వచింపగూడని వాక్యములుండవుకదా. (ప్ర) దేవరలకు దెలియనివార్తలుండవు కాని తానొనరించిన పరోపకారము ప్రకటింపగూడదు

కృ-ఆర్యోపదేశము శిరసావహించవలసినదె

సత్య-పాపమా సత్యభామ నిలువునీరయి స్వర్గమునుండి వచ్చినత్రోవ పట్టినది

కృ- గీ॥ ఔర ప్రియురాలికింతటి ఘోరచింత
కలుగనాయెను పుష్పంబువలచియుంట
దెలిసియుండిన వృక్షంబు దెచ్చియిచ్చి
ముదము నొసగూర్తు ప్రియురాలిమదికినిజము॥

సత్య-మించినదిలేదు ఇప్పుడాసత్యభామ పారుజాతలతాంతముపై ప్రేమ
వీడినను శచీపరాభవాగ్నిచే గ్రశించుచున్నది

కృ-అంతఃపురప్రవిష్టురాలయినచో మానసంతుఁడు తోడ్కొనిరాగలఁడు

సత్య-కృష్ణా తెలిసినవిషయము ముచ్చటించనిచో నన్నతిముబల్కిన పాప
ము వచ్చునని చెప్పవలసె స్వర్గమునఁ గార్యముసాధించలేక లజ్జిం
చి ప్రకృతము నావలె జోగివేషము ధరించి ద్వారకాంతఃపురమునుం
డి బయలువెడలినది మీవసంతుని కెట్టుచిక్కును

కృ- గీ॥ పిడుగులోలినదీమాట దుడుకుతనము
చేసె ప్రియురాలు తగున సన్యాసిగాగ

శ్యామ-ఋషిచంద్రులు త్ప్వోక్షించినారుకాని వేసముమారలేదు

సత్య-(స్వ) జోగివేసమును పేరు చెప్పినంతమాత్రమున నేదిగులుపడితిరసాక
రభావముసూచించె ఆసంగతి వెలువరింపఁగూడదు

నాత్మ సన్న్యాసమొనరింపనాయెగాని
రూపుదిలకింప పూర్వంపు రూపెకృష్ణ॥

కృ-అట్లయిన మహాత్మా శుద్ధాంతమునుండి బయలువెడలినదంటిరె ప్ర
యాణమెచ్చటికో యెన్నిదినములాయెనో

సత్య-ఎన్నిదినంబులెక్కడిది ఇపుడిపుడే వసంతోద్యానప్రాంతమునఁ బో
వుచున్నది మనుజప్రయత్నముచే నేనెన్నివిధముల ప్రయత్నించినను
తలవంచుకొనిపోవుచున్నదె మాశ్యామాకుని బంపి నీమారుగా బిలి
పింతునా శ్యామాకా సత్యభామను నీవుచూచితివికదా

కృ- మత్త॥ తాపసోత్తమ విప్రయోగుల తాపమార్పఁగఁ గావుగా
ప్రాపుమీరగలె కాకయెవ్వరు రక్షకుల్ జగతీస్థలిన్

సత్య- గోపబాలకస్త్రీత్యమేలచు గూడదీపనిజేయనీ
దాపుఁగోరితిఁగానఁజేయఁగఁ దప్పుగాదనియెంచుమా॥

కృ-తాము జీవన్ముక్తులయినను లోకసంరక్షణార్థమనేక సత్కార్యములనొనరించుచుంద్రు

సత్య-శ్యామాకా దేశత్యాగముచేయనెంచు సత్యభామను నారాకనిరీక్షించుచుండుమనుము. భగవంతుని దర్శనమాచరించి ప్రసంగించుచుండినట్లు తెలియఁజేయుము

కృ-మోహావేశముననుండువారు పెద్దలశాసనోల్లంఘనంబు గావించకుండుటదుర్లభంబు

సత్య-నీవింతకుముందొక స్వప్నమునుగాంచి యుంటివిగదా

కృ-శాపాయుధులచెంతమనమునకు దాపరికముండునా చిత్తము

సత్య-అప్పుడునీవనినమాట చెల్లింతువా

కృ-స్వప్నవృత్తాంతములు జాగ్రత్తయందు సత్యములా

సత్య-జాగ్రత్స్వప్నములు రెండును సుషుప్తియందు సత్యములా

కృ- మహాత్ముల కడబదులుచెప్పవచ్చునా

సత్య-మాకోర్కె నెరవేర్చెదనని చెప్పియుంటివిగదా

కృ-లోకములు తలక్రిందులయినను నాలుకతిరుగుడు బడునా

సత్య-అటులయినపారిజాతమాసత్యభామపెరట నాటెదవని చేతచెయ్యిడినచో మంత్రమహాత్వంబున నాసత్యనిటకు దెప్పించెద

కృ- స్వలోకపదార్థ మీభూతలంబునస్థాపింపనగునా

సత్య- గీ॥ తృణముమేరువ మేరువ తృణముగాద

పువ్వునఁ బంబు వజ్రంబు పువ్వుగాద
ఘనుమునీచుఁడునీమఁదు ఘనుఁడుకాడ
దేవనీకృపగననట్టి దోసగలదె॥

కృ- బ్రహ్మణ్యుల వాక్యర్థముగాఁ జేయనెవ్వఁడు సాహసించు

సత్య- అతులయిన గుంకుమరేకాంకితంబగు నీహస్తము నాహస్తమం దిడుడు

కృ-మనసాదత్తమగు కార్యముకంటె కాయికంబెక్కువనియా యార్య నిశ్చయము

సత్య-వేదనీమనోనిశ్చయముగాని భగవద్వాక్యంబునకన్యథాత్వంబు కలుగునకాదు

కృ-నానిసన్నిధానంబున సత్యభామకేల నిశ్చయముగాదు

సత్య-ఘుటికాసిద్ధిచే నీప్రియురాలినిటకు రప్పించిన మేమిచటనుండరాదు

కృ-మహోపకారులగు మహాత్ములు దంపతులచే వందనములంద వలదా

సత్య-మ॥ గురువాక్యంబు పరిత్యజింపఁదగదో గోపాలజాయాపతుల్
సరిగానొక్కెడనుండఁ జూడకుమ శిష్యాయంచుశాసించెనా
కరణింజేసితి నింతవట్టుభగవత్కైంకర్యమెట్లైనా
తరుణీప్రాణము నించనెంచితిని లేదా నాకుగార్యంబిలన్॥

పరోపకారార్థమిదంశరీరమనుసృతిమద్గురునుపదేశించుటచే నీ సంధానోద్యోగంబునకయి ననుకూలించవలసె లేనిచో సర్వసంగ పరిత్యాగులకు మాకీసాంసారికగోష్ఠియేల కానవియ్యది సత్యభామవా

స్తంబని నమ్మి కుంకుమ రేఖాంకితంబగు నీకరంబీకరంబున నుంచుము. నీకొకనిదర్శనముగూడనగుపడును నాచేతియందేలాటిచిహ్నములేర్ప రచెదనో నీప్రియురాలిపాణి పల్లంబున నవియేచూడగలవు నీమ నోనిశ్చయమునకును నీపాదపద్మముల నారాధించిన మాబోంట్లకుక లుగు మహాత్యంబులోకంబున విశదంబు కాగలదనియు శపథంబుగో రవలసె

కృ- పండితులవాక్యోక్తిష్టమున్య ధాకరించనగునా

గీ॥ నాతలరాష్ట్రిలనమయింప ధర్మసుతుని
కట్టమేలింపనేయోట్టు పెట్టినానో
దేవనాథునిదూలించి దివ్యతగువు
వ్రేళ్లఁబెగలించనాయోట్టు బెట్టుచుంటి॥

ఇదియెసత్యాభీష్టదానంబుచేతఁ జెయ్యిడుచున్నాఁడు

సత్య- తెలివితేటలుకలిగి కార్యముసాధించుకొంటివి దేహమా నీసన్యాసి వేషమగుపడకుండఁ దప్పించుకొనఁ ద్వరగలేచిపొమ్ము

గీ॥ సత్యభామాముఖాంభోజ చంచరీక
రాజకన్యామనోంవాధిక రాజహంస
పోయివచ్చెదసెలవిమ్ము పొలఁతివినుత
నేర్పుమీరఁగనొనగూర్పు నీరజాక్ష॥

కృ- (నమస్కరించుచున్నాఁడు)

గీ॥ దాసుఁడొనరించునేరంబు మాసిపోద
దండమిడఁగనుధన్యాత్మ ధరణిఁబడిన
చండభానునికిరణంబునమసిపోన

తిమిరమింకేల జంకఁగ దేవహాని

పరస్పరానురాగంబు కలవా యిరువురి నమస్కారములందక యేమనుచుం టిరిగదా

సత్య-నేనిరికుంజాంతరమున నుండి తిరోధానమువహించి పూర్తిగా మీయిరువురివాక్యాలు చూచుచుంటిని సత్యవ్రతదానంబు మయవపల దునుమా (పారిజాతంబు చేయనున్నది) ప్రాణనాథా కాయోదంతకమండలంబులం గొని యమునాతీరంబునకుఁ జనుము నేనానతీప్రాంతమున కటపెంచెద (అని ముసుంగు వేసుకొనుచు) కృష్ణా పతి మునవనులకైనను మూసు కొనుము తిరోధానతి వహించుమన్నప్పుడు నాతలఁ గూడదను నీకోకశబ్దము వి నవచ్చినప్పుడు నీ పిలుపు రాదెంత పలికింపఁగలవు

కృ-(కనులుమూసుకొనుచున్నాఁడు)

సత్య-(వేసముతొలఁగి నిజవేషముతో తిరిగి ల్లరాలై కృష్ణునకు నమస్క రించుచున్నది.

గీ॥ తెలియకొకతప్పు చేసితి దిట్టి సన్న
పురుషుడీతిరుపతెంబుఁ బూసనగునె
అందువాఁడకు నిదియొక పాడుబుద్ధి
తూలుమమమునిఁక నెరుకగ గ్గోలుపడఁగ

పారిజాతసగపు నా పెరటనాటుటకు దుర్లభంబగు తిరస్కరించి లే చినప్పుడి కాదా పవిత్రాశవదలి దేవత్వాప్యసంపాదనకుగా ప్రయత్నిం చు నన్ను పుణ్యవ్రతమునకేల నిద్రింపచితివి

కృ-నేనిప్పింపలేదా అప్పుడుగాడి ప్పుడు సంతాన వృక్షమెట్లు నాటఁగలను

నీటరాలు దేలవలయు


సత్య-మీరుతలంచినసీటరాలు తేలకున్నవా ఇదుగో మీప్రమాణరేఖ ఇప్పుడుకూడదుర్లభంబనియెదరా (అనికటము చూపించుచున్నది.)


కృ- గీ॥ మానిచంద్రునిమహిమంబు మాననీయ
మయ్యెనద్భుతమెట్లుగా నౌరమాని
కరమునందుననేరీతిఁ గరముసిడితి
నదియెప్రత్యక్షమాయెను ముదముమీరె॥

అఘటనాఘటన చాతుర్యమా మహాత్ముల యధీనముకదా


సత్య- సర్వము పర్వముగావినిపించెద నంతిపురమునకు దయచేయుడు
(అనియిరువురు నిష్క్రమించుచున్నారు)

గద్య—ఇది మల్లాది వంశాచ్యుతరామ విరచిత
సత్యామోదచంద్రోదయంబునఁ
జతుర్థాంకము





సత్యామోదచంద్రోదయము



పంచమాంకము

విష్కంభము

నారదుఁడు ప్రవేశించుచున్నాఁడు

నార- (స్వగతము)

ఉ॥ పాదునఁగింజ పెట్టిసమపాయత దోహదమాచరించి స
మ్మోదముతోడఁ బెంచుఫల భూజము క్రొత్తఁగఁ గాపునెత్తఁగా
గాదరశ్రమంపనోదమది గన్గొనునేడిదె శక్రగర్వని
ర్భేదఫలప్రసారము లభించె సుఖించ వచింపఁగ గుఱ్ఱత్రోఁ॥

దానికడుపుడకా శ్యామచూపిన నంటుకొనిపోయినది సత్యభామస న్యాసివేషమాధరియించినను పారిజాతములభించినదని పొంగిపోర్లబడుచున్నది ఇదుగోవచ్చెద పదమనిన గర్గుఁడింకనురాలేదె దోవలోనే తులసిచెట్టగుపడినదో చుట్టుతిరిగి దొర్లుచుండవలె ఓగర్గ-మహాఋషి మంచిసంభావనమించిపోవును రమ్ము రమ్ము

గ-వచ్చుచుంటి వచ్చుచుంటి (గర్గుఁడు ప్రవేశించుచున్నాఁడు) నారదా నీవుచెప్పినట్లయినది కృష్ణమూర్తి దేవేంద్రునిపయి దాడివెడలినాడటకదా

నా-ఇదియంతయు మీరొసంగిన సంతాన పుష్పముచేతనేకద సఫలమనో

రధుండ నయితిని

గ-నారదా నాలోకనందియుంబు కృష్ణునిచేసత్యభామ సపగానమస్కారము లంగనచే ధర్మముగానున్నదా

నా-నామట్టుకినుగోనుచుంటివిమహాత్మా భగవద్భిన్నమణుము త్రిమిాజగంబుకానేరమతాటియందుపాముపలెనాపరబ్రహ్మయందుజగంబంతయు భ్రాంతినమస్కరించువారెవరు నమస్కరించబడువారెవరు వారికివారేనమస్కారము చేసుకొనిరి కృష్ణుండు సంతానార్థమయి తపము చరింపలేద ఎవరికొరకు తినస్వరూపము ధ్యానించుటచే జ్ఞానమయిూమహాశయమంత్రము వినువారికి తెలియుచు కృష్ణుండననారాయణావతారభేదము కేవల మనుజుండు కాడు

గ-ఆమహానుభావులి యథార్థము లేవరు వారికన్న మిన్నగ దెలుసుకొనువారెవరు

నార-ఈమహానుభావులు త్రేతాయుగంబున శ్రీరామమూర్తిగా గానటించినారు

గ-శ్రీరామావతారంబున రావణసంహారాదికృత్యంబులు జగద్విదితములు కావా

నార-ఆకాలంబున విప్రాంగనబాలవితంతువగలదు

గ- అప్పటికేయతి బాల్యవివాహములు మొదుగానుండెనా

నా॥ముప్పదియేండ్లమగవాడు మూడేండ్లయాడది

గ-ఆశాస్త్రిమే కొంపదీసి బాలవితంతువుల నెక్కువచేయుచున్నది

నార-నీకు కలియుగవాసన కొట్టుచున్నదే

గ-కలియుగవాసనగా

నార-ఇప్పుడు వేదవేదాంగార్థ్య యనంబునొనర్చి స్నాతకవ్రతావలంబకుల
యిన మగవాండ్రకు ముప్పదియేండ్లునిచ్చుటయొబ్బరిముకాదు మూ
డేండ్లయూండ్లుదైనం బూర్వదేహదార్ఢ్యములు నియమములు వేర
గుచుండుటచే బరిపూర్ణారాయుర్దాయము కలవారయి యుండిరి
కలియుగమందో రసనష్టము కలవారగుటచేతను యథేచ్ఛాహా
రము కలవారగుటచే పాపములు కాపురములుచేయుటగును దాని
చే బాలపితంతువు లెక్కుడు కాగలవు మఱియు

గీ॥ వేయిమూకలు పెట్టిన పెండ్లికొడుకు
దొరకడు ధనవంతులయిండ్ల ధరణిశకలిని
వేయిమూకలొసంగిన పెండ్లిపిల్ల
దొరకదు నిరుపేదలయిండ్ల ధరణిగలిని॥

బాడబకన్యలకు రజస్వలోత్సరముందు వివాహముచేయుటకూడ తట
స్థముకాగలదు

గ-కదిలిచిన గచ్చపోదవలె పడిచిపెట్టవె

నార-నాకును తొందరగనెయున్నది ఆబ్రాహ్మణరండ యెప్పుడు శ్రీ
రామమూర్తిని భర్తగాం గోరి పాదములకు నేకాంతముగా న
మస్కరించెగా నేకపత్నీవ్రతస్థుడగుటచే నీయవతారమున నన్నం
టకూడదని కాలువిదలించ నాపతివ్రత ఫాలముసోకినది

గ-పాపమాపతివ్రత యెంతలజ్జించినదో

నార-స్త్రీలకంతటకంటె పరాభవముకలదా అచిన్నది యీయువలోర

మునుఁ దిరస్కరించితివిగానఁ గృష్ణావతారమున దిరుగ పాదప్రహార ణమొనరింతునని యు నిన్ను నావలలో వైచుకొని యేదననియు ప్రతి జ్ఞచేసి తపోమహిమచే బ్రాణపరిత్యాగమొనరించి యీద్వాపరంబు న సత్యభామజనియించె

గ-సరియె ఆశుభకార్యము మున్న జరిగినది

నార-ఇఁక స్వర్గమహోత్సవము చూచివత్తమా

గ-ఏమిమహోత్సవము

నార-ఇంద్రచంద్రులకును సాత్రాజితీకృష్ణులకును యుద్ధప్రారంభమగుచు న్నది

గ-కారణము ముందుచెప్పకయే కార్యమెరిగించిన మనంబుఁ దృప్తి నొందునా

నార-కారణమేమియున్నది సత్యభామ వరపరిదానము వినియుంటిరిక దా దెబ్బ దేవేంద్రలోకంబు తెలియఁజేయు నని పూర్వాంకము వి నియుంటిరికదా శ్రీకృష్ణుఁడు పారిజాతవృక్షము పెకలించుకొని గ రుడునిపై సత్యభామతోకూడ స్వర్గమునుండి భూలోకమునకరుదెం చుచుండ సింగంబునెదుర్కొను మదపుటేనుగువలె దేవేంద్రుఁడుయు ద్ధమున నెదుర్కొని వృక్షంబుడించి చనుమనుచు నాటంకపెట్టి నిల బెట్టియున్నాఁడు

గ-దేవేంద్రునకొసంగిన పోలికయే నాతని విజయభంగ సూచక మగు చున్నది

నార-ఆదినిశ్చయమె సత్యభామచే పరాభవము చెందఁబోవుచున్నాఁడు వారిరువురిసంభాషణ శ్రోత్రపేయముగానుండును ఇంద్రగర్వనిర్వా

పణ ఫలరసాయన మనుభవింతము రమ్ము (అని యిరువురు నిష్క్రమించుచున్నారు) ఇది విష్కంభము

యుద్ధభూమి

(సాయుధులై ఇంద్రుఁడు, చంద్రుఁడు, కృష్ణుఁడు, సత్యభామ ప్రవేశించుచున్నారు)

ఇంద్రు-చ॥ భికురముఁ కేలఁబూని రణవీథినినిల్చిన జంభవైరితో
సదరఁగశక్యమే యదుకులేశ్వర యెక్కుడిమాట పల్లెలన్
బెదరక నుట్టిపైకడవ వ్రేటునఁగొట్టియు దిన్న వెన్న యీ
కదనదవాగ్నికిన్ గరిగి కాల్వలుగట్టదొ వెఱ్ఱిగొల్లఁడా॥

మఱియు

ఉ॥ శారదరాత్రులన్ ప్రణయ జాతగుణక్వణనానుకారియా
భీరసరోజనేత్రి మదవృష్టిగఁ వేణువుబూనియంగుళుల్
సారిగమాది సప్తస్వర విసారముసారముగాధ్వనింపఁగాఁ
బూరణసేయుటో హరిని బోరునగెల్చుట వెఱ్ఱిగొల్లఁడా॥

గాన నాస్వర్యాభజమిఁ యెడనుంచి వచ్చిన త్రోవనేచనుము

సత్యా-ఉ॥ వ్రేలుటమాను మోరి హరిపీచమఁడంతును బారుపంబుచే
వాలును గేలఁబూని మగవాడవురోసముగల్గియున్నచో
నాలములోన గాలువెనకాడఁగనీయక చూడు వెన్నయే
కాలువలౌనొ నీయొడలి కండలెరాలునొ గండ్లకింపుగా॥

ఇంద్ర-చ॥ ఇలఁగల భామినీమణుల నెందరినోగనుగొంటిగాని నీ

వలె మగవారితో నెదర వచ్చెడుదానిని గానలేమ నీ
వలగినఁ జంకి బ్రెుక్కలిడనై యరకాలనుదన్న మెచ్చి యో
కలికి పదంబుగాఁదె ననగా హరి నేయిద మెన్నధర్మ మే॥

మగవారు కనుగొనెదరేమో యని జంకి ప్రాకారాంతరంబునఁ దెఱల చాటున దాగియుండు మగువలు తగవుపూనిన తగవులు పైనవై చుక్కొని మగవానిని రక్షించినదిచాలక యభిమానము దూరముఁ జేసి, సిగ్గు నట్టేటఁగలిపి, పరువును మఱుపుఁ జేసి, కులాభిమానముఁ గూలఁద్రోచి మర్యాదను మండఁ బెట్టి, శీలమును కాలఁ బెట్టి రణాఁ డునారలకంపరికిఁ దలవంపులుఘటిల్లఁ జేసి, తగుదునని మగవానిన టుండమని త్రిప్పుకొనుచు ముందు నిలువబడి లజ్జవిడిచిన నీ లజ్జ మాట లాడుటకుఁ గూడ సిగ్గగుచున్నది గాన చాలా దూరముగాఁ జనుము

సత్య- మొదటినుండియు నీవు మగతనముఁ జూపి చేసిన ఘనకార్యములం దలంచినకొలఁది నీయెదుట నాఁడువారికిఁ గూడ నిలువ సిగ్గగుచునేయు న్నది ఇటువినుము

ఉ॥ నాతమకాంతతోఁ గలియఁగా నఘ నేయు విభోయి కోడివై
కూతలుగూసి యాతపసికొంపకుఁ గంపనుఁ గొట్టినట్టి దు
ష్పాతక! ధూర్త! నీచ! మగవాఁడవె నిన్ను నిఁకఁ జూతునా
శాతశిలీముఖప్రకర సంతతి గొంతును నింపుదుంతగాక॥

నాశరంబులందోడి వచ్చి నిన్ను వీరస్వర్గంబున కంపినచో సిగ్గు విడుతు వుగాక పౌరుషంబుడిన రాముఁడనుర న్ను లేకయుండిన

గీ॥ వాలుమగటిమిలీసేల పాలుపేసి

వచ్చి పదములఁ బట్టుము చచ్చినట్లు
దేహమంతయుకనులుగాఁ దివిరియున్నఁ
గ్రిందుమీఁదును దెలియని పందరమ్మ॥

(కోపముతో వజ్రాయుధ మెత్తుచున్నాఁడు)

తే॥ గీ॥ ఆఁడుదానవు కాఁబట్టి నేఁడు బ్రతుక
నైతి వారగయ్యాళియీ కూతలిడిన
నాల్క వేయిచీలికలుగా నాతికోయ
వజ్రధారచే నిపుడడ్డ పడునదెవరు॥

(అని మీఁది కురుకఁబోవుచున్నాఁడు)

చంద్రు-(అడ్డముగా నిలువబడుచున్నాఁడు) సాత్రాజితీ ఎంతతొందర

మ॥ రమణీ నీరమణీయ వాగ్లహరిచే రంద త్తరంగాళిచే
భ్రమియింపంగనువల్లవాగ్రణినిగా భావించితే యింద్రునిఁ
సమరాగణ్యు చరన్మదేభవరసం చారఘ్నుహార్యక్షమీ
రమణీయాకృతి లేడిపిల్లలకు గారాబంబుఁజూపించునే॥

సత్యభామా శయ్యాగృహంబునఁ గృష్ణునితో నలిగి కాలు జాడించినవే
శయనియు నిది ద్వారకాంతఃపురసౌధమనియుఁ బొరపడుచుంటివికా
బోలు ఇది స్వర్గము. ఇది యుద్ధభూమి. ఆతఁడింద్రుఁడు. నేనుచం
ద్రుఁడ, నీమగఁడు పుష్పవృక్ష మపహరించిన ముచ్చు అనువుగాని
చో నధికులమనరాదు నీవెంత రాక్షసులజయించు రాక్షసివైనను నీ
స్థితిని కనుఁగొనిమాట్లాడుము

సత్య-(నవ్వుచు) తానొకమగవాఁడు తవుడొకరెట్టె ఏమి నీప్రసంగములు

సీ॥ చిన్నప్పుడేగురుఁ జేరియాతనిభార్య
నిలువెల్లఁదీసిన ఖలుఁడవీవు
నినుగన్న తండ్రికి నిలువెల్లభంగంబు
గాగఁజేసినమహా ఘనుఁడవీవు
దరిఁజేరుమన్న దాసరికన్నులొట్టించు
శివునెత్తికెక్కిన చెడుగవీవు
తోబుట్టువనినిన్ను తొంగిచూచినలచ్చి
కొంపకంపుకుఁజేర్చు కుమతివీవు
తే.గీ॥ ఒకటరెంటమూటనునాల్గి టకనుగొన్న
గురుజనకశివస్త్రీద్రోహ పరుఁడవయ్యు
నేటికీరీతి శ్రీరంగ నీతులిచటఁ
జెప్పఁబూనెదె మరియాదె సిగ్గుకాదె॥

ఓరిగురుతల్పకమహాపాతకా మ్రేడిత కళంకాంకిత ఇది భిక్షాట నకై జోగివేషము వేసుకొని గురుభార్యకై పుష్పవాటికడాగి యోగినీతో ప్రశంసించుటగాదు ఇదిరణరంగము ఈనిలిచియున్నది

సీ॥ తొల్లిబోఁ బొత్తిళ్ళ దొర్లుచుండెడినాడు
పూతనప్రాణంబు బుచ్చుకొనియె
నడసార మాన్నెల్లడువనుండిననాడె
శకటాసురునికాలఁ జంపివైచె
పాకులాడెడినాడు షష్టికోటినిగట్ల
మద్దులశాపంబు మాన్పివుచ్చె

బాలప్రాయమునాడు కాళీయఫణిసీమఁ
ద్రొక్కి నాట్యముసల్పి చిక్కుపరచె

తే॥గీ॥ నాటపాటలఁదిరుగుచుఁ బోటుతనము
గల్గురక్కసులెందరో గడిచిపోవఁ
జేసియున్నట్టి కృష్ణుఁడు రోసమొదవి
ప్రాణిఁదీయఁగ నిలఁబడెరా దురాత్మ॥

ఇంద్రు-చంద్రుఁడా పురుషులకు లజ్జాకరంబగునట్లభిమానంబువదలి చెడమడవాగుచుండిన నీగయ్యాళిఁ దఱిమివేయునట్లాజ్ఞనొసంగుము

ఉ॥ భోగముదాసికైన నొక మూలను సిగ్గనుమాటయుండు నీ
వాగుటఁజూడఁగానదియు వల్లనియట్లుగఁ దోఁచుచుండె నో
జోగి పదారువేలకుల సుందరులందునఁ బేరుగంటినం
చీగతి వాగఁబోకు మఱి యింటికిఁ బొమ్మిఁక వచ్చినట్లుగన్॥

లేనిచోఁ బ్రాణపరిత్యాగమునకు నీమగనిచే ననుజ్ఞఁబడయుము

కృ-శా॥ ఉండ్రాయింద్రుఁడ ప్రేలఁబోకు మఱె నీయుద్యోగమేనెన్న గా
గుండ్రాగుట్టలఁగొట్టుటొక్కటియె నీకుంగల్గుగర్వంబు నీ
గొండ్రింపుల్గని జారునారెవరురా క్రూరా దురాత్మాధమా
గండ్రి దేవతలెల్ల నొక్క తృటిలోఁ గాయంబు రెండైవడన్॥

ఇంద్రు-ఓహో గొల్లబోయఁడా భార్యనడ్డముపెట్టి ప్రాణము నిల్పనెంచియు చాటుననుండినోరు మెదుల్పుచున్నాఁడె

చ॥ బరవసమేలఁజేసెదవు వచ్చినత్రోవనె పోవరాద నీ
గరువతనంబుఁ జూపియిటు గౌరవమందఁ దలంచియుంటివే
నరకునియుష్టమా? యమున నారులబట్టలు దొంగిలించుటా

పైరుగును వెన్న మ్రింగుటల భీరువ యుద్ధమటన్న నింద్రుతో॥

సీ॥ పసివాఁడవనినీకుఁ బాలియ్యవచ్చిన
నాతిఁ జంపుటగాదు నందతనయ

కృ- గౌతమ కాంతతోఁ గలయఁబోయిననాడు
కోడివై కూతలు కూయుటేమొ

ఇం- వేణునాదముచేత వ్రేతలమానముల్
కూలఁద్రోయుటకాదు గోపతనయ

కృ- బ్రహ్మహత్యకుఁజంకి పారిశామరతూటఁ
జేరికాపురమందు జేయుటేమొ

ఇం- అలజరాసంధుతో నాయోధనంబునఁ
బారిపోవుటగాదు పాఱుబోత

కృ- గొల్లబోయలపూజ చెల్లలేదనివాంద్ర
రాళ్ళవాననుజేయు రాయిడేమొ

ఇం- సంసారములఁబాసి చనుదెంచువారలఁ
గొంపదీయుటగాదు క్రూరచిత్త

కృ- దితిగర్భ సంభూత సుతునిఁగోయఁగమూరు
వేసమూనిననాటి వేడ్కలేమొ

ఇం- తే॥గీ॥ క్షీరపాథోధి జన్మించు సింధురంబు
నెక్కి కొండల పిండిగాఁ జెక్కినట్టి
జెట్టితోడను తుములంబు దిట్టవైన
నిలువు మడమనుద్రిప్పక తెలియునదియు

కృ- తే॥ గీ॥ తెలియనలసినవన్నియు దెలిసెమున్ను

తల్లిచెవులనుద్రెంచియా దైత్యుఁడెఘుఁడు
కుండలంబులఁ గొనిపోయె కూళవానిఁ
గుంటబెట్టియు గంటను గొట్టకున్న॥

ఇం- ఓరి మదోన్మత్త, కండకావరముచే కన్నుమిన్నుగానక బ్రతుకుభారమనుకొని మండుగండు దీపముపైకురుకు శలభంబుమాడ్కి- మాటకు మాటఁజెప్ప నుంకించుచుంటివి. ఇది బృందావన పరిసరారణ్యమా ఇవి మఱల్చుటకు గోవులా

ఉ॥ గోపకుమారులన్ గలిసి గోవులమేపుచుఁ గానసంబులన్
జూపరులెల్ల రిచ్చవడఁ జూపిన గారడి విద్యలన్నియున్
జూపినమాత్రనే జడిసి సొక్కుచు మ్రొక్కిడువెట్టివారలీ
గోపతి సాటివత్తురను కొంటెవకృష్ణుఁడ వెఱ్ఱిగొల్లఁడా॥

మఱియు నోకంసకారాగృహజన్మ

తే॥ గీ॥ గొల్లవాడలఁ దిరిగెడు కల్లరీఁడ
మ్రుచ్చుతనమునఁ బేరొందు మొక్కలీఁడ
కాననంబునగొడ్డులఁ గాచువాఁడ
నన్ను బెదరించనెంచెదో నల్లవాఁడ॥

స-ఉ॥ కాలము దాపురించినది కావరమేలర కాలిక్రిందఁబసీ
పాళముగాబడందిగిచి వల్లెనుగొంతునుకోసి కండలన్
రాలిచి పీల్చి రక్తమవు రాయన నేడ్వఁగ నీదుపెండ్లము
యెవ్యాలభియించినీగతిన యోాయననిన్నొకత్రొక్కుత్రొక్కెదన్
వాగ్వివియోగంబునఁ గాలయాపనమేలరారమ్ము అని సత్యభామ
వింటికోపున నింద్రునిద్రోయ నందఱు నిష్క్రమించుచున్నారు

(గర్గుఁడు నారదుఁడు ప్రవేశించుచున్నారు)

నా- ఓహో నీతో రాచకార్యములు పెట్టుకొనుటచే యుద్ధము మున్నా తిగ గతించనది ఆహా అటుచూడుఁడు సత్యభామ యెంతశౌర్యము చేయుచున్నది

సీ॥ కరటికుంభోద్గీర్ణఘనమౌక్తికంబులు
మోమునఁబడ గద మొత్తుచుండె
పరభయంకరఘోర కరవాలదీధితుల్
వైరినేత్రముగప్ప వైచుచుండె
గోత్రారి కమనీయ గాత్రంబుతూట్లగా
శరధారలొక్కెడఁ బరపుచుండె
బలభేది గురిపించు బాణవర్షము నొక్క-
త్రుటిలోన మాయించి తిరుగుచుండె

తే॥ గీ॥ పుట్టినేర్చెనో యుద్ధంబు పుట్టకుండ
నేర్చెనోకాని యింద్రుని సేలఁ గెలుపఁ
జూచుచున్నది సుకుమారి చోద్యమార
యీఁడుదానికిఁ బౌరుష మేడవచ్చె॥

గ- (తొట్రుపాటుతో)

తే॥ గీ॥ ఔర పడిపోయె చంద్రుఁడు ఘోరమార
సస్యసంతతిగనఁగ నస్యంబుగాదె
క్రూరమతియయ్యె కృష్ణుఁడు కూలఁద్రోచె
కుడిచి కూర్చుండి కొంపలఁ గూల్పఁజొచ్చె॥

నారదా దీనికి ముఖ్యకారకుఁడవు నీవుగదా

నా- అయినది దేవేంద్రుఁడు వజ్రాయుధమెత్తుచున్నాఁడు

గ- అబ్బబ్బా నాకాతళతళలు చూపులనరికట్టుచున్నవి

నా- ఎత్తినచెయ్యి యెత్తినట్లుగానున్నదే

గ- మహానుభావుని మహిమచే చేయి బిగిసిపోలేదుగద

నా- సందియమా దేవరవారి యాశీర్వచనమే ఫలియించినవి

గ- దేవేంద్ర గర్వనిర్వాపణమహాఫలము పక్వమయినది

నా- (కుంచెవిసరుచు)

తే॥ గీ॥ పెరటిచెట్టు ఫలింపగా వెలయకున్న
తోషమయ్యది లభియించె తొలుత మీరు
తెచ్చి యిచ్చిన బీజంబు హెచ్చుపెరిగి
వచ్చియున్నది ఫలకాల మిచ్చదీర॥

(తెరలో) తే॥ గీ॥ పడినదైరావతంబదె పడెనుచంద్రుఁ
డకట దేవేంద్ర దోర్దండ మట్టెబిగిసె
స్వర్గమీనాడు పాడుగా వలసినట్టి
వాలుసమకూరె దానవారాతి చేత॥

గ- అయ్యయ్యో విలాసముగా నెంతటిపాపకర్తమున కొడిగట్టితివి పిల్లికి చెల్లాటలు యెలుకకుఁ బ్రాణతల్లడ మనునట్లు నీవు కుంచెవిసరుచున్నావు ముప్పదమూడుకోట్ల దేవతాసైన్యముచే రక్షింపఁబడు స్వర్గ ప్రాకారాంతర్వర్తియగు దేవేంద్రుఁ డాపత్సముద్రమున మునుఁగుచున్నాఁడు దీనికి ప్రతిక్రియనొనరించి పోరాట మార్పివేయుఁడు

నా- ఓహో యొల్లుగానప్పించుకొనినాఁడో సత్యభామతో ముష్టియుద్ధము ప్రారంభించినాఁడె

గ- ఆహా ఏమా యింద్రుని పౌరుషము. ఒక్కకరంబుననే సత్యభామను పడలాగుచున్నాఁడు (తెరలో)

స- తే॥ గీ॥ ఇందిరాముఖాంభోజయిం దిందిరంబ
మాని మానస పంకజ భానుబింబ
తోడుపడరమ్ము దుష్టుఁడు దుడుకుతనము
జేయుచున్నాఁడు నా శక్తి చెడియెదేవ॥

నా- సత్యభామ కిదివరకొక పరాభవము చేయఁబూనినాను నాకా పేరు దక్కకుండ వేరొకతీరుగా నాబహుమాన మామెకు ముట్టినది కాలాంతరంబున దీని కనుబంధముగా సయ్యాది లభింపఁజేసి నావంశము నుగూర్చి సత్యభామ దూరినందులకుఁబ్రతిక్రియయని చెప్పెద కృష్ణుఁడీసమయమున సాహసము చేయనిది సత్యభామ ప్రాణము నిల్పునట్లు లేదు (తెగలో)

తే॥ గీ॥ తొక్రదొక్కిన సర్పంబు పీకసటలు
పెరుకగోపించు సింగంపు పిల్లరీతి
దండతాడిత కుపితోగ్ర పుండరీక
భంగి కృష్ణుఁడు విడబడి పట్టెహరిని॥

నా- ఓహో విశ్వోద్భవస్థితివినాశనహేతుర్భూతావమిసీదివ్యప్రభావము

తే॥ గీ॥ పారుజాతము నొకచేతఁ బట్టియుండి
పట్టెనొకచేత నింద్రునిఁ బ్రబలహార
మహహాతోలఁగించె సత్య నయ్యారెడిశలు
బెగడుపడుచున్నవిద్రియేల భీతికలిగె॥

ఆహా! లోకములకు మోసముకలుగుచున్నది పరిపూర్ణచంద్రబింబంబనందగు ముఖంబున నగ్నిజ్వాలలెగయ సంవర్త సమయసముద్భూత బడబానలోద్గీర్ణవిస్ఫులింగంబు లాయన గనులనుండి నిప్పులురాల దండశూకాది పాతాళవాసులు బెగ్గడిల్ల వైరి వీరవ్రాత మల్లాడ శచీమంగళసూత్రరాజంబునకు ధూమకేతువగు సుదర్శనచక్రస్మరణగావించుచున్నాడు గర్గా పోరాటమాపుబోదము రమ్ము (తొందరగా)

తే॥ గీ॥ మన్ను మిన్ను ననేకమై మంటలెగయ
వచ్చుచున్నది చక్రంబు పాకవైరి
త్వరగ గృష్ణుని పాదము ల్బట్టుకున్న
జచ్చెదవురమ్ము బింకంబు సాగదింక॥

(అని నారద గర్గులు నిష్క్రమించుచున్నారు)

యుద్ధభూమి - రంగము.

పడియున్న చంద్రుడు రౌద్రవేషములతో సత్యభామయు కృష్ణుని కాలిక్రింద నింద్రుడు నారద గర్గులు ప్రవేశించుచున్నారు

నా- మత్త॥ తూటికూగకు చంద్రహాసము తోడగార్యమక్షుణ్ణపో
రాటమేల బిడౌజుడన్నప రాము భర్తుడు గాడెయా
బోటికోరిన పారిజాతపు మొక్కకింతటియుద్ధమే
మాటలేటికి శాంతిజెందుము మాపతీ కరుణానిధీ॥

కృ- మహానుభావా నమస్కారము (అని యింద్రుని పిడిచి నమస్కరించుచున్నాడు)

స- నారదఋషీంద్రా నమస్కారము

నా- ఆహా సత్యామోదచంద్రోదయమనుయినదిగదా

స- శాపాయుధుల యాశీః ప్రభావము చేత

నా- దేవేంద్ర యెంతటియవివేకివైతివి యింతదిని యిట్టి హాసములు లెక్కపెట్టినట్లుగానే మహానుభావునిదయచే నీస్వర్గము, నీయమృతము, నీకల్పవృక్షము, నీకామధేనువయు, నీచింతామణియు, నీకుసంప్రాప్తములయినవి. ఘోరరాక్షసవీరుల నెన్నిమోసారులు ఖండించి నిన్నిపదంబునకు నిల్పిన దయాశాలి యెవరు యేదేవదేవుని నిమేషోన్మేషణంబులజగంబు లుత్పత్తిలయంబు లగుచున్నవినీకుగా నీకారుణ్యనిధి యెన్నికష్టములంబడియె యాచనాదైన్య మంగీకరించికాది నీకురాజ్యమొసంగినది నిన్నగాకమొన్న నరకునిజంపి మీతల్లికుండలంబులొసంగలేద అట్టిమహానుభావున కొక్కపారుజాతపు మొక్కకు స్వాతంత్ర్యములేదా రెప్పపాటున నిట్టివనేకము సృష్టింపజాలడా ప్రియురాలిమనంబు సంతసింపజేయుటకై నీపుణ్యావిశేషంబున నిచ్చటికివచ్చియుండిన పరమేశ్వరున కెంతటి సత్కారము లొనరించితివి తలంచినంతమాత్రమున నీవును నీస్వర్గమునుడొల్లుకొనుచు భూలోకమునకుంబోర సాధురక్షణార్థ మీయదుకులమందుద్భవించిన మహానుభావుని మనుజమాత్రునిగానెంచి యపచారమొనర్చితివి ఆశ్రితజనవత్సలుండగు నీమహానుభావుని ప్రార్థించి కృతార్థుడవగుము

ఇం- (లేచి నమస్కారము చేయుచున్నాడు)

మ॥ వినత త్రాతమనో౽ఘ ప్రకరన ద్విజామృతపావక్ర



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA125B171
పుస్తకం పేరు	సత్యామోదచంద్రోదయము
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	119
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	II
లేని పేజీలు	NO
తయారు చేసినది	Vedavathi.
పేజీలు విడదీసినది	Vedavathi
స్కాన్ చేసినది	Hema
పరీక్ష చేసినది	pragathi
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good.